

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు 3

నేను పార్టీ మారడంలేదు: బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి 7

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 223 పేజీలు: 8+16 వెల: 6.50




హైదరాబాద్‌లో సోమవారం ఐఐహెచ్‌ఐటిని ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన సిఎం. చిత్రంలో మంత్రి తుమ్మల తదితరులు

నేతన్నకు అభయ 'హస్తం'

# రూ. 30 కోట్ల రుణాలు మాఫీ

### హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

### అడగగానే సంస్థకు ఆమోదం తెలిపిన కేంద్రం

### బతుకమ్మ చీరెల బకాయిలను చెల్లించని గత ప్రభుత్వం

### నేతన్నకు చేయూత పథకానికి రూ. 290 కోట్లు

### ఐఐహెచ్‌టిని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 9:** రైతన్న ఎంత ముఖ్యమో మాకు నేతన్న కూడా అంతే ముఖ్యం అని,రూ.30 కోట్లు ఉన్న చేనేత రుణాలు మాఫీ చేసి చేనేత కార్మికుల రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా మీకు అండగా ఉంటానని తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీకి తెలంగాణ కోసం

>>2

శివార్లలో వేగంగా గ్రీన్‌ఫార్మా సిటీ: సిఎం రేవంత్ 3



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన అబుదాబి యువరాజు షేక్ ఖలేద్ బిన్ మహ్మద్

# బంధం బలోపేతం

### ప్రధాని మోడీతో అబుదాబి యువరాజు భేటీ

### పరస్పర సహకారంపై విస్తృత చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా అబూదాబి యువరాజు భారత పర్యటనకు వచ్చారుఏ. రెండుదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మకసంబంధాలను మరింతగా బలోపేతంచేసుకునేందుకుగాను ఈపర్యటన చేస్తున్నారు. ముందురోజే ఢిల్లీకిచేరుకున్న అబుదాఇబి యువరాజు షేక్ ఖలేద్ బియన్ మహ్మద్ బిన్ జాయేద్

>>2

# పిఎసి చైర్మన్‌గా అరికెపూడి



అరికెపూడి



పద్మావతి రెడ్డి



శంకరయ్య

### ఎస్టిమేట్స్ కమిటీకి పద్మావతిరెడ్డి

### పబ్లిక్ అండర్‌టేకింగ్స్ చైర్మన్‌గా శంకరయ్య

### మూడు అసెంబ్లీ ఆర్థిక కమిటీలకు చైర్మన్ల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 9:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అసెంబ్లీ మూడు ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది.అందులో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్ కమిటీ,పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీలకు చైర్మన్లను,సభ్యులను నియమిస్తూ అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు సోమవారం సాయంత్రం ప్రకటన జారీ చేశారు. మూడు కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. పబ్లిక్ అకౌంట్స్(ప్రజా పద్దులు) కమిటీ చైర్మన్‌గా ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నియామకం కాగా,సభ్యులుగా ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్‌రెడ్డి,చిక్కుడు వంశీ కృష్ణ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రామారావు పవార్,అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు టి.జీవన్‌రెడ్డి,

>>2

దిశ ఎన్‌కౌంటర్ కేసు: సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే 7



ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు

# షాక్



### బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన దానం, కడియం, తెల్లం

### నాలుగు వారాల్లో అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి ఆదేశం

### విచారణ షెడ్యూలు విడుదల చేయాలి

### స్పీకర్ విఫలమైతే మళ్లీ సుమోటోగా విచారణ జరుపుతామన్న హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 9:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతలపై 4వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు ఆదేశాలిచ్చింది. అనర్హత పిటీషన్లపై విచారణ షెడ్యూల్ విడుదల చేయాలని స్పీకర్ కార్యాలయాన్ని సూచించింది. సదరు ఎమ్మెల్యేలకు నోటీసులు ఎప్పుడు జారీ చేస్తారు? వాదనలు ఎప్పుడు వింటారు?ప్రొసీడింగ్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? తదితర వివరాలన్నీ ఈ షెడ్యూల్‌లో పేర్కొన్నాలని హైకోర్టు స్పష్టం చేసింది.ఇందుకు నాలుగు వారాల గడువు ఇచ్చింది. అప్పటికీ షెడ్యూల్ విడుదల చేయకుంటే తామే సుమోటో కేసుగా తీసుకని విచారిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం విచారణ చేపట్టిన హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్,కడియం శ్రీహరి,తెల్లం వెంకట్రావులపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి,కేపీ వివేకానందగౌడ్ హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయించిన వారిపై చట్ట ప్రకారం అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని పిటీషన్‌లో పేర్కొన్నారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సైతం పిటీషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయించిన వారిపై మూడు నెలల్లో అనర్హత వేటు వేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, అయినా స్పీకర్ పట్టించుకోవట్లేదని పిటీషనర్ల తరఫు న్యాయవాది వెల్లడించారు. స్పీకర్‌ను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదని,స్పీకర్ ఇండిపెండెంట్ ట్రిబ్యునల్ అని ప్రతివాదుల తరఫున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గత నెల విచారణను ముగించిన హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈ మేరకు 4వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శికి ఆదేశాలిస్తూ సోమవారం తీర్పు వెల్లడించింది.

**హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు: కెటిఆర్**

ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని చెప్పారు. 4వారాల తర్వాత దానం నాగేందర్, కడియంశ్రీహరి,తెల్లం వెంకటరావుల పదవులు

>>2

# రేపు రాష్ట్రానికి కేంద్ర బృందం

### వరద నష్టం అంచనా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్ 9:** రాష్ట్రంలో అకాల వర్షాలు,వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని పంపనుంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సలహాదారు,కేంద్ర హోం శాఖ జాయింట్ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్‌సింగ్ నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సహా వరద కారణంగా ప్రభావితమైన ప్రాంతాల్లో పర్యటించనుంది. ఈ బృందంలో కల్నల్ కేపీ సింగ్‌తో పాటు ఆర్థిక శాఖ,వ్యవసాయ శాఖ,రోడ్లు,రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ,నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు ఉన్నారు. కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులు,అధికారులతో చర్చిస్తుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్ర బృందానికి నేతృత్వం వహిస్తున్న కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడి,ఆదివారం నాటి తన ఖమ్మం పర్యటనలో తెలుసుకున్న అంశాలను,బాధితుల ఆవేదన,క్షేత్ర స్థాయి పరిస్థితులను వివరించారు. ఇటీవల వరదలతో తీవ్రంగా నష్టపోయిన

>>2

### మిజోరాం గవర్నర్ హరిబాబుకు తీవ్ర అస్వస్థత



గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి గచ్చిబౌలి ఆసుపత్రికి తరలింపు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 9 ప్రభాత వార్త:** హైదరాబాద్ పర్యటనలో ఉన్న మిజోరాం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఉండగా అస్వస్థతకు గురికావడంతో అధికారులు వెంటనే ఆయనను గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం గవర్నర్ కంభంపాటి హరిబాబుకు వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. మిజోరంరాష్ట్ర గవర్నర్

>>2



# ఇది అపార నష్టం

### బాధిత కుటుంబాలకు రూ.16,500 సాయం

### వరదల్లో 33 మంది మృతి

### తడిసిన ప్రతి గింజనూ కొంటాం

### రెవెన్యూ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు భారీ నష్టం వాటిల్లిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించారు. వర్షాల కారణంగా కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రతీ కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సాయం చేస్తామన్నారు. వర్షాలకు తడిచిన ప్రతీ గింజనూ కొనుగోలు చేస్తామనీ, యుద్ధప్రాతిపదికన దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది ? ఎన్ని నిధులు కావాలి ? అనే అంశంపై పకడ్బందీగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి పంపాల్సిన నివేదికలో పొందుపరచాల్సిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలన్నారు. అలాగే, వరద ప్రాంతాలలో ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలన్నారు. బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందనీ, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, చివరి బాధితుని వరకు సహాయం అందజేస్తామని స్పష్టం చేశారు. భారీ వర్షాలు వరదలకు తీవ్రంగా నష్టపోయిన 33 జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలుగా ప్రకటించామనీ, ఇప్పటి వరకు 33 మంది మృతి చెందగా, ఖమ్మంలో 6, కొత్తగూడెం 5, ములుగులో 4, కామారెడ్డి, వనపర్తిలో 3 చొప్పున మృతి చెందారని అధికారులు మంత్రి పొంగులేటికి వివరించారు. దీంతో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం, ఇళ్ల

>>2

### కేన్సర్ మందులు, స్నాక్స్‌పై

# జిఎస్టీ తగ్గింపు

### జీవిత, ఆరోగ్యబీమాలపై నిర్ణయం వాయిదా

### బీమా జిఎస్టీ కోసం ప్రత్యేక మంత్రుల కమిటీ




న్యూఢిల్లీలో సోమవారం జరిగిన జిఎస్టీ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** జీవితబీమా, ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపునిర్ణయం వాయిదా పడింది. నవంబరులోజరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం ప్రకటిస్తారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాయకత్వంలో భేటీ అయిన 54వ జిఎస్టీ మండలి ఈ అంశంపై మంత్రుల బృందం ఏర్పాటుచేసింది. ఇదే సమావేశంలో కేన్సర్ ఔషధాలు, స్నాక్స్‌పై జిఎస్టీని తగ్గిస్తు నిర్ణయం ప్రకటించింది. సమావేశం అనంతరం వివరాలు మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు. జీవిత, ఆరోగ్యబీమా ప్రీమియంలపై జిఎస్టీని రద్దుచేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నవేళ ఈ జిఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వస్తుందని అందరూ భావించారు. సుదీర్ఘంగా చర్చించిన మండలి మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బీహార్ డిప్యూటిసిఎం సామ్రాట్‌చౌదరి నేతృత్వంలో జిఎస్టీరేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటయిన మంత్రుల బృందానికే ఈ బాధ్యతను కట్టబెట్టింది. కొంతమంది కొత్తసభ్యులు ఈబృందంలోచేరతారని అక్టోబరు

>>2

# డిజిపిగా జూనియర్.. సిటీ కొత్వాల్‌గా సీనియర్

### పోలీసు శాఖలో వింత పోకడ!




**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో కొత్త పోకడలు అటు పోలీసు వర్గాలతో పాటు ఇటు రాజకీయ వర్గాలలోనూ సంచలనం రేపుతోం ది. ఏ రాష్ట్రంలో అయినా మరేదైనా పారా మిలటరీ విభాగం అయినా బాస్‌గా నియమించే అధికారి సీనియర్‌గా వుంటారు. మిగతా వారంతా ఆయనకు జూనియర్లుగా వుండడం రివాజు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ, అన్ని పారా మిలటరీ విభాగాలు, రక్షణ బలగాలలోనూ ఇదే పద్ధతి కొనసాగుతోంది. కొన్ని సందర్భాలలో సీనియర్లను కాదని జూనియర్లను బాస్‌లుగా నియమించినా వారితో సమానమైన వారికి తగిన పోస్టింగ్ ఇవ్వడం కూడా జరుగుతుంటుంది. కానీ రాష్ట్ర పోలీసు విభాగంలో తొలిసారిగా సీనియర్‌గా వున్న అధికారిని హైదరాబాద్ సిటీపోలీసు కమిషనర్‌గా నియమించి ఆయనకన్నా జూనియర్ అయిన మరో అధికారికి డిప్యూటీగా వుండేలా చేయడం సంచలనంరేపింది. ఉమ్మడి ఎపి హయాంలో కూడా ఇలాంటి పోకడలు జరగలేదని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఇది వరకు

>>2

ఈ తరహా దేశంలోనే తొలిసారి

ఉమ్మడి ఎపిలోనూ ఇలా జరగలేదంటున్న పోలీసువర్గాలు

డిజిపి కంటే సీనియర్లు గతంలో సిఎం పరిధిలోనే ఉండేవారు



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన అబుదాబి యువరాజు షేక్ ఖలేద్ బిన్ మహ్మద్

# బంధం బలోపేతం

>> అల్‌నహ్యాన్‌కు కేంద్ర మంత్రి పియూష్‌గోయల్, విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్‌లు సాదర స్వాగతం పలికారు. అలాగే హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్రమోడీ యువరాజుతో భేటీ అయ్యారు. ఆత్మీయ ఆలింగనంతో ప్రధాని యువరాజుకు స్వాగతం పలికారు. వీరిరువురిమధ్య జరిగిన చర్చల్లో అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు, వాణిజ్యప్రతిపాదనలు చర్చకువచ్చాయి. భారత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు, విభిన్నరంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పర సహకారం అన్న అంశాలుఏ చర్చకువచ్చాయి. ప్రధాని మోడీ 2015 ఆగస్టులో యుఎఇ పర్యటనకువెళ్లారు. రెండుదేశాలమధ్య అప్పటినుంచి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృతంగా పెరిగింది. రెండుదేశాలు కూడా 2022 ఫిబ్రవరిలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ వ్యవస్థపైనా 2023 జులైలో ఒప్పందం జరిగింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హంతోపాటు భారతరూపాయి చెలామణిని కూడా అనుమతించారు. రెండుదేశాలమధ్య వాణిజ్యపరంగా చూస్తే 85 బిలియన్ డాలర్లమేర జరుగుతున్నట్లు విదేశాంగ ప్రతినిధి జైస్వాల్‌ప్రకటించారు. యుఎఇలో భారత సంతతికి చెందిన ప్రజలు కూడా 3.5 మిలియన్లమంది ఉన్నారు. జి20 భారత్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు యుఎఇని విశిష్ట అతిథిగా ఆహ్వానించారు. 2023 ఫిబ్రవరిలో భారత్,యుఎఇ, ఫ్రాన్స్ (యుఎఫ్ఐ) త్రైపాక్షిక కూటమి లాంఛనంగా ప్రారంభించారు. భారత్ క్రియాశీలక మద్దతుతో యుఎఇ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్‌లో చేరింది. అలాగే బ్రిక్స్ కూటమిలో కూడా సభ్యదేశంగా గత ఏడాదిజనవరిలో భారత్ మద్దతుతోనే చేరింది. గడచిన కొన్నేళ్లుగా రెండుదేశాలమధ్య రక్షణరంగ సహకారం కూడాభారీగా పెరిగింది. భారత్ యుఎఇల సైనిక కసరత్తులు రాజస్థాన్‌లో డిజర్ట్ సైక్లోన్‌పేరిట ఈ ఏడాది జనవరిలో నిర్వహించారు. అప్పటినుంచే రెండుదేశాలమధ్య పరస్పర సంబంధాలు గణనీయంగాపెరిగాయి. యువరాజుతో జరిగిన భేటీలో ప్రధానితోపాటు కేంద్ర మంత్రులు పియూష్‌గోయల్, ధర్మేంద్రప్రధాన్, హర్‌దీప్‌సింగ్‌పూరి ఇతర ప్రభుత్వ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇది అపార నష్టం

>> కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందజేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలకు దెబ్బతిన్న ప్రతీ ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామనీ, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా వరద సాయం పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా బాధితుల అకౌంట్లలో జమచేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారనీ, అయితే వరద నష్టాన్ని చూసిన తరువాత రూ.16,500కు పెంచినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం వరద ముంపుకు గురైనా ప్రతీ ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 358 గ్రామాలు వరద ముప్పుకు గురికాగా దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయ్యారనీ, ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామనీ, ముందస్తు చర్యల వల్ల 2454 మందిని రక్షించామనీ, 13494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వివరాలను 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు. మైన్స్‌కు సంబంధించిన వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్ల సూర్యాపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగిందనీ,ఆ నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని ఈ సందర్భంగా మైనింగ్ అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 10-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
సప్తమి రా.11.12
అనూరాధ రా.8.03
వర్జ్యం రా.1.57-3.38
దు.ఉ.8.31-9.20, (2) రా.11.19-12.08
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.00-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ధనలాభం.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**సింహం:** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. రుణాలనుండి బయటపడతారు.

**కన్య :** మిత్రులనుండి సహాయ సహకారాలు అందుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**తుల :**నూతన ప్రయత్నాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. స్థిరాస్తి వివాదాలు తీరును.

**ధనుస్సు:** పనులు అనుకున్నవిధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**కుంభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. నూతన వస్తు-వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 09/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 253494
2nd Prize Rs.7000/- 14797
3rd Prize Rs.3500/-
21161 24829 34833 36265 41403
44109 50461 83479 84289 90974
4th Prize Rs.200/-
0125 0986 1080 3135 3704
4098 6186 6478 8498 9533
5th Prize Rs.100/-
0462 1418 2407 3017 4432
6043 6330 7552 7822 8298
6th Prize Rs.50/-
0111 1904 3944 5101 6721 8646
0249 2085 3974 5208 6984 8786
0409 2108 3979 5239 7137 8802
0475 2160 4043 5274 7189 8814
0519 2206 4047 5485 7201 8817
0534 2225 4176 5512 7303 8907
0555 2413 4184 5542 7324 9280
0615 2534 4200 5693 7358 9419
0639 2554 4397 5784 7438 9500
0889 2633 4708 6018 7522 9539
0994 2750 4754 6076 8008 9609
1205 2825 4759 6117 8051 9712
1208 2988 4782 6338 8252 9717
1226 3231 4868 6385 8323 9881
1591 3240 4873 6509 8379 9984
1818 3372 4908 6549 8452
1896 3742 5038 6586 8581

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 574513
2nd Prize Rs.7000/- 66871
3rd Prize Rs.3500/-
16588 25171 36198 51504 52262
54855 80393 86109 86807 89648
4th Prize Rs.200/-
0465 1092 1277 1318 1691
2999 3851 4654 6881 7291
5th Prize Rs.100/-
0036 1307 1836 3102 3594
7323 7614 7937 8453 8996
6th Prize Rs.50/-
0074 2102 3376 5173 6708 8982
0356 2217 3420 5225 6716 9112
0557 2266 3482 5242 6797 9134
0678 2357 3534 5337 6855 9211
0764 2372 3566 5524 6883 9242
0842 2488 3758 5586 6901 9278
0886 2508 3882 5595 6973 9369
0970 2519 3994 5681 7014 9395
1029 2615 4143 5859 7025 9434
1055 2681 4181 5904 7453 9468
1071 2724 4193 6120 7676 9486
1131 2761 4291 6201 8112 9546
1312 2896 4439 6283 8323 9657
1359 3096 4560 6362 8384 9787
1851 3168 4566 6431 8462 9998
1956 3199 4573 6452 8584
1963 3319 4583 6587 8706

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 578052
2nd Prize Rs.7000/- 84222
3rd Prize Rs.3500/-
22311 31963 55022 64459 69567
74191 86820 86918 90807 94243
4th Prize Rs.200/-
0542 0939 1368 3783 4565
5248 6295 6659 7230 8013
5th Prize Rs.100/-
1279 2062 2661 3378 4786
5405 6828 7309 8321 8543
6th Prize Rs.50/-
0084 1543 3272 4751 6822 8227
0088 1573 3284 4929 6878 8348
0134 1609 3287 5060 6939 8367
0215 1746 3458 5282 7001 8394
0284 1884 3646 5512 7011 8462
0421 1903 3717 5567 7076 8569
0759 2064 3734 5592 7105 8584
0762 2084 3805 5665 7201 8765
0796 2090 3823 5938 7478 8882
0895 2254 3896 6032 7481 8950
0957 2264 4003 6078 7510 9022
1005 2506 4161 6249 7513 9526
1054 2920 4316 6377 7567 9596
1291 2953 4529 6544 7646 9775
1303 3037 4563 6591 7675 9926
1489 3072 4598 6613 7820
1542 3108 4666 6742 8205

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 573607
2nd Prize Rs.7000/- 18575
3rd Prize Rs.3500/-
06781 11871 16609 19580 22557
30226 50073 52631 66870 79888
4th Prize Rs.200/-
1506 2088 2494 3276 7906
8426 8525 9106 9373 9678
5th Prize Rs.100/-
0859 1861 2208 3181 6345
6612 7949 8168 8212 8885
6th Prize Rs.50/-
0116 2232 3589 5153 6922 8085
0221 2282 3778 5178 7012 8098
0248 2314 3883 5342 7070 8123
0314 2390 3908 5390 7148 8579
0361 2435 3969 5443 7226 8763
0684 2465 4063 5659 7245 8873
0945 2554 4256 5675 7273 9004
1019 2692 4379 5887 7275 9021
1188 2755 4430 6011 7305 9350
1205 2808 4570 6063 7332 9538
1390 2947 4615 6237 7480 9641
1415 3259 4730 6280 7640 9666
1747 3329 4829 6343 7775 9704
1751 3350 4920 6390 8016 9778
1917 3380 4942 6463 8026 9945
1935 3537 5014 6575 8028
2149 3564 5060 6920 8068

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 294372
2nd Prize Rs.7000/- 65255
3rd Prize Rs.3500/-
17750 18712 30699 32692 35826
51231 77816 82271 84906 98864
4th Prize Rs.200/-
0732 1818 2195 2995 4502
4687 7739 8921 9226 9294
5th Prize Rs.100/-
0074 0304 3775 4340 4666
4829 5640 5646 7365 7574
6th Prize Rs.50/-
0237 1456 3195 5508 6678 8592
0348 1494 3202 5528 6810 8689
0364 1504 3213 5619 6850 8811
0532 1513 3570 5626 6889 8837
0537 1606 3720 5644 7304 8842
0543 1656 3828 5746 7612 8850
0647 1990 4218 5854 7622 8885
0746 2147 4292 5875 7698 9012
0758 2158 4345 5900 7706 9038
0768 2227 4769 5907 8081 9117
0793 2587 4923 6184 8180 9215
0861 2607 4929 6213 8236 9353
0969 2660 5054 6468 8255 9456
1106 2743 5303 6469 8293 9708
1273 2746 5325 6512 8344 9786
1301 2829 5343 6521 8409
1437 2877 5370 6535 8514

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 991510
2nd Prize Rs.7000/- 85225
3rd Prize Rs.3500/-
16128 20522 27852 50873 61448
62432 75266 75594 78401 96374
4th Prize Rs.200/-
1021 1486 2274 4302 5095
6080 6838 7820 8444 9482
5th Prize Rs.100/-
0390 1024 1366 4553 5246
5557 8049 8389 8600 9501
6th Prize Rs.50/-
0260 2002 3892 5023 6755 8300
0462 2191 4004 5191 6926 8524
0711 2194 4058 5194 6966 8630
0761 2222 4074 5279 7053 8783
0801 2442 4104 5348 7183 8788
1040 2643 4204 5543 7306 9170
1094 2764 4412 5554 7326 9229
1192 2915 4572 5649 7360 9276
1230 3000 4587 5690 7423 9322
1292 3226 4607 5798 7602 9547
1515 3403 4647 5851 7627 9567
1525 3508 4699 5988 8100 9668
1551 3654 4754 6154 8110 9721
1576 3753 4886 6233 8181 9754
1647 3760 4914 6344 8236 9784
1828 3806 4929 6392 8287
1856 3838 4960 6721 8292

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 645106
2nd Prize Rs.7000/- 55084
3rd Prize Rs.3500/-
00397 19927 33165 38504 41096
65314 67599 84905 96593 97079
4th Prize Rs.200/-
0155 0578 2289 4575 5768
6220 7240 8536 9406 9751
5th Prize Rs.100/-
0976 2347 2386 4450 4839
5338 7869 8687 8959 9378
6th Prize Rs.50/-
0015 1683 3670 4678 5885 7642
0178 1687 3701 4680 6069 7780
0246 1877 3720 4730 6303 8385
0256 1994 3745 4797 6725 8398
0319 2070 3755 4881 6803 8569
0738 2153 3825 5011 6806 8612
0765 2203 3858 5139 6851 8726
0853 2334 3985 5149 7024 8837
0921 2351 4048 5366 7108 9096
0978 2535 4115 5558 7146 9165
1259 2728 4196 5569 7215 9401
1312 2825 4463 5639 7320 9520
1431 3212 4482 5644 7328 9807
1547 3257 4554 5684 7430 9857
1573 3581 4588 5704 7584 9998
1619 3618 4634 5734 7627
1622 3624 4642 5859 7636

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 844708
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
01434 01523 10554 36745 52039
67906 70945 74542 90156 99316
4th Prize Rs.200/-
1814 2757 3154 3177 3189
3973 4155 5846 6918 9195
5th Prize Rs.100/-
1450 2095 5478 5553 6090
6828 7007 7485 8555 8838
6th Prize Rs.50/-
0177 1436 3060 5036 6501 7823
0517 1584 3097 5270 6605 7928
0528 1718 3178 5365 6705 8175
0586 1848 3545 5451 6805 8189
0705 1920 3550 5516 6825 8242
0765 2050 3622 5549 6831 8339
0787 2063 3648 5739 6959 8471
0831 2088 3851 5750 6964 8553
0993 2249 3891 5819 7073 8627
1065 2361 3947 5873 7106 8708
1073 2445 3986 5992 7125 8907
1231 2524 4077 6003 7208 8910
1244 2541 4511 6139 7269 9337
1313 2580 4824 6252 7313 9536
1339 2638 4880 6384 7404 9713
1348 2639 4919 6409 7606
1387 2958 4940 6493 7646

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 133440
2nd Prize Rs.7000/- 62861
3rd Prize Rs.3500/-
14521 17822 22542 27601 32678
40870 65817 89346 95979 97034
4th Prize Rs.200/-
0158 1018 4374 5533 5644
6170 6529 9134 9310 9476
5th Prize Rs.100/-
0962 2840 2878 2911 5616
6665 7070 7488 7960 9041
6th Prize Rs.50/-
0053 1951 3870 5493 7374 8646
0089 2222 3944 5555 7425 8719
0128 2310 3958 5574 7483 8816
0154 2489 4066 5601 7590 8943
0191 2583 4074 5606 7612 9067
0246 2621 4245 5716 7884 9201
0541 2642 4315 5966 7895 9212
0654 2644 4520 6304 7941 9325
0656 2907 4636 6504 7977 9379
0659 2986 4710 6656 8004 9381
0784 3239 4762 6850 8086 9459
0852 3372 5013 6861 8238 9698
1278 3397 5025 6868 8304 9772
1523 3461 5290 6953 8427 9955
1600 3473 5338 7058 8524 9962
1645 3731 5361 7202 8544
1945 3788 5452 7346 8605

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 376591
2nd Prize Rs.7000/- 15483
3rd Prize Rs.3500/-
00878 02050 05536 21508 21630
28548 49119 68034 94544 97957
4th Prize Rs.200/-
0452 0700 1024 1437 2872
3156 3917 7059 7216 8674
5th Prize Rs.100/-
0699 1534 2692 3858 4062
7005 7921 8359 8616 8669
6th Prize Rs.50/-
0178 1638 3223 4971 6791 8377
0312 1758 3224 5000 6866 8391
0454 1813 3364 5116 7028 8412
0526 1974 3382 5151 7117 8716
0632 1986 3532 5241 7140 8778
0715 2003 3721 5518 7152 8906
0781 2026 3795 5678 7154 9062
1179 2103 4172 5709 7746 9132
1219 2320 4243 5774 7907 9298
1393 2421 4316 6060 7915 9345
1455 2438 4319 6084 8038 9368
1476 2726 4492 6095 8069 9485
1492 3028 4610 6335 8108 9715
1536 3040 4673 6364 8205 9728
1548 3069 4785 6453 8231 9824
1554 3082 4822 6584 8339
1577 3210 4872 6592 8366

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417997
2nd Prize Rs.7000/- 85667
3rd Prize Rs.3500/-
17256 28158 28506 39119 41237
52438 63297 74365 85485 96706
4th Prize Rs.200/-
0294 1960 2170 3129 3593
3937 6653 8549 9055 9879
5th Prize Rs.100/-
0035 0432 4131 5137 6467
8393 8437 9155 9266 9441
6th Prize Rs.50/-
0000 1380 3701 5834 7283 8648
0014 1849 4066 5874 7303 8662
0136 1874 4145 6048 7405 8733
0157 1940 4172 6190 7425 8843
0335 2134 4307 6201 7427 8845
0383 2407 4668 6206 7813 8939
0411 2498 4974 6368 7847 9109
0459 2540 5009 6380 7937 9124
0513 2564 5058 6430 8018 9145
0587 2573 5061 6575 8074 9154
0597 2874 5097 6583 8124 9543
0798 2986 5142 6598 8225 9640
0981 3048 5224 6771 8250 9767
1021 3066 5380 6823 8304 9786
1035 3170 5491 7052 8366 9841
1188 3362 5517 7063 8425
1334 3562 5671 7248 8431

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 795591
2nd Prize Rs.7000/- 84445
3rd Prize Rs.3500/-
16110 16527 27302 27755 38463
49408 49852 51338 62205 73307
4th Prize Rs.200/-
0920 1337 1878 2097 2346
5091 5694 6815 8876 9362
5th Prize Rs.100/-
5500 5979 6566 7487 8613
8706 8732 8802 9171 9891
6th Prize Rs.50/-
0012 1918 3436 5009 6736 7879
0226 1973 3541 5015 6822 7917
0285 1974 3624 5037 6824 8222
0372 1976 3758 5517 6835 8252
0881 2179 3767 5536 6931 8460
0998 2291 3903 5561 7082 8501
1023 2544 3951 5576 7120 8599
1122 2569 3996 5595 7123 8819
1157 2630 4286 5604 7148 8981
1184 2631 4293 5606 7356 9005
1410 2783 4312 5809 7443 9154
1505 2791 4468 6045 7509 9255
1526 3045 4657 6173 7560 9566
1706 3087 4782 6230 7613 9818
1714 3147 4814 6415 7792 9959
1809 3262 4936 6533 7837
1874 3344 4979 6625 7840


# డిజిపిగా జూనియర్.. సిటీ కొత్వాల్‌గా సీనియర్

>> అనేకసార్లు జూనియర్ అధికారులు డిజిపిలుగా బాధ్యతలు చేబట్టిన ఉదంతాలున్నాయి. అయితే వారికన్నా సీనియర్లను వేరే విభాగాలకు బాస్‌లుగా నియమించి నేరుగా సిఎం ఆధ్వర్యంలో వుండేలా చేసేవారు. ఉదాహరణకు మహేందర్ రెడ్డి డిజిపిగా వున్న సమయంలో ఆయనకన్నా సీనియర్ అయిన తేజ్‌దీప్ మీనన్‌ను ఎస్‌పిఎఫ్ డిజిగా నియమించి నేరు గా సిఎం ఆధ్వర్యంలో ఆ విభాగం వుండేలా చేశారు. దీంతో పాటు ఆయన బ్యాచ్‌మెట్లుగా వున్న కృష్ణప్రసాద్ (ప్రస్తుతం బాపట్ల ఎంపిగా వున్నారు) రోడ్ సేఫ్టీ డిజిగా నూ, రాజీవ్ త్రివేది విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజిగానూ సర్కారు నియమించి సిఎం ఆధ్వర్యంలో పనిచేసేలా చూశారు. అంతకు ముందు తెలంగాణ తొలి డిజిపిగా అనురాగ్ శర్మ పనిచేసిన సమయంలో ఆయనకన్నా సీనియర్‌గా వున్న అబ్దుల్ ఖయ్యూం ఖాన్ (ఎ.కె ఖాన్)ను ఎసిబి బాస్‌గా నియమించి సిఎం ఆధ్వర్యంలో ఆ విభా గం వుండేలా చూశారు. ఉమ్మడి ఎపి హయాంలో పేర్వారం రాములు డిజిగా నియమించిన సమయంలోనూ ఆయనకన్నా సీనియర్లను వేరే విభాగాల్లో నియమించి సి ఎం ఆధ్వర్యంలో పనిచేసేలా చూశారు. ఇక తాజా విషయానికి వస్తే రెండు నెలల క్రితం డిజిపిగా 1992 బ్యాచ్ ఐపిఎస్ అధికారి జితేందర్ డిజిపిగా బాధ్యతలు చేబ ట్టారు. అప్పట్లో 1990 బ్యాచ్ అధికారి రవి గుప్తా డిజిపిగా వుండగా ఆయననను హోం శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేసిన సర్కారు అనూహ్యంగా జితేందర్‌ను డిజిపిగా నియమించింది. జితేందర్ నియామకం విషయంలో ఎవరికీ అభ్యంతరాలు లేవని చెప్పాలి. ఆయనకన్నా సీనియర్ అయిన 1991 బ్యాచ్ అధికారి సి,వి ఆనం ద్ ఆ సమయంలో ఎసిబి డిజిగా వున్నారు. ఆయన నేరుగా సిఎం ఆధ్వర్యంలో పనిచేసేలా నియామకం జరిగింది. అయితే గణేష్ చవితి నాడు సర్కారు ఉన్నట్లుండి ఎసిబి డిజిగా వున్న సి.వి ఆనంద్‌ను సిటీ పోలీసు కమిషనర్‌గా నియమించింది. ఆనంద్ నియామకం పోలీసు శాఖలో పెద్ద చర్చకు దారితీసింది. మామూలుగా అయితే పోలీసు కమిషనర్‌గా ఎవరినైనా నియమించే అధికారం సర్కారుకు వుంది. కానీ ఈ నియామకం సీనియారిటీకి లోబడి వుండాల్సి వుంది. గతంలో ఎప్పుడు కూడా జూ నియర్ అధికారిని డిజిపిగా వుండగా ఆయనకన్నా సీనియర్ అయిన అధికారిని పోలీసు కమిషనర్‌గా నియమించిన ఉదంతాలు లేవు. సిటీ పోలీసు కమిషనరేట్ రాష్ట్ర పోలీసు విభాగంలో భాగం. రాష్ట్ర పోలీసు శాఖకు డిజిపి బాస్. ఆయన ఆధ్వర్యంలోనే అన్ని పోలీసు విభాగాలు పనిచేయాల్సి వుంటుంది. ఎసిబి, ఎస్‌పిఎఫ్, విజిలెన్స్ ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగాలతో పాటు కొత్తగా ఏర్పాటైన హైడ్రా నేరుగా సిఎం ఆధ్వర్యంలో పనిచేస్తాయి. ఈ విభాగాలపై డిజిపి పర్యవేక్షణ వుండదు. పోలీసు శాఖలో అందరు చెప్పుకునే రూల్స్‌కు విరుద్ధంగా జూనియర్ అధికారి జితేందర్ డిజిపిగా వుండగా ఆయనకన్నా సీనియర్ ఆనంద్‌ను సిటీ పోలీసు కమిషనర్‌గా నియమించడం పె ద్ద చర్చకు దారితీసింది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు భిన్నంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.

# రూ. 30 కోట్ల రుణాలు మాఫీ

>> పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నిర్ణయించిటన్లు తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో విదుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్టు తెలిపారు. సోమవారం నాంపల్లిలోని లలిత కళాతోరణంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ టెక్నాలజీ(ఐఐహెచ్‌ఐటీ)ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులు ఐఐహెచ్‌టీలో చేరాలంటే ఒడిశా,ఏపీకి వెళ్లాల్సిన సరిస్థితి ఉండిందని, తెలంగాణలో ఈ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు పదేళ్లుగా చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇనిస్టిట్యూట్ ఉండి తీరాలని ప్రధాని,కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, తెలంగాణ విజ్ఞప్తికి కేంద్రం స్పందించి ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సంవత్సరమే ఇనిస్టిట్యూట్ మొదలు పెట్టాలని మేం అధికారులను ఆదేశించామని, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది నుంచి స్కిల్స్ యూనివర్సిటీలో ఐఐహెచ్‌టీ భవనం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతానికి తాత్కాలికంగా తెలుగు యూనివర్సిటీలో ఈ ఏడాది తరగతులు నిర్వహించలని నిర్ణయించారు. ఈ కేంద్రంలో ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సుల్లో భాగంగా ఆవిష్కరణల ప్రోత్సాహానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆధునాతన పరిశోధన అవకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. నేతన్నకు చేయూత స్కీమ్ అమలు కోసం రూ.290 కోట్ల చెక్‌ను చేనేత,జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్‌కు అందజేశారు. నేత కార్మికుల కళ్లలో ఆనందం చూడాలని ఈ నిధులను అందజేస్తున్నట్లు తెలిపారు. చేనేత పొదుపు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన నామినీలకు భీమా చెక్కలు అందించారు.

గత ప్రభుత్వం హంగు,ఆర్భాటాలు, సినీ తారల తళుకుబెళుకులు తప్ప... నేతన్న ఆత్మగౌరవంతో బ్రతికే పరిస్థితి లేదని,ఆత్మహత్యలు ఆగలేదని విమర్శించారు. పవర్‌లూమ్ రంగం ఉపాధి కాల్పించే ఉద్దేశ్యంతో నాణ్యతలేని బతుకమ్మ చీరలకు బదులుగా మహిళా సంఘాలకు ఏటా రెండు చీరలను పంపిణీ చేస్తామని సిఎం ప్రకటించారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసిందన్నారు. కానీ మేం బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించి...రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నామన్నారు. రాష్ట్రంలో 63లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, ఏడాదికి ఒక్కో సభ్యురాలికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మంచి డిజైన్,క్వాలిటీతో ముందుకు రావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.త్యాగానికి మారు పేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన ఐఐహెచ్‌టీ విద్యార్థులకు నెలకు రూ.2500 చొప్పున అందించే స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ,చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యర్ పలువురు ఎమ్మెల్యేలు,తదితరులు పాల్గొన్నారు.



సోమవారం ముంబయిలో గణేశ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవిస్ తదితరులు

# కేన్సర్ మందులు, స్నాక్స్‌పై జిఎస్టీ తగ్గింపు

>> చివరి సారి భేటీ అయి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. కేన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12శాతం ఉన్న జిఎస్టీని ఐదుశాతానికి తగ్గించారు. అలాగే స్నాక్స్‌పై 18 శాతంనుంచి 12శాతానికి జీఎస్టిని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చితర్వాత జెఇస్టీ పరిహార సెస్సును కొనసాగించాలా వద్దా అనే అంవంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేస్తామని ఆర్థిక మంత్రి వివరించారు. జిఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆన్‌లైన్ గేమింగ్‌పై జిఎస్టీ అంశాలు కూడా సమావేశంలో చర్చించామని ఆర్థిక మంత్రి వివరించారు. అలాగేటెంపుల్ టూరిజం అభివృద్ధికోసం ఆధ్మాతిక ప్రాంతాలకు హెలికాప్టర్ సేవలపై కూడా జీఎస్టీని తగ్గించేందుకు మండలి సమావేశంలోనిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 18శాతంనుంచి ఐదుశాతానికి తగ్గించేందుకు నిర్ణయించినట్లు సమాచారం.

# పిఏసి ఛైర్మన్‌గా అరికెపూడి

>> టి.బాను ప్రసాద్‌రావు, ఎల్.రమణ, సత్యవతి రాథోడ్ నియమితులయ్యారు. అంచనాల(ఎస్టిమేట్స్) కమిటీ ఛైర్మన్‌గా కోదాడ ఎమ్మెల్యే నలమడ పద్మావతిరెడ్డి నియామకం కాగా, సభ్యులుగా ఎమ్మెల్యేలు వి.సునితా లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాగంటి గోపినాథ్,సిహెచ్ విజయ రమణారావు,కోరం కనకయ్య,రామదాస్ మాలోత్,మామిడాల యశస్విని,పి.రాకేశ్‌రెడ్డి,ఎమ్మెల్సీలు ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, సుంకరి రాజు, తక్కెళ్లపల్లి.రవీందర్‌రావు,వి.యాదవరెడ్డి నియమితులయ్యారు. పబ్లిక్ అండర్‌టేకింగ్స్ (ప్రభుత్వ రంగ సంస్థలు)కమిటీ ఛైర్మన్‌గా కె. శంకరయ్య నియామకం కాగా, సభ్యులుగా ఎమ్మెల్యేలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, కె.పి.వివేకానంద,వేముల వీరేశం,కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, మక్కాన్ సింగ్ రాజ్ థాకూర్, పటోళ్ల సంజీవరెడ్డి,తోట లక్ష్మీకాంతరావు,కౌసర్ మొహినుద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,సేరి సుభాష్‌రెడ్డి,తాతా మధుసూధన్,మిర్జా రియాంజు హసన్ ఎఫెండీ నియమితులయ్యారు.

**పిఏసి ఛైర్మన్ విషయంలో ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం:కెటిఆర్,హరీశ్‌రావు**

పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా అరికెపూడి గాంధీని నియమించడంపై బిఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగా మండిపడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతపై,హైకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఇదేం దుర్మార్గమంటూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. మరోవైపు మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సైతం తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పిఏసీ ఛైర్మన్ పదవిని,కాంగ్రెస్ కండువా కప్పుకొన్న ఎమ్మెల్యేకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ పిఏసీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం లేదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరిగి రాహుల్‌గాంధీ మాటలన్నీ డొల్ల అని తేలిపోయాయని, రాజ్యాంగం మీద గౌరవం ఉంటే తక్షణమే సిఎం రేవంత్‌రెడ్డిని ఆదేశించాలని డిమాండ్ చేశారు.

# హరిబాబుకు తీవ్ర అస్వస్థత

>> కంభంపాటి హరిబాబు ప్రస్తుతం హైదరాబాద్ పర్యటలో ఉన్నారు. కాగా సోమవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఉన్న గవర్నర్ కంభంపాటి హరిబాబు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అధికారులు వెంటనే గవర్నర్‌ను ఎయిర్ పోర్టు నుంచి గచ్చిబౌలిలోని స్టార్ ఆసుపత్రికి తరలించారు.

గవర్నర్ హరిబాబును ఆసుపత్రికి తరలించడం కోసం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి గచ్చిబౌలి వరకు గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గవర్నర్ కంభంపాటి హరిబాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కంభంపాటి హరిబాబు 2014నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారు. 2021లో మిజోరాం గవర్నర్‌గా కంభంపాటి హరిబాబును కేంద్ర ప్రభుత్వం నియమించగా, ప్రస్తుతం మిజోరాం గవర్నర్‌గా కొనసాగుతున్నారు. గవర్నర్ కంభంపాటి హరిబాబు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలివచ్చారు.

# రేపు రాష్ట్రానికి కేంద్ర బృందం

>> రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో 5 రోజుల క్రితం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటించారు. ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి క్షేత్ర స్థాయిలో నష్టాన్ని పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా నష్టపోయిన పంటలతో పాటు ముంపు ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. మున్నేరు,పాలేరు, ఆకేరు,కట్లలేరు వాగులు ఉప్పెనలా ఊర్లను ముంచెత్తిన వైనం చూసి చలించిపోయారు. ఖమ్మం,సూర్యపేట, మహబూబాబాద్ ,కొత్తగూడెం,ములుగు జిల్లాల్లో వరద వల్ల జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రులు భట్టి,తుమ్మల,పొంగులేటి చౌహాన్‌కు వివరించారు. సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం అధిక నిధులు ఇవ్వాలని మంత్రులు విన్నవించారు. రాష్ట్ర ప్రజలను కేంద్రం ఇతోధికంగా ఆదుకుంటుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ భరోసా ఇచ్చారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టుషాక్

>> ఊడటం ఖాయమని అన్నారు. పార్టీ ఫిరాయింపులు జరిగిన అన్ని నియోజకవర్గాలలో ఉప ఎన్నికలు తప్పవని, ముందు నుంచి కూడా తాము ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. అన్ని కోర్టుల్లో,ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని అన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉందని విమర్శించారు. ఈ విషయలో రాహుల్‌గాంధీ వైఖరి చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు.

**హైకోర్టు తీర్పుతో ఉప ఎన్నికలు తథ్యం:హరీశ్‌రావు**

హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ తీర్పు కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలకు చెంప పెట్టు అని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమని హరీశ్‌రావు పేర్కొన్నారు.

హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేలా ఉందని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యమని వ్యాఖ్యానించారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

**హైకోర్టు తీర్పుపై రాహుల్‌గాంధీ స్పందించాలి: నిరంజన్‌రెడ్డి**

ఎమ్మెల్యేల అనర్హత పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పందించారు. నెలన్నర క్రితమే ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖ రాసినా చలనం లేదని విమర్శించారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాహుల్ స్పందించాలని డిమాండ్ చేశారు. నైతికత ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై రాహుల్ అనర్హత వేటు వేయించాలని సవాలు విసిరారు.



# సికింద‌రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు

## 15న లాంఛనంగా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలు ప్రవేశపెట్టిన వందేభారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచిఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ కొత్తగా మరికొన్నిరూట్లలో వందేభారత్ రైళ్లను ప్రయాణికులకు అందు బాటులోకి తీసుకోస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు వందేభారత్ రైళ్లు నడుస్తున్న సంగతి తెలిసిందే. సికింద రాబాద్-తిరుపతి, సికిందరాబాద్- విశాఖపట్నం, విజయవాడ-చెన్నై, కాచి గూడ-బెంగళూరు మధ్య ఈ రైళ్లు ప్రయాణిస్తున్నాయి. ఇప్పుడు మరో వందే భారత్ రైలు అందుబాటులోకి రానుంది. సికిందరాబాద్ నుంచి మహా రాష్ట్రం లోని నాగ్‌పూర్‌కు కొత్తగా వందేభారత్ రైలు నడవనుంది. ఈ రెండు నగ రాల మధ్య 578 కి.మీ దూరం ఉండగా కేవలం 7 గంటల 20 నిమి షాల్లోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఈ రైలు ఉదయం 5 గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద రాబాద్ చేరుకుంటుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు సికిందరాబాద్ నుంచి బయలుదేరి రాత్రి 8.20 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఈ రైలు సేవాగ్రామ్, చంద్రాపూర్, రామగుండం, కాజీపేట్ స్టేషన్లలో మాత్రమే ఆగ నుందని అధికారులు వెల్లడించారు. ఈ రైలును సెప్టెంబరు 15న ప్రధాన మంత్రి మోడీ ప్రారంభించనున్నారు. ఇప్పటికే నాగ్‌పూర్ నుంచి రెండు వందే భారత్ రైళ్లు నడుస్తుండగా ఇప్పుడు నాగ్‌పూర్- సికిందరాబాద్ రైలుతోపాటు నాగ్‌పూర్-పుణె రైలు కూడా ఈ నెలలోనే ప్రారంభం కానుంది.

# అధికారుల్లో 'హైడ్రా' వణుకు

## ముందస్తు బెయిల్ పిటిషన్‌కు అప్పీలు

## ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దని కోరిన పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన హైడ్రా అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడుతూనే అనుమతులు ఇచ్చిన అధికారులపై కొరడా ఝులిపిస్తుంది. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరా బాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు చేశారు. దీంతో సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేసి చందానగర్, బాచుపల్లిలోని గవర్నమెంట్ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు. దీంతో మరోవైపు కేసుల నమోదుతో పలువురు అధికారులు ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్, లాండ్ అండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొంద్దంటూ కోర్టును సైబరాబాద్ ఆర్థికవిభాగం పోలీసులు కోరారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితుడు భుజంగరావుపై మరోకేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా ఉన్న మాజీ అదనపు ఎస్‌పి భుజంగరావుపై సైబరాబాద్ పరిధిలో మరోకేసు నమోదయింది. గతంలో ఆయన కూకట్ పల్లి ఎసిపిగా ఉన్న సమయంలో భూవివాదంలో ఓ వ్యక్తిని బెదరించినట్లు ఆరోపణలు రాగా ఇప్పుడు అదే వ్యక్తి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవి నాష్ మొహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం భుజంగరావుపై కేసు నమోదుచేసి విచారణ చేబట్టింది. భుజంగరావును గత మార్చి నెలలో హైదరాబాద్ పశ్చిమ మండల పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా ఉండగా ఇటీవలే ఆయనకు నాంపల్లి కోర్టు అనారోగ్య కార ణాలతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. గుండెసంబంధ వ్యాధి కార ణంగా ఆయన హైదరాబాద్‌లో ఉంటూ వైద్యం చేయించుకుంటున్నారు.



# ఇండొనేసియాలో రన్‌వేపై అదుపు తప్పిన విమానం

## పలువురికి గాయాలు

**జకార్తా, సెప్టెంబరు 9:** ఇండొనేసియాలో పపువా రీజియన్ యాపిన్ ద్వీపంలో 48 మందితో టేకాఫ్ అవుతున్న ఎటిఆర్-42 విమానానికి పెనుప్రమాదం తప్పింది. ఇది రన్‌వేపై అదుపుతప్పి సమీపంలో చెట్లల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. త్రిగన ఎయిర్‌కు చెందిన ఈ విమానం సోమవారం ఉదయం జయపురకు ప్రయాణం మొదలుపెట్టగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. విమాన ప్రమాద సమయంలో ఓ పాపతో సహా 42 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది దానిలో ఉన్నారు. ఈ ఘటనలో గాయపడిన ప్రయాణికులను ఆస్పత్రికి తరలించినట్లు పోలీసు అధికారి ఆర్ద్యాన్ యూకీ వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ఆసియాలోనే అత్యంత చెత్త విమానయాన రికార్డును ఇండొనేసియా మూటగట్టుకొంది. అక్కడి ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రకృతి విపత్తులు తోడుకావడంతో ప్రతి యేటా ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకోవడం.. పదుల సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం సర్వసాధారణంగా మారిపోయింది. ఇక్కడ 1945 నుంచి 100కుపైగా ప్రమాదాలు జరగ్గా.. 1300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు ఏవియేషన్ సేఫ్టీ నెట్‌వర్క్ డేటా చెబుతోంది. ఆసియాలోనే ఇది అత్యంత ప్రమాదకరమైన విమానయాన రికార్డు. ఇక అగ్నిపర్వతాలు బద్ధలై బూడిద వ్యాపించడం, ఇతర భౌగోళిక కారణాలతో తరచూ విమాన ప్రయాణాలు ఇబ్బందికరంగా మారతాయి. చాలాకాలం నియంతృత్వం తర్వాత 1990లలో ఇండొనేసియా ఆర్థిక వ్యవస్థను పెట్టుబడుల కోసం తెరిచింది. దీంతో వైమానిక పరిశ్రమలో బాగానే పెట్టుబడులు వచ్చాయి. ఆ సమయంలో నియమనిబంధనలను పట్టించుకోలేదు. ఫలితంగా చాలాచోట్ల భద్రతా ఏర్పాట్లు కూడా కరవయ్యాయి. 2015లో త్రిగన విమానమే కూలిపోయి 54 మంది మరణించారు.

# శివార్లలో వేగంగా గ్రీన్ ఫార్మాసిటీ

**కాలుష్యరహితంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలి**

**భూములు కోల్పోయిన వారికి ఫార్మాసిటీలో భాగస్వామ్యం**

**పరిశోధన, శిక్షణ, నైపుణ్యాల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం**

**ఫార్మాసిటీ అభివృద్ధిపై సమీక్షించిన సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** హైదరాబాద్ శివార్లలో (ముచ్చెర్లలో)గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అవసరమైతే నూతన సాంకేతికతను ఉపయోగించు కోవాలని సిఎం సూచించారు. గ్రీన్ ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన వారికి గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవస రమైన ప్రణాళికలు రూపొం దించాలని అధికా రులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సిఎం ఆదేశించారు. భవిష్యత్తుకు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సిఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయెటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలొకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని ముఖ్య మంత్రి అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయి నాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ము లేషన్, న్యూట్రా స్యూ టికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు. వీటితో పాటు పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్య మిస్తామని అన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్‌కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు. ఈ చర్చ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టిజిఐఐసి ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, సిఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శషాంక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



సోమవారం సాయంత్రం సచివాలయంలో గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి అధికారులతో మాట్లాడుతున్న సిఎం రేవంత్

# కొత్వాల్‌గా బాధ్యతలు చేబట్టిన సివి ఆనంద్



నగర కమిషనర్‌గా బాధ్యతలు చేబట్టిన సివి ఆనంద్

**ప్రశాంతంగా గణేశ వేడుకలు, మిలాద్-ఉన్-నబీకి చర్యలు**

**ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ పౌరులకే.. నేరగాళ్లకు స్ట్రాంగ్ పోలీసింగ్: కమిషనర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** నగర నూతన పోలీసు కమిషనర్‌గా నియ మితులైన సివి ఆనంద్ సోమవారం బాధ్యతలు చేబట్టారు. సిటీ కొత్వాల్‌గా ఆయన బాధ్యతలు చేబట్టడం ఇది రెండోసారి. 2021 డిసెంబర్‌లో మొదటిసారి బాధ్యతలుగా చేబట్టగా గత యేడాది అక్టోబర్ వరకు ఆయన ఆ పదవిలో పనిచేసి, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదలీ అయ్యారు. తిరిగి 11 నెలల అనంతరం ఆనంద్ మరోమారు ఏకంగా డిజిహోదాలో కమిషనర్‌గా బాధ్యతలు చేబట్టారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఉన్న అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రంసింగ్‌మాన్ నుంచి ఆనంద్ బాధ్యతలు తీసు కున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కొత్వాల్‌గా నియమించిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలు మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. జంటనగరాల్లో శాంతిభద్రతలు భేషు గ్గానే ఉన్నాయని, దీనిని ఇలాగే కొనసాగించడం తన మొద టి ప్రాధాన్యత ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న గణేశ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడడం తనముందున్న కర్తవ్యమని ఆయన తెలిపారు. ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. సిటీ పోలీసు విభాగంలోని అందరి సహకారంతో ఈ రెండు వేడుకలను సాఫీగా సాగేలా చూస్తామని ఆయన చెప్పారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పోలీసు శాఖలో భాగమని అయితే ఇది సాధారణ పౌరులకేనని నేరస్తుల విషయంలో స్ట్రాంగ్ పోలీసింగ్ ఉంటుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. నేరగాళ్ల విషయంలో పోలీసులు కఠినంగానే ఉంటారని ఈ విష యంలో మరోమాట లేదని ఆయన స్పష్టంచేశారు. జంటనగరాల్లో ట్రాఫిక్ విభాగం పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని కొత్వాల్ ఆనంద్ అన్నారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేస్తామని ఆయన వెల్లడించారు. జంటనగరాల్లో డ్రంకన్‌డ్రైవ్ మొదలైనపుడు తాను ఇక్కడ ట్రాఫిక్ చీఫ్‌గా పనిచేసినట్లు ఆయన తెలిపారు. మద్యం తాగి పట్టుబడిన వారు ఎంతటివారైనా వదిలేదిలేదని, ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# ఉద్యోగులకు 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

## ప్రభుత్వం ముందు 39 డిమాండ్లు ఉంచిన జెఎసి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** వేతన సంఘం నివేదికను వెల్లడించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు 51 శాతం చొప్పున ఫిట్‌మెంట్‌ను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. అంతేకాకుండా ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ)ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. వీటితో కలిపి మొత్తం 39 అంశాలకు సంబంధించిన డిమాండ్లను ప్రభుత్వం ముందుంచాయి. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ ఉద్యోగ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ (టిజిఈజేఏసీ) చైర్మన్ మారం జగదీశ్వర్, కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, తెలంగాణ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సైదులతో కూడిన ప్రతినిధి బృందం కలిసి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను గూర్చి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. పెండింగ్‌లో ఉన్న డిఎ, ఫిట్‌మెంట్, వేతన సవరణ నివేదిక, ఉద్యోగులకు హెల్త్ కార్డుల మంజూరు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఈ-కుబేర్ విధానం రద్దు, ఎన్నికల సమయంలో బదిలీ చేసిన ఉద్యోగును మళ్లీ వారి వారి పాత స్టేషన్లకు పంపించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, జిఒ 317కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను పునరుద్ధరించాలని కోరింది. ఈ నేపథ్యంలో 39 డిమాండ్ల తోకూడిన వినతిపత్రం సమర్పిస్తూ వాటి పరిష్కారిని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# ఇడబ్ల్యుఎస్ లేకుండా మెడికల్ అడ్మిషన్లు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** ఎంబిబిఎస్, బిడిఎస్, పిజీ కోర్సుల్లో ఈడబ్లుఎస్ రిజర్వేషన్ల కల్పనకు మార్గదర్శకాలు రూపొందించక పోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మార్గదర్శకాలపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్, పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల కల్పనకు మార్గదర్శకాలు జారీ చేయాలంటూ జనవరి 1న కాళోజీ నారాయణరావు మెడికల్ సైన్స్ యూనివర్సిటీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాసినా స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ బిజెపికి చెందిన కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు కల్పించామంటూ ఆగస్టు 28న తాను వినతి పత్రం ఇచ్చినా పట్టించుకోలేదని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట

**కులగణన కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**రాహుల్ దిశానిర్దేశంతో రాష్ట్రప్రభుత్వం సన్నద్ధం**

**బిసి కమిసన్ చైర్మన్ నిరంజన్ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** సామాజిక న్యాయానికి కాంగ్రెస్‌పార్టీ పెద్దపీట వేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్‌తో పాటు పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వి. హనుమంతరావు, రైతు సంక్షేమ చైర్మన్ కోదండరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కులగణన కాంగ్రెస్‌పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అందుకే రాహుల్ గాంధీ దిశానిర్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కులగణన సన్నాహాలు చేపడుతున్నారని అన్నారు. ఇప్పటికే భావి ప్రధాని రాహల్‌గాంధీ కులగణ ఎందుకు చేయాలో తెలిపారని రాజకీయ ఆర్థిక సామాజిక అభివృద్ధికి ఇది దోహదపడేలా కార్యచరణ తీసుకోవాలని సూచించారని తెలిపారు. నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్‌లో పనిచేసి బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్ పనిచేసి ఇంతటి ఉన్నత స్థానం సంపాదించారని అటువంటి వ్యక్తి ఆధ్వర్యంలో రేపు బిసి గణన చేయబోతున్నారని ఆయన అన్నారు. జాతీయ స్థాయిలో కులగణనకు సోనియాగాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఒప్పుకున్నారని తెలిపారు. రాహుల్‌గాంధీ చట్టసభల వేదికగా కులగణన ప్రస్తావించారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గుర్తుచేసుకొన్నారు. కాంగ్రెస్ బిసిలకు సముచిత స్థానం ఇస్తున్నదని ఆయన తెలిపారు. ఒబిసిలకు పెద్దపీటను వేసింది కాంగ్రెసే అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పిసిసి అధ్యక్షపదవిని బిసిలకు ఇచ్చింది కాంగ్రెస్ అని ఆయన అన్నారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ బిసిలకు వెన్నుదన్నుగా ఉంటుంది అని అన్నారు. బిసిలు సంఘటితమై రాహుల్‌గాంధీకి అండగా ఉండాలని నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు.

# అటవీ శాఖలో డిప్యూటేషన్ల వివాదం

## ఐదేళ్లుగా ఒకే స్థానంలో ఓ అధికారి

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** అటవీ శాఖలో డిప్యుటేషన్ల అంశం వివాదాస్పదంగా మారుతోంది. అటవీ శాఖలోని ఓ మహిళా డిప్యూటీ రేంజ్ అధికారి ఐదేళ్ల దాటినా హెఎండిఎలో డిప్యుటేషన్‌పై కొనసాగుతుం డటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి ఎక్స్‌టెన్షన్ ఆర్డర్ లేకుండానే ఆమె హెచ్ఎండిఏలో కొనసాగుతున్నట్లు తెలిసి వెంటనే వెనక్కి రప్పించాలంటూ అటవీ శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయినప్పటికీ ఈ ఆదేశాలపై అటవీ శాఖ పిసిసిఎఫ్ స్పందించడం లేదన్న చర్చ జరుగుతోంది. అటవీ శాఖలోని పలువురు అధికారులు హెచ్ఎండిఎలోని అర్బన్ ఫారెస్ట్రీ విభాగంలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. ముందుగా ఈ డిప్యుటేషన్ కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుంది. ఆ తరువాత ఆ ఉద్యోగిని అక్కడే కొనసాగించాలంటే ప్రతీ ఏడానికి ఒకసారి ఎక్స్‌టెన్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం అటవీ శాఖకు చెందిన ఓ అధికారి హెచ్ఎండిఏలో అదనపు డైరెక్టర్ హోదాలో ఉన్నారు.

సెప్టెంబర్ 19వ తేదీతో ఆయన డిప్యుటేషన్ పూర్తవుతుంది. ఈ విషయంలోనూ అటవీ శాఖలో తాజాగా వివాదం తలెత్తింది. సంస్థ అవసరాల దృష్ట్యా ఆయనను కొనసాగించాలని హెచ్ఎండిఎ నుంచి అటవీ శాఖ పిసిసిఎఫ్‌కు ప్రతిపాదన వచ్చినట్లు తెలిసింది. అయితే, అటవీ శాఖకు ఆ అధికారి అవసరం ఉందంటూ డిప్యుటేషన్ పొడిగింపునకు పీసీసీఎఫ్ నిరాకరించినట్లు సమాచారం. మరో ఇద్దరు డిప్యూటి రేంజ్ అధికారుల డిప్యుటేషన్ హెచ్ఎండిఎలో మూడేళ్ల దాటింది. వారిని సైతం మాతృశాఖకు రప్పించాలని మంత్రి స్పష్టం చేసినప్పటికీ ఎలాంటి సమాధానం రాలేదని సమాచారం. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఏటా భారీ సంఖ్యలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపడుతోంది. వన మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరం 20 కోట్లకు పైగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఇందులో ఒక్క హెచ్ఎండిఏలోనిఅ అర్బన్ ఫారెస్ట్రీకి డిప్యూ టేషన్‌లో వెళ్లిన అధికారులు అక్కడే ఏళ్లకు ఏళ్లు ఉండేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ అంశం వివాదాలకు తావిస్తోంది.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం-6
(ప్రాథమిక ప్రకటన)
(తెలంగాణ సవరణ చట్టము 2016లోని చాప్టర్ III ఎ లోని 10 ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 06/2024 తేది: 04.09.2024
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.ఊ/4250/2023 తేది: 04.09.2024
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.సి/33/1/2024 తేది: 12.08.2024

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం, టంగుటూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.5.04 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం JCRDLIS-PHASE-II 1R OF D13 OF CRMC RIGHT MAIN CANAL PROJECT నిర్మాణములో దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.63, ఇరిగేషన్ శాఖ తేది: 29-07-2017 ద్వారా ప్రయోజనార్థం JCRDLIS-PHASE-II 1R OF D13 OF CRMC RIGHT MAIN CANAL PROJECT కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన ప్రయోజనార్థం JCRDLIS-PHASE-II 1R OF D13 OF CRMC RIGHT MAIN CANAL PROJECT నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం, టంగుటూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.5.04 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూలు

గ్రామము: టంగుటూర్ మండలము: ఆలేరు జిల్లా: యాదాద్రి భువనగిరి

| సర్వే నెం. విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ/ఇనాం) | పట్టాదారుని పేరు తండ్రి/భర్త పేరు | అనుభవదారుని పేరు తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్ల రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 435/ 0.38 | ఖుష్కిపట్టా | మరిపడగ వివేకనందరెడ్డి తండ్రి చెన్న క్రిష్ణా రెడ్డి | మరిపడగ వివేకనందరెడ్డి తండ్రి చెన్న క్రిష్ణా రెడ్డి | 0.20 | - |
| | | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | 0.18 | - |
| 438/ 0.02 1/4 | ఖుష్కిపట్టా | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | 0.02 1/4 | - |
| 434/ 0.26 1/2 | ఖుష్కిపట్టా | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | 0.10 | - |
| | | కటాక్ష లక్ష్మీ గణపతి ప్రైవేట్ లిమిటెడ్ | కటాక్ష లక్ష్మీ గణపతి ప్రైవేట్ లిమిటెడ్ | 0.16 1/2 | |
| 433/ 1.29 1/2 | ఖుష్కిపట్టా | దొంతి ఎల్లమ్మ భర్త అంజయ్య | దొంతి ఎల్లమ్మ భర్త అంజయ్య | 0.24 | - |
| | | బొప్పిడి అయిలయ్య తండ్రి అయిలయ్య | బొప్పిడి అయిలయ్య తండ్రి అయిలయ్య | 0.05 | - |
| | | తునికి ఇస్తారి తండ్రి నర్సయ్య | తునికి ఇస్తారి తండ్రి నర్సయ్య | 0.18 | - |
| | | దంతాలపల్లి శివారెడ్డి తండ్రి జంగారెడ్డి | దంతాలపల్లి శివారెడ్డి తండ్రి జంగారెడ్డి | 0.22 1/2 | - |
| | | తోటకూరి మల్లయ్య తండ్రి అయిలయ్య | తోటకూరి మల్లయ్య తండ్రి అయిలయ్య | | - |
| 431/ 1.01 1/2 | ఖుష్కిపట్టా | డి. రవణ బ్రహ్మారెడ్డి తండ్రి శివారెడ్డి | డి. రవణ బ్రహ్మారెడ్డి తండ్రి శివారెడ్డి | 0.06 1/2 | - |
| | | బొప్పిడి పుష్పకళ భర్త సోమ రాజు బొప్పిడి అయిలయ్య తండ్రి అయిలయ్య బొప్పిడి పద్మ భర్త కుమారస్వామి | బొప్పిడి పుష్పకళ భర్త సోమ రాజు బొప్పిడి అయిలయ్య తండ్రి అయిలయ్య బొప్పిడి పద్మ భర్త కుమారస్వామి | 0.35 | - |
| 426 0.26 1/4 | ఖుష్కిపట్టా | గాదెపల్లి వెంకట రమణారెడ్డి తండ్రి రామక్రిష్ణారెడ్డి | గాదెపల్లి వెంకట రమణారెడ్డి తండ్రి రామక్రిష్ణారెడ్డి | 0.26 1/4 | - |
| | | | మొత్తం: | 5.04 | |

భూసేకరణ పునరావాసం మరియు పునఃస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునఃస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషన్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.RO.NO: 237/LA/PP/Advt/Pub/2024-25



THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
Regd. Office: Kothagudem-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E1224O0181- Hiring of one No. of not less than 500TPH capacity Mobile/SEMI-Mobile Crushers for crushing total quantity of 45LT of coal to (-)100mm size at JVR OCP, for a period of 3 years - 20-09-2024 -17:00 Hrs. |
| E1724O0178 - Procurement of EPSON Ink Bottles on Rate Contract for a period of 2 years -21-09-2024 - 17:00 Hrs. |
| E0524O0179 - Procurement of Non-ferric Alum on Rate contract basis for a period of two years for MNG, BHPL and SRP Area - 21-09-2024 -17:00 Hrs. |
| E1024O0171 - Procurement of NFLP HT DOL Starters & NFLP Control Panels - 23-09-2024 -17:00Hrs. |
| E1524O0173 - Procurement of 125HP Centrifugal Pumps for various areas of SCCL - 24-09-2024 -17:00 Hrs. |
| E0724O0174 - Procurement of DCP Type (6 Kg) and water mist (9 Ltrs) Fire Extinguishers to S.C Educational Institutes and STPP Area - 24-09-2024 -17:00 Hrs. GM (MP) |
| NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time. |
| RG.I/CVL/ET-94(59)/2024-25, Dt. 26-08-2024 - Laying of CC roads at Medipalli and Malkapur villages under Community Resource Augmentation plan at RG.I Area, Godavarikhani. Rs. 29,49,116/- -18.09.2024 - 04.00 P.M. |
| RG.I/CVL/ET-95(60)/2024-25, Dt. 26-08-2024 - Laying of CC roads at Old Ramagundam and Pamulapeta Villages under Community Resource Augmentation plan at RG.I Area, Godavarikhani. Rs. 29,49,116/- -18.09.2024 - 04.00 P.M. |
| RG.I/CVL/ET-96(61)/2024-25, Dt. 26-08-2024- Maintenance of filter beds at GDK.1 Incline For two years period i.e. 2025-26 & 2026-27 at RG-I Area, Godavarikhani. Rs. 48,23,073/- -18.09.2024 - 04.00 P.M. GM RG-1 |
| MMR/CVL/E-RKP/T-40/2024-25 - Comprehensive repairs like replacement of damaged old AC sheets with pre-painted Galvalume sheets, providing chain link mesh fencing, colouring works and other misc. works to Telangana Social Welfare Residential School/Junior College (TGSWRS/JC) for GIRLS at Ramakrishnapur, MM Area "(Invited under ermarked work-Contractors belongs to SC Community only are eligible"). Rs. 26,89,778/- -17.09.2024 - 04.30 P.M. GM MMR |
| PR/2024-25/ADVT/MP/RG1/MMR/36 |
| DIPR.No. 3916-PP/CL/Advt/1/2024-25. Dt: 09.09.2024 |

అసంభవమైన గొప్ప వాగ్దానం కంటే
చిన్న చిన్న మంచి పనులు మెరుగైనవి.

-మెకాలే

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం

వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతివైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సిందే మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. దీనికి ప్రతీకగా ప్రకృతి రెట్టింపు స్థాయిలో విరుచుకుపడుతున్నది. తాజాగా గత శనివారం తెలంగాణలోని ములుగుజిల్లా తాడ్వయి, పసర అటవీ ప్రాంతంలో ప్రకృతి సృష్టించిన బీభత్సానికి కారణాలు ఏమిటో ఇప్పటికీ అంతుబట్టడంలేదు. ఆగస్టు 31న సాయంత్రం ఆరు, ఏడు గంటల ప్రాంతంలో అత్యంత బలమైన గాలులతో కుండపోత వర్షం కురిసింది. మూడు కిలోమీటర్ల పొడవున అర కిలోమీటర్ వెడల్పుతో వీచిన ఈదురు గాలులతో దాదాపు రెండువందల హెక్టార్లలో ఉన్న యాభైవేలకుపైగా చిన్నాపెద్ద భారీ వృక్షాలు సైతం కూకటివేళ్లతో కూలిపోయాయి. ఎందుకు జరిగాయి? కారణాలు ఏమిటి? తదితర అంశాలపై అటవీశాఖ అధికారులు, ఇటు వాతావరణశాఖ అధికారులు చేస్తున్న అధ్యయనాలు ఇంకా ఒకకొలిక్కి రాలేదని చెప్పొచ్చు. ఇక కుంభవృష్టి వర్షాల గురించి చెప్పక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి చేస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. లక్షలాది ఎకరాల్లోని పంట గంగపాలైంది. లక్షల సంఖ్యలో ఇళ్లల్లోకి నీరు రావడంతో కట్టుబట్టలతో మిగిలిపోయి సహాయం కోసం ఎదురుచూసే అన్నార్తుల ఆవేదనలకు అంతే లేకుండాపోతున్నది. వీటన్నింటికి కారణం ప్రకృతిని కాపాడులేకపోవడమనేది పర్యావరణ ప్రేమికుల వాదన. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతోంది. ఐక్యరాజ్యసమితి నివేదికప్రకారం మరో పదేళ్లలోఇండియా జనాభా 145కోట్ల చేరుకుంటుందని, అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ముఖ్యంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకు దాదాపు మూడు వందల ముప్ఫైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.


బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకం నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్నపొగ అన్నీకలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహాఅనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఎప్పటినుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి కూడా తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. ఉభయ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా యాభై సెంటీమీటర్లకుపైగా వర్షం కొన్ని గంటల్లో కురిసిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి వర్షాల కారణంగా వరదలుకూడా పెద్దఎత్తునే సంభవిస్తున్నాయి. వరదలు, తుఫాన్లతోపాటు భూకంపం లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. యేటా ప్రపంచవ్యాప్తంగా మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటి కారణంగా లక్షలాది మంది ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. దీనికితోడు భారత్‌లో నగరాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. దేశంలోని అనేక నగరాల్లో ఈ వరదలతో వర్షాలతో రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రకృతి బీభత్సాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

జ్ఞానం మేధావిని వినయవంతునిగా చేస్తే సామాన్యుని ఆశ్చర్యపరుస్తుంది. అవివేకుడ్ని గర్వితుణ్ని చేస్తుంది.



స్వామి వివేకానంద

డబ్బు తప్ప మరేమీ లేనివాడే ప్రపంచంలో అందరికంటే నిరుపేద.



గోల్డ్‌స్మిత్

# ఫలితం లేని పోరాటం ఎందుకు?

**ట్రైబల్ హక్కుల కోసం పోరాడుతున్న యాక్టివిస్టు కూడా ఘర్షణలలో ప్రాణాలు కోల్పోతుం డటంతో సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి సమస్య పరిష్కారంలో 'యాక్టివిస్ట్స్ ప్రాణాలు కోల్పోతున్నారు మేము సహించం' అనికూడా హెచ్చరిస్తున్నారు. మావోయిస్టులు కూడా ఒక విషయాన్ని గుర్తించి వారి పోరాటాలు వృధా అవుతున్నాయని, వారనుకున్న లక్ష్యం నెరవేరటంలేదని తెలుసుకొని ఈ ఫలితంలేని పోరాటాన్ని ఆపుటే శ్రేయస్కరం! తుపాకి గొట్టం ద్వారా సామాజిక మార్పురావటం దాదాపుఅసాధ్యం అని ఇప్పటికైనా వారికి అర్థం అయ్యేవుంటుంది! అమాయకులు ముఖ్యంగా అడవుల్లో నివసించేవారు, పోలీసులకు మావోయిస్టులకు మధ్యజరిగే యుద్ధంలో అనవసరంగా బలవుతున్నారు. కాలానికి ఎదురీదటం అనవసరం! కళ్ల ముందు ఆవిష్కరించబడుతున్న మార్పులను, నిజాలను మావోయిస్టులు చూడక తప్పదు! ఈ సమస్యకు పరిష్కారం వారే!.**



రావులపాటి సీతారాంరావు

మావోయిస్టుల సమస్య యీ నాటిది కాదు! ఇవ్వాల ప్రభుత్వాలు అనుకుంటే అంతరించి పోవడానికి! ఒకప్పుడు- వారు నక్సలైట్ల పేరుతో పిలవబడుతున్నప్పుడు పల్లె సీమలలో, అడవి ప్రాంతాలలో, కోయ, ట్రైబల్ ఏరియాలలో ముఖ్యంగా దట్టంగా విస్తరించిన కొండల్లో, కోనల్లో 'అన్నలు'గా పిలవబడుతూ – పల్లె జనానికి భూస్వాముల, దొరల బారి నుండి కాపాడేవారిగా వుండేవారు. అందువల్లే వారి మధ్యవున్నా, నక్సలైట్ల ఆనుపానులు ఆ ప్రాంతం వారు పోలీసులకు యివ్వకపోయేవారు! కానీ ఇప్పటి పరిస్థితులు వేరు! కాలగమనంలో మావోయిస్టులుగా పిలవబడే వారి ప్రాభవం తగ్గిపోయింది! తగ్గటానికి కారణాలు కూడా వున్నాయి! నక్సలైట్లలో సిద్ధాంత దృక్పథంతో చేరే వారి సంఖ్య తగ్గిపోయింది. నిరుద్యోగ సమస్యకు కారణం ప్రభుత్వాలే అన్న ప్రచారంతో అప్పట్లో నక్సలైట్లు తేలిగ్గా విద్యావంతులను ముఖ్యంగా విద్యార్థులను బాగా ఆకర్షించే వారు. హీరోయిజం వున్నవారిగా లెఫ్టిస్టు భావాలు కలిగిన వారందరూ, వారిని నమ్మేవారు. పేదల కోసం జీవితాలు ధారపోస్తున్న త్యాగధనులుగా వారిని చాలామంది కొలిచే వారు. ఇప్పుడు వారి ఆకర్షణ బదులు విద్యాధికులకు ముఖ్యంగా అమెరికా ఆకర్షణ ఎక్కువయింది. అక్కడ సంపాదించుకున్న ఉద్యోగాలతో ఇక్కడి తల్లిదండ్రులు – పేదవారైన వారు పల్లెల్లో వుండేవారు. కలో–గంజో అనుకొని జీవనం సాగించటానికి బదులు – వారి పిల్లలు పంపుతున్న డబ్బులతో సుఖజీవనం ఎక్కువమంది సాగించటంతో అన్నలపై మోజు పోయింది! పోలీసులు కూడా వారి పంథా మార్చుకొని ఎన్‌కౌంటర్‌ను తక్కువగా తలపెడ్తూ వారికి అనేక జీవన విధానాలు చూపించి జనజీవన స్రవంతిలో కలపటానికి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తుపాకి ద్వారా సమాజంలో సమానత్వం తెద్దామనుకొని ఉద్యమాలు, గెరిల్లా యుద్ధాలు తలపెట్టిన మావోయిస్టులకు ఎదురుదెబ్బలు ఎదురయ్యాయి! కొన్నాళ్లు అడవుల్లో గడిపి ఇక్కడ జనజీవన స్రవంతిలో కలవటానికే ఎక్కువమంది అన్నలుమొగ్గు చూపసాగారు. దానితో కొన్ని సంవత్సరాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో మావోయిస్టుల ప్రభావం తగ్గసాగింది! అంతేగాదు ఆ ప్రదేశంలో దాదాపు 159 మావోయిస్టులు, సెక్యూరిటీ బలగాలు తలపెట్టిన యాంటీ నక్సలైట్ల ఆపరేషన్లలో 2023 సంవత్సరంలోనే ప్రాణాలు కోల్పోవటం వారి ఉద్యమానికి కోలుకోలేని దెబ్బగా మారింది! లెఫ్ట్‌వింగ్ ఎక్స్‌ట్రీమిస్ట్ మూవ్‌మెంటుకు ఇదిపెద్ద 'సెట్‌బాక్' గానే భావించక తప్పదు. అయితే 2021, 2023 ఏప్రిల్ మాసాలలో పారామిలటరీ, పోలీసు బలగాలు మావోయిస్టుల 'యాంబుష్'ల్లో చాలామందిని కోల్పోయిన మాటవాస్తవం! అటు తర్వాత బలమైన వ్యూహాలతో మిలిటెంట్స్‌ను దారికి తెచ్చుకొని వారి సహకారంతో దెబ్బ మీద దెబ్బ మావోయిస్టుల మీదపోలీసు బలగాలు కొట్టడంతో పోలీసులది – అంటే ప్రభుత్వానిది పైచేయి అయింది. ఒక్క దక్షిణ ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోనే మావోయిస్టులకు గణనీయమైన బలం వుంది. జార్ఖండ్,




బీహార్, ఒరిస్సా, మహారాష్ట్రలో మావోయిస్టులు యింకా ఉనికిని కాపాడుకుంటూనే వున్నారు. మావోయిస్టుల బేస్‌ను బలహీనపర్చటంలో ఇంటలిజెన్స్ విభాగాలు బాగా పని చేస్తున్న దాఖలాలు కనపడుతున్నాయి. మిలిటెంట్ల మధ్య చొచ్చుకొనిపోయి అత్యంత కీలకమైన మావోయిస్టుల సమాచారం సంపాదించటం వల్లనే ఈ విజయాలు పోలీసులు సాధించగలిగారు! అడవి ప్రాంతాలలో వుండే ట్రైబల్స్‌కు సరియైన రీతిలో ప్రభుత్వ సహాయం అందటం లేదన్నది ఎంతోకాలం నుంచి ప్రచారంలో వున్నమాట! కానీ ఇప్పుడు కొంతవరకు వారి విషయాలల్లో ప్రభుత్వాలు శ్రద్ధ వహిస్తూనే వున్నాయి. ముఖ్యంగా వారికి విద్య, వైద్యం, ఆహారం సమకూర్చటంలో కొంత సమర్థనీయంగానే ప్రభుత్వాలు పని చేస్తున్నాయి! అయినప్పటికిని కొన్ని వెసులుబాట్లు కల్పించటం లేదు అని ట్రైబల్ ఏరియాల్లోని ప్రజలు భావిస్తున్నారు. వారి నివాస ప్రాంతాలకు వెళ్లటానికి ప్రభుత్వ సంస్థలు వెనుకాడటానికి కారణం, మావోయిస్టుల దాడులే కాకుండా, సరియైన రహదార్లు, రవాణా సౌకర్యాలు లేకపోవటం వల్ల ట్రైబల్స్‌కు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయాలు అందటం లేదని అధికారులు అంటున్నారు! ఆ మధ్య ప్రభుత్వాధికారులతో పాటు పోలీసు బలగాలను కూడా తోడుగా పంపిన సంఘటనలు వున్నాయి. కానీ పోలీసులు ఉద్యోగస్తుల వెంబడి వుండటంతో ట్రైబల్స్ ఆ సహాయాలు అందుకోవటానికి వెనుకాడారు. అదీగాకుండా, మావోయిస్టులు, ఎవరైతే ఇలాంటి సహాయాలను కోరుతున్నారో వారిపై పగబట్టి హతమార్చటంతో ట్రైబల్స్ భయపడుతున్నారు. రోడ్లు వేసే విషయంలో కూడా మావోయిస్టులు కాంట్రాక్టర్లను బెదిరించి, అడ్డగించి నిర్మాణ పనులుజరుగకుండా చేసిన ఘటనలున్నాయి. అయితే ప్రస్తుతం పరిస్థితులు క్రమేపీ మారుతున్నాయి. నిత్యం మావోయిస్టుల వల్ల వారి ప్రాంతాలలో సంఘర్షణలు జరుగుతుండటం – ఆ ఏరియా వారు ఇష్టపడటం లేదు. రావలసిన బెనిఫిట్స్ కూడా రాకుండాపోతున్నాయని మావోయిస్టుల మీద కినుక వహిస్తున్నారని గూడా తెలుస్తున్నది. ఈ ఘర్షణల్లో ట్రైబల్ ప్రాంతవాసులే ప్రాణాలు పోగొట్టుకోవటం కూడా పల్లెల్లోని వారికి నచ్చటం లేదు. ఒక విధంగా అన్నలే దీనికి కారణం అన్న భావన కూడా క్రమేపీ పెరుగుతున్నది. ప్రభుత్వ బలగాలు, మావోయిస్టుల మధ్యవారి పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అవటంతో వారు మావోయిస్టులకు దూరమవుతున్నారు. వారిలో కూడా విద్యావంతులు పెరుగుతుండటంతో ఈ సుదీర్ఘ పోరాటాలు అనవసరం అని వారి ద్వారా పరిస్థితులు అర్థం చేసుకొని మార్పువైపు చూస్తున్నారు! మావోయిస్టు కేడర్లలో ఎక్కువమంది ట్రైబల్ యువకులే చనిపోవటంవారు భరించలేకపోతున్నారు! ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం తలపెట్టిన 'ఆపరేషన్ ప్రహర్' వల్ల ఎక్కువమంది మావోయిస్టులు చనిపోవటం, సరెండర్ కావటం జరిగింది! అయితే ట్రైబల్ హక్కుల కోసం పోరాడుతున్న యాక్టివిస్టు కూడా ఘర్షణలలో ప్రాణాలు కోల్పోతుండటంతో సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి సమస్య పరిష్కారంలో 'యాక్టివిస్ట్స్ ప్రాణాలు కోల్పోతున్నారు మేము సహించం' అనికూడా హెచ్చరిస్తున్నారు. మావోయిస్టులుకూడా ఒక విషయాన్ని గుర్తించి వారి పోరాటాలు వృధా అవుతున్నాయని, వారనుకున్న లక్ష్యం నెరవేరటంలేదని తెలుసుకొని ఈ ఫలితంలేని పోరాటాన్ని ఆపుటే శ్రేయస్కరం! తుపాకి గొట్టం ద్వారా సామాజిక మార్పురావటం దాదాపుఅసాధ్యం అని ఇప్పటికైనా వారికి అర్థం అయ్యేవుంటుంది! అమాయకులు ముఖ్యంగా అడవుల్లో నివసించేవారు, పోలీసులకు మావోయిస్టులకు మధ్యజరిగే యుద్ధంలో అనవసరంగా బలవుతున్నారు. కాలానికి ఎదురీదటం అనవసరం! కళ్ల ముందు ఆవిష్కరించబడుతున్న మార్పులను, నిజాలను మావోయిస్టులు చూడక తప్పదు! ఈసమస్యకు పరిష్కారం వారే!. ●

# ప్రశ్నార్థకమవుతున్న పార్టీల ఉనికి!

జోస్యుల వేణుగోపాల్

ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించబడని పార్టీల ఉనికి కొన్ని సందర్భాల్లో ప్రశ్నార్థకమవుతుంది. మన దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించినంతకాలం వారి పరిపాలనా పైశాచికత్వాన్ని భరించలేని భారతదేశ ప్రజల్లో ఎక్కువశాతం నాడు నిస్వార్థంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులతో కూడిన జాతీయ కాంగ్రెస్‌పై అభిమానాన్ని నరనరాన నింపుకుని ఆ పార్టీ అంటేనే ఒక వైబ్రేషన్‌గా పార్టీని అభిమానించే ప్రజలు నేటికీ చాలామంది ఉన్నారు. నాడు ఎప్పుడూనిస్వార్థంగా ప్రజాసమస్యలపైన పోరాటాలు చేసేకమ్యూనిస్టు పార్టీ, ఇంకా కొన్ని చిన్న పార్టీలు ఉన్నా, కాంగ్రెస్ ప్రాభవం ఎక్కువగా ఉండేది. పాలనాపరంగా కొన్ని అసంబద్ధ నిర్ణయాలు చోటుచేసుకున్నా దేశ సార్వభౌమాధికారం పట్ల రాజీ లేకుండా పనిచేయడం వల్ల ఇందిరాగాంధీ గారి కాలం వరకు ప్రజల్లో ఆ పార్టీపై అభిమానం తగ్గలేదు. తర్వాత తరంలో అన్ని పార్టీల్లో కొత్త నాయకత్వం వచ్చి ఆలోచనల్లో మార్పు కారణంగా ఏకాభిప్రాయం కుదరక అధికార కుమ్ములాటలో అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో నాయకులే కొత్త పార్టీల పేరుతో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అధికారంలోకి రావడం జరిగింది. తర్వాత అధికార జనతా పార్టీలో భాగమైన బి.జె.పి. జాతీయ పార్టీగా కొంతకాలానికి అధికారంలోకి వచ్చింది. కాలక్రమేణా జాతీయ భావం కొరవడిన కారణంగా జాతీయ పార్టీలు తమతానులో ముక్కలైన ప్రాంతీయ పార్టీలతో తామే అధికారం కోసం పోరాడాల్సి వస్తోంది. ఇక రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ రాజకీయంతో తామే అధికారంలో ఉండాలనే కాన్సెప్ట్‌తో ప్రజలతో పనిలేకుండా కార్పోరేట్ సంస్థల్లోని ఉత్పత్తుల్లా ప్రభుత్వాలను ప్రమోట్ చేసుకుంటూ, ఎదుటి పార్టీవాళ్ళ ఉనికిని ఊడలతో సహా పెకలించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు చేసే మేలు తగ్గడంతో ప్రజల మనసుల్లో పార్టీలకు సుస్థిర స్థానంలేక 'ఎప్పటికెయ్యది ప్రస్తుతమో' అన్నట్లుగా గెలిపిస్తున్నారు. జాతీయస్థాయిలోనే ఫిరాయింపులను ప్రోత్సహించి వాటికి సరికొత్త భాష్యం చెప్పి ప్రభుత్వాలను కూల్చేయడం, ప్రశ్నించే వారి పెదవులను పదవులతో నొక్కేయడం, లేదా జైల్లో కుక్కేయడం లాంటి




పనులతో రాష్ట్రంలోనో, దేశంలోనో తామునాయకత్వం వహించకపోతే ప్రజలకు భవిష్యత్తే ఉండదనే భ్రమల్లో ఉంచాలనుకోవడంతో తాత్కాలికంగా గెలిచినా, ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా ఏ పార్టీ నిలిచి ఉండడం లేదు. అనేక రాష్ట్రాల్లో అధికారమే పరమావధిగా పార్టీపరంగా శత్రువర్గంతో కూడా జతకట్టే జాతీయ పార్టీలు పైకి తిట్టుకుంటూ లోపల అధికారాన్ని పంచుకునే ప్రాంతీయ పార్టీలు, ప్రజా సమస్యలను సాంతం మరచిపోయి ఉచితాలఎరలో జనాన్ని ఉతికి ఆరేసి, ఎలక్షన్ల సమయంలో అంతకుమించి అంటూ ఆఫర్లు ప్రకటిస్తూ, ప్రతి నియోజకవర్గంలో నాయకులు కాకుండా పార్టీ వ్యూహకర్తలను మోహరిస్తూ, విజయంకోసం తపిస్తున్న కారణంగా ప్రజలలో ఏహ్య భావం ఏర్పడి అధికారంలో ఉన్నా, లేకున్నా నాయకులను ప్రజలు పట్టించుకోవడం మానేశారు. ఒకసారి నెత్తినబెట్టుకున్న ప్రజలు మరోసారి అధః పాతాళానికి విసురుతున్నారు. విశాలమైన దేశాన్ని లేదా రాష్ట్రాన్ని పరిపాలించేవారికి విస్తృతమైన ఆలోచనా పరిధి లేకుండా రాచరికపు పోకడలతో వందిమాగధ తనంతో తనచుట్టూ కోటగోడలాంటి కోటరీ నిర్మించుకుని నలుగురు సలహా సూచనదార్లు, నలుగురు కన్సల్టెంట్లు, మరో పది మంది కార్పోరేట్ వ్యాపారస్థుల దన్నుతోపార్టీని నడపాలను కోవడం, పరిపాలనా పరిధిని కుదించి పాత ప్రభుత్వాలపై, వ్యక్తులపై వ్యక్తిగత అసంబద్ధ విమర్శలతో తమ క్రియా శూన్యతను దాటవేస్తూ ఐదేళ్ళు నెట్టేయాలనుకోవడం, మళ్ళీ అధికారం పట్టేయాలనుకోవడంతో తెలివి మీరిన ప్రజలు తమ ఓటుతో లెక్కలు సరిచేసి చుక్కలు చూపిస్తున్నారు. పరిమితంగా ముగ్గురు, నలుగురుచేతుల్లో అధికారం మూట గట్టి అధికారులను, ప్రజా ప్రతినిధులను మూలనబెట్టి, ప్రజల కళ్ళకు పరదాలు అడ్డుపెట్టి, ఉచితాలు మూటగట్టి ఇంటికి పంపినంత మాత్రాన ప్రజల మనసు గెలవలేరనేది అనేక సందర్భాల్లో ఋజువైన సత్యం. అభిమానాన్ని కూడా మనసులో పెట్టుకొని మగ్గిపోవాల్సిన పరిస్థితులు కల్పిస్తున్న నేటి నాయకత్వాల్లో విభిన్న సమాహారమైన అనేక పార్టీ లలో ఇంకా మిగిలి ఉన్న పాతతరం నాయకులు విలువల తో కూడిన రాజకీయానికి ప్రాధాన్యతనిచ్చితద్వారా ప్రజా భిమానం చూరగొనే విధంగా మార్పు తీసుకురావాలి. పార్టీలతో పనిలేకుండా ప్రజలందరినీ తమవారుగా భావించే పాలకులు ఓడినా, గెలిచినా ప్రజల మనసుల్లో నిలిచే ఉంటారనేది మాత్రం సత్యం. ●

# పరిష్కారం లేని సమస్యలుండవు!

రుద్రరాజు

ప్రతి ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్న చిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితుల్లో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సృష్టిలో విచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడడం లేదు. ఓ కష్టం, ఓ నష్టం, ఓ ఆవేదన, ఓ ఆవేశం, ఆక్రోశం, అనిశ్చితి, అభద్రత, ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవన యానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్ని ఎలా తీసుకోవాలనిపిస్తున్నది. చావడానికి ఎంత ధైర్యం కాదు కాదు ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడైపోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు అప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భర్త వేధిస్తున్నాడని తల్లిదండ్రులు మందలించారని ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరు వ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరికొకరు తోడుగా ఉండేవారు.



కానీ ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆ వ్యవస్థ కనుమరుగైపోయింది. క్రమంగా సమస్యలు అధికమవుతున్నాయి. ధైర్యం చెప్పేవారు కరువవడంతో సున్నిత మనస్తత్వం కలిగిన వారు చిన్న ఒత్తిడులకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దాంపత్యంలో అభిప్రాయబేధాలు, గృహహింస, నయంకాని జబ్బులు, అవాంఛిత గర్భం, కుటుంబ యజమాని చనిపోవడం, సంతానం, ప్రేమ వివాహం చేసుకోవడం అనువంశిక జన్యులోపాలు కుటుంబంలో ఎవరి అండదండలు లేకపోవడం ఇలా కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నాయి. ప్రేమించిన వ్యక్తి నిరాకరించారని, ప్రేమించి మోసం చేశారని, వివాహానికి తల్లిదండ్రులు అంగీకరించలేదని ఆత్మహత్యలు చేసుకునే యువత ఎంతోమంది తనకు ఎంతో ప్రేమను పంచిన జన్మనిచ్చిన తల్లిదండ్రులు తోబుట్టువులు, బంధువులు ఎందరో ఉంటారు. వారందర్నీ శోకంలో ముంచి ఆత్మహత్యకు పాల్పడి సాధించేదేముంది. ఇది గ్రహించక ఎందరో బలవంతాన ప్రాణాలు తీసుకుంటున్నారు. కాలక్షేపం కోసం సరదా కోసం ఆడే ఆటలు కూడా ప్రాణాలు తీసేస్తున్నాయి. బ్లూవెల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండేయువత వాటి మాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్ అయ్యామని, మంచి మార్కులు రాలేదని, మంచి ర్యాంక్ రాలేదని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయాఇ అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్నవారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లిదండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లతో పోల్చిపిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98 శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్నవాల్లు లేకపోలేదు. నేటి విద్యావిధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి రుణగ్రస్తతకు గురైనప్పుడు అవి తీర్చలేం అనేభీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేక మంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘాతానికి పాల్పడుతున్నారు. కుటుంబం మొత్తాన్ని అనాధులు చేస్తున్నారు. ప్రతి సమస్యకు కచ్చితంగా పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేకుండా ఏసమస్య ఉండదు అని గమనించాలి. ధైర్యాన్ని కోల్పోకుండా ప్రతి అడుగుని ఒక సవాల్‌గా తీసుకోవాలి. చావు దేనికీ సమాధానం కాదు. ●

# ప్రజావాక్కు



## రైతులపై జరిగిన దమనకాండపై చర్యలేవి?

రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యాలయం, చంద్రబాబు ఇంటి పై వైకాపా నేతల దాడిపై ఎట్టకేలకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. అయితే గత వైకాపా పాలనలో అయిదు సంవత్సరాలపాటు అమరావతి రాజధాని రైతులపై పాలకుల, పోలీసుల దమనకాండ కొనసాగింది. మహిళా రైతులనుపాశవికంగా హింసించారు. వారి కట్టుబట్టలపై సైతం హేళనగా నిత్యం వ్యాఖ్యలుచేశారు. వారిపై జరిగిన దమకాండను అప్పటి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖాశర్మ స్వయంగా వచ్చి చూసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కానీఎటువంటి చర్యలు తీసుకోలేదు. పాలకుల నిరంకుశ, పాశవిక విధానాలతో మనోవేదనకు గురై, రెండువందల మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు. అక్కడ మానవ హక్కులకు, పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పారాలింపిక్స్‌లో కొత్త చరిత్ర

పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్‌లో భారత పారావీరులు కొత్త చరిత్రసృష్టించారు. అంతులేని ఆత్మవిశ్వాసంతో వైకల్యాలను బట్టి సంకల్పబలంతో ఈ విశ్వక్రీడలు చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శనచేశారు. ఏడుస్వర్ణాలు, 9రజతాలు, 13కాంస్యాలతో మొత్తం 29పతకాలు తమ ఖతాలో వేసుకున్నారు. ఏడాదిగా అనారోగ్యంతో బాధపడుతున్నా అవన్నీ తుపాకీ గురితప్పి స్వర్ణంగెలుచుకుంది. వెన్నునొప్పితో బాధపడుతూనే సుమిత్ అంటిల్ జావెలెన్ త్రోలో అగ్రస్థానంలో నిలిచాడు. తెలుగమ్మాయి జీవాంజి దీప్తి కాంస్యం గెలుచుకుంది. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విజయాలు సాధించడం సాధ్యమే.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విలవిల్లాడిన బెజవాడ నగరం

కృష్ణానదికి గతంలో ఎన్నడూ ఇంతటి భారీ స్థాయిలో సంభవించని విధంగా వరదనీరు పోటెత్తడంతో విజయవాడ నగరం ఒక్కసారిగా హృదయ విదారకంగా మారిపోయింది. అసలు ఈఆందోళనకరమైన పరిస్థితి తలెత్తడానికి మానవ తప్పిదంకూడా ఒక కారణమే. ఏదిఏమైనా ఇప్పుడు బెజవాడ వాసులకు కావలసింది ఏసానుభూతో, ఓదార్పోకాదు. వారినిఆపదలో ఆదుకునే ఆపన్నహస్తం కావాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## ప్రతిపక్షాల వైఖరి సరికాదు

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో కనీవినీ ఎరుగని రీతిలో వర్షాలు కురిశాయి. వరదలకు రెండు రాష్ట్రాల ప్రజలు విలవిల్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి నేతలూ రాత్రింబవళ్ల వరద బాధితుల కోసం కష్టపడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వయోభారాన్నికూడా లెక్క చేయకుండా అలుపెరగక పనిచేస్తున్నారు. ఇక్కడ తెలంగాణలో ఖమ్మంలో కూడా రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో సేవలను చేస్తున్నారు. ఇక రెండు రాష్ట్రాల ప్రతిపక్షాలు ప్రభుత్వాలని తీవ్రంగా విమర్శించే పనిలో పడ్డాయి. ఇది ముమ్మాటికి మంచి పద్ధతి కాదు. ఎక్కడ రాజకీయం చేయాలోఎక్కడ కూడదో వారు తెలుసుకోవాలి. వీలైతేప్రజలకూ ప్రభుత్వానికి సహకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద

## క్రీడా ప్రాంగణాలు నిర్మించాలి

ఇటీవల పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళా క్రీడారత్నాలు తెచ్చిన పథకాలు తెలుగు జాతికి గర్వకారణం. ప్రభుత్వం వారిని ఆర్థికంగా, ఉన్నతంగా నజరానాలు ఇవ్వడం భవిష్యత్తులో క్రీడాకారులకు ఒకపిలుపు. అదే మన రాష్ట్రంలో పతకాలు లేకపోయినా ఆస్థాయిలో క్రీడాకారులు పోటీలకు వెళ్లేటట్లు తయారు చేయడం ముఖ్యం. జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులకు సదుపాయాలు, ఉత్తమ శిక్షణ, ఆర్థికప్రోత్సాహం, తగినరీతిలో పెంచితేచాలు. క్రీడా ప్రాంగణాలు ఆటగాళ్లతో అన్నిఅంశాల్లో చూపరులను తిలకించే విధంగా కనిపించాలి. అది అందరి కృషితో సాధ్యం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## విఘ్నేశ్వరుడికే జరిమానాలా?

మనది లౌకికదేశం. రాజ్యం దృష్టిలో అన్ని మతాలుసమానమే అనేభావన మన రాజ్యాంగంలోనే ఉంది. అలాంటిది ఏ మతాల పండుగలకు లేని ఆంక్షలు ఒక్క హిందూమతం పండుగలకే ఎందుకుఈ ప్రభుత్వాలు వర్తింపచేస్తున్నాయి. ఈ ప్రభుత్వాలు మైనారిటీ మతాలకి ఇచ్చే ప్రాధాన్యత ఈ దేశంలో మెజారిటీ వర్గమైన హిందూ మతం ఆచార వ్యవహారాలని ఎందుకు నొక్కిపెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందువులపై వివక్ష చూపుతూ వినాయక చవితి మండపాలకు వినాయక విగ్రహాల ఎత్తును బట్టి, అలాగే మైకు వాడినందుకు రుసుములు వసూలు చేసేప్రకటన జిజియాపన్నును తలపిస్తోంది. వెంటనే మంత్రి గారు ఈ ప్రకటనను ఉపసంహరించుకోవాలి.

-గణేష్, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వైద్యుల నిరసనలతో 23 మంది రోగులు మృతి

## సుప్రీంకు నివేదిక ఇచ్చిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కత్తా, సెప్టెంబరు 9:** ట్రైనీడాక్టర్‌పై హత్యాచారం కేసుకుసంబంధించి సుప్రీం సోమవారం విచారణచేపట్టింది. సిబిఐ దర్యాప్తు నివేదికను అందచేసేందుకు మరో వారం రోజులు గడువు పొడిగించింది. అంటే 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్రవైద్యుల నిరసనలతో ఇప్పటివరకూ 23 మంది ప్రాణాలు కోల్పోయారని బెంగాల్‌ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. సిబిఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ ఫోరెన్సిక్ నివేదిక కోసం నమూనాలను ఢిల్లీ ఎయిమ్స్‌కు పంపాలనుకుంటున్నట్లు చెప్పారు. మావద్ద ఫోరెన్సిక్ నివేదిక ఉందని, ఆ మృతదేహాన్ని ఉదయం 9.30 గంటలకు గుర్తించారని, ఆమెను అర్ధనగ్న స్థితిలో గుర్తించారని, అప్పుడు అక్కడ నమూనాలు సేకరించి బెంగాల్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారని అయితే ఇపుడు ఆ నమూనాలను ఎయిమ్స్‌కు పంపించాలని సిబిఐ నిర్ణయం తీసుకుందని తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ మంగళవారానికి కేసు వాయిదా వేస్తున్నామని, కొత్తగా నివేదిక ఇవ్వాలని సిబిఐని ఆదేశిస్తున్నట్లు సుప్రీం న్యాయమూర్తులు వెల్లడించారు. దర్యాప్తులో ఎలా కొనసాగాలో మేం సిబిఐకి చెప్పదలుచుకోలేదని అన్నారు. బెంగాల్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ ఘటన వెలుగుచూసిన రోజున మధ్యాహ్నం 1.47గంటలకు డెత్ సర్టిఫికేట్ ఇచ్చారని తెలిపారు. తర్వాత 2.55 గంటలకు అసహజమరణంగా కేసు నమోదయిందని చెప్పగా ఆ అసహజ మరణం నివేదికపై స్పష్టత రావాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఆరోజు రికార్డయిన సిసిటివి ఫుటేజిని సిబిఐకి ఇచ్చారా అని రాష్ట్రాన్ని ప్రశ్నించారు. గత విచారణలో వైద్యుల నిరసనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలుచేసింది. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆందోళన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని కోరింది. విధుల్లో చేరిన తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచించింది. ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ధర్మాసనం వైద్యుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారని బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

సుప్రీం ఆదేశాలతో ఆర్జీకర్ ఆసుపత్రివద్ద రక్షణ కల్పిస్తున్న సిఐఎస్‌ఎఫ్‌కు బెంగాల్ ప్రభుత్వం సహకరించడంలేదని కేంద్రం సుప్రీంకోర్టుకు వివరించింది. కనీస సదుపాయాలులేక మహిళా సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపింది. బెంగాల్‌ప్రభుత్వం, సిఐఎస్‌ఎఫ్ వెంటనే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని ఈరోజు రాత్రిలోగా వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. అన్ని సోషల్ మీడియాల్లోను మృతురాలికి సంబంధించిన దృశ్యాలను తక్షణమే తొలగించాలని కోర్టు ఆదేశించింది. అలాగే నిరసన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోపు వైద్యులు విధుల్లో చేరితే వారిపై ఎలాంటిచర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. విధుల్లోకి రాకపోతే వారిపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వెల్లడించింది.



## తెలుగు కేవలం భాషకాదు.. ఒక సంస్కృతి, సంప్రదాయం భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది: రాహుల్

**డల్లాస్, సెప్టెంబరు 9:** భారత దేశంభిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నదని, భాషలు సంప్రదాయాలు పేరుతో ఎవరినీ వేరుచేసి చూడొద్దని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలుగుభాషగురించి ఆయన ప్రత్యేకించి ప్రస్తావించారు. భారత జాతీయ గీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుందని, సమానంగా చూపిస్తుందని, అంతేకానీ ఒక రాష్ట్రం బెస్ట్, మరో రాష్ట్ర సెకండ్ బెస్ట్ అని అందులో ఎక్కడా ఉండదన్నారు. ఈ గీతం మన దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా చెపుతున్నది,. అప్పుడు ఒక రాష్ట్రం కంటే ఇంకోరాష్ట్రం ఎక్కువా కాదు. తక్కువా కాదు. అలాగేభాష సాంప్రదాయాలు కూడా అని తమిళం మాట్లాడేవారు మాకు నచ్చరని, హిందీ మాట్లాడేవారే ఇష్టమనం మనం చెప్పడంసరికాదని రాహుల్ అన్నారు. ఇపుడు తెలుగునే తీసుకోంది.

మనం తెలుగు అని చెపుతున్నపుడు అది కేవలం భాషకాదు. ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, సంస్కృతి. హిందీతోపోలిస్తే తెలుగుభాష అంతముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్రప్రజలకు మీరు చెప్పి నట్లయితే వారిని మీరు అవమానించినట్లే. అలా పోలుస్తూ తెలుగు చరిత్ర అక్కడి సంప్ర దాయం, సంస్కృతి పూర్వీకులు ముఖ్యంకాదని మీరు చెప్పినట్లేనని కాంగ్రెస్ ఎంపి అన్నారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోక పోవడం వల్లే భారత్‌లో దీనికోసం పోరాటం జరుగుతోందంటూ బిజెపిపై రాహుల్ విమర్శల దాడి చేసారు.

## ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో జోక్యం చేసుకోలేం

### వెల్లడించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధానికి సంబంధించిన అంశంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇజ్రాయెల్‌కు భారత్ ఆయుధాలు, మిలిటరీ పరికరాల ఎగుమతిని నిలిపివేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దేశవిదేశాంగ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ విధంగా ఆదేశిస్తే ఆయుధాల ఎగుమతిలో భాగమైన సంస్థలు ఒప్పందాలు ఉల్లంఘించాయంటూ దావాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని, అందుకే ఆ సంస్థలను నిలువరించలేమని కోర్టు పేర్కొంది. ఇలాంటి విషయాలు విదేశాంగ విధానంపై ప్రభావం చూపుతాయని వ్యాఖ్యానించింది. అశోక్‌కుమార్ శర్మ, మరికొందరు వ్యక్తుల తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ ఈ పిల్ వేశారు. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేసే భారతీయ సంస్థల లైసెన్స్ రద్దు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని అందులో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ దాడి చేయడంతో ప్రతీకారంగా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన పోరు అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. గాజాలో రెండు వర్గాల మధ్య జరుగుతోన్న ఈ యుద్ధంలో 40 వేల మందికిపైగా పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ దాడిని ఖండించిన భారత్ చర్చల ద్వారా సమస్యను పరిష్కరిం చుకోవాలని రెండు వర్గాలకు సూచిస్తోంది. అలాగే కాల్పుల విరమణ ఒప్పందం ఆలస్య మవుతుండటం, ఇటీవల ఆరుగురు బందీలు మృతి చెందడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. చర్చలు ఫలప్రదం కావడానికి తగిన ప్రయత్నాలను నెతన్యాహు చేయడం లేదన్న కోణంలో అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## వైద్యురాలి తల్లిదండ్రులకు లంచం ఇవ్వలేదు..

### ఆరోపణలు తోసిపుచ్చిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. వారు చేసిన ఆరోపణలను దీదీ కొట్టి పారేశారు. తమ ప్రభుత్వంపై అపనిందలు వేసే ప్రయత్నమంటూ మండిపడ్డారు. బెంగాల్ ప్రభుత్వాన్ని అపనిందల పాలుచేసే ప్రయత్నం జరుగుతోంది. బాధితురాలి తల్లిదండ్రులకు మేము ఎప్పుడూ డబ్బు ఇవ్వలేదు. ఒక నిండు జీవితాన్ని డబ్బు ఎప్పటికీ భర్తీ చేయలేదు. కానీ వారి కుమార్తె జ్ఞాపకార్థం ఏదైనా మంచి పనిచేయాలని భావిస్తే వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చా. ఆ విషయంలో వారు నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ఎప్పుడే ఏం మాట్లాడాలో నాకు తెలుసు అని దీదీ పేర్కొన్నారు. ఇదంతా కేంద్రంలోని బిజెపి చేస్తున్న కుట్ర. ఇందులో వామపక్షాలు కూడా ఉన్నాయి. మా ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయి. పొరుగు దేశంలోని పరిస్థితులను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. భారత్, బంగ్లాదేశ్ రెండూ వేర్వేరు దేశాలు అనే విషయాన్ని కూడా మరిచిపోయారు అని మమతా బెనర్జీ ఆరోపించారు. నిరసనలు కొనసాగిస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని సిఎం కోరారు. కాగా కేసులో దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని తెలిపారు. తమకు లంచం కూడా ఇవ్వచూపారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తాజాగా స్పందించిన దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## సిబిఐకి సవాల్‌గా మారిన బెంగాల్ హత్యాచార కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** పశ్చిమబెంగాల్‌లో వెలుగు చూసిన ఘోర హత్యాచార ఘటన జరిగి సరిగ్గా నెల రోజులవుతోంది. తొలుత బెంగాల్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయగా ఇప్పుడది సిబిఐ పరిధిలో ఉంది. కానీ ఇంతవరకు ఈ విచారణ ఒక కొలిక్కి రాలేదు. దర్యాప్తు సంస్థకు ఈ కేసు సవాల్‌గా మారిందని తెలుస్తోంది. దీనిపై సిబిఐ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడారు. నేరం జరిగిన ప్రాంతంలో తగిన ఆధారాలు లభించకపోవడంతో, ఆ ప్రభావం దర్యాప్తుపై పడుతోందన్నారు. ఆ డాక్టర్ మృతదేహం దొరికిన మరుసటి రోజు సెమినార్ హాల్ సమీపంలో ఉన్న రెస్ట్‌రూం, టాయిలెట్‌ను కూల్చివేయాలని ఆర్జీకర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఆదేశించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పుడే కీలక ఆధారాలు మిస్ అయినట్లు తాము అనుమానిస్తున్నట్లు చెప్పారు. అలాగే మృతదేహాన్ని గుర్తించిన వెంటనే సెమినార్ హాల్ వద్ద భారీగా జనం గుమిగూడినట్లుగా ఉన్న ఒక వీడియో వైరల్ అయింది. ఈ ఘటనకు నిరసగా ఆగస్టు 14న అర్ధరాత్రి చేపట్టిన ఆందోళన ఆసుపత్రిలో విధ్వంసానికి దారితీసింది. ఈ రెండు సందర్భాల్లో ఆధారాలు ధ్వంసమయ్యాయా? అనే అనుమానాలు తలెత్తాయి. కానీ కోల్‌కతా పోలీసులు అలాంటిదేవీ లేదని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వేసిన పిటిషన్‌లో గ్యాంగ్ రేప్ జరిగి ఉండవచ్చని అనుమానాలు లేవనెత్తారు. ఆధారాలు మొత్తం తారుమారయ్యాయని ఆరోపించారు. ఈ పరిణామాలన్నింటిని ఉద్దేశించి సిబిఐ అధికారి మాట్లాడుతూ ఈ కేసులో తగిన ఆధారాలు లేవు. అందుకే మా అధికారులు తొందరగా ఓ కొలిక్కి రాలేకపోతున్నారు. డిఎన్ఎ ఫలితం, ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, పలువురిని ప్రశ్నించిన మీదట లభించిన వివరాల ప్రకారం ఆ డాక్టర్‌పై జరిగిన దాడిలో ఒకరికి మించి వ్యక్తుల ప్రమేయం లేదని వెల్లడయింది. ఘటనా స్థలంలో సేకరించిన నమూనాలు, రాయ్ నమూనాలతో మ్యాచ్ అయ్యాయి అని అన్నారు. ఇదిలా ఉండగా అసలైన నేరస్తుల కాపాడేందుకు సంజయ్‌ను ఇరికించారని అతడి తరఫు న్యాయవాది వాదిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. దాంతో మాజీ ప్రిన్సిపల్ ఘోష్‌తో సహా మరో ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది. ఇది కూడా ఈ అక్రమాలను విచారిస్తోంది. అర్జీకర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో ఆగస్టు 9న పిజి విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ హత్యాచారమని దర్యాప్తులో గుర్తించారు.

## వంతెనతోపాటు కొట్టుకుపోయిన ట్రక్కులు, కార్లు

### ఉత్తర వియత్నాంలో పెను వరద బీభత్సం



**హనోయ్, సెప్టెంబరు 9:** అత్యంత శక్తివంతమైన టైఫూన్ యాగి ప్రభావంతో వియత్నాం వణికిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 59 కి చేరింది. ఉత్తర వియత్నాంలో అనేక నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వరదల కారణంగా ఓ ఉక్కు వంతెన కూలిపోయిన ఘటనలో అనేక కార్లు, ట్రక్కులు కొట్టుకుపోయాయి. మరో ఘటనలో 20 మంది ప్రయాణికులతో కూడిన బస్సు కూడా వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఉత్తర వియత్నాంలోని ఫుతో ప్రావిన్స్‌లో రెడ్ నదిపై నిర్మించిన ఉక్కు వంతెన కూలిపోయింది. ఈ ఘటనలో 10 కార్లు, ట్రక్కులు, రెండు బైక్‌లు నీళ్లలో పడిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ముగ్గుర్ని బయటకు తీసుకురాగా.. మరో 13 మంది గల్లంతయ్యారు. మరో ప్రావిన్సు కావో బాంగ్‌లో వరదలకు కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ జల ప్రవాహంలో 20 మంది ప్రయాణికులతో కూడిన ఓ బస్సు కొట్టుకుపోయింది. సహాయక బృందాలు రంగంలోకి దిగినప్పటికీ ఘటన ప్రదేశానికి చేరుకోలేక ఆగిపోయాయి. యాగి టైఫూన్ శనివారం వియత్నాం తీరం దాటగా ఆ సమయంలో అక్కడి ఉత్తర తీరప్రాంతాలు వణికి పోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 30 లక్షల మందికిపైగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్‌లలో 'యాగి'ని ఒకటిగా పేర్కొంటున్నారు.



## న్యూఢిల్లీలో బాణాసంచాపై నిషేధం

### కాలుష్యం కట్టడికి చర్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని నగరంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం వచ్చే యేడాది జనవరి 1 వరకు అమలులో ఉంటుందని ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. బాణసంచా ఆన్‌లైన్‌లో విక్రయం, డెలివరీలకు సైతం ఈ నిషేధం వర్తిస్తుందని తెలిపారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసు, ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్న 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## భారత్‌తో పారదర్శక సత్సంబంధాలు అభిలషిస్తున్నాం

### బంగ్లా సారథి మహమ్మద్ యూనస్




**ఢాకా, సెప్టెంబరు 9:** భారత్‌తో సత్సంబంధాలను కోరుకుంటోందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. ఈ సంబంధాలు సమాన హోదాతో పారదర్శకంగా ఉండాల న్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ న్యూస్ ఏజెన్సీ బిఎస్ఎస్ వెల్లడించింది. ఇటీవల ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఇతర వర్గాలతో మహమ్మద్ యూనస్ భేటీ అయ్యారు. దీనిపై అడిగిన ప్రశ్నకు ఆయన సహాయకుడు మహఫుజ్ ఆలం స్పందిస్తూ.. 'మేం భారత్‌తో మంచి సంబంధాలు నెరపాలని భావిస్తున్నాం. ఇవి కచ్చితంగా సమానత్వం, పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని యూనస్ చెప్పారు' అని వెల్లడించారు. పొరుగు దేశాలతో సంబంధాల విషయంలో బంగ్లాదేశ్ పరస్పర గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ రీజనల్ కోపరేషన్)ను పునరుద్ధరించాలని యూనస్ నొక్కి చెప్పినట్లు ఆలం తెలిపారు. భారత్‌తో కూర్చొని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరుదేశాల సంబంధా లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

**రాజ్‌నాథ్ ప్రకటనపై ఆశ్చర్యం:** మరోవైపు మన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ విదేశాంగ శాఖ సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేనీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'ఆ వ్యాఖ్యలను చూసి నేను ఆందోళన చెందడం కంటే.. ఆశ్చర్యపోయాను. ఆయన అటువంటి వ్యాఖ్యలు ఎందుకు చేశారో నాకు తెలియదు. వాటి వెనక నాకు బలమైన కారణమేదీ కనిపించలేదు' అని అన్నారు. ఇటీవల లఖ్‌నవూలో జరిగిన కమాండర్ కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. గాజా, ఉక్రెయిన్‌లో పరిస్థితితోపాటు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి వీలుగా సైనికాధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అనుకోని ఘటనలు చోటుచేసుకొంటే వెంటనే ఎదుర్కొనేలా ఉండాలని పేర్కొన్నారు.

## మంకీపాక్స్ అనుమానితులకు పరీక్షలు..

### రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో తొలిసారి మంకీపాక్స్ అనుమానితుడిని గుర్తించడంతో కేంద్రం అప్రమత్తమై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక అడ్వైజరీ జారి చేసింది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వ్యాధిని పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా జారీచేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం భారత్‌లో ఇప్పటి వరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా నిర్ధారణ కాలేదు. కానీ దీని విషయంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించిన వ్యూహాలను అమలు చేయాలని పేర్కొంది. దేశంలో మంకీపాక్స్ క్లస్టర్లను గుర్తించడానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ పని చేస్తోందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుల్లో మంకీపాక్స్ స్క్రీనింగ్ మరింత వేగవంతం చేసినట్లు వెల్లడించింది. అనుమానిత కేసులను పరీక్షించేందుకు వీలుగా ఐసిఎంఆర్ ఆధీనంలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు హెల్త్ మినిస్ట్రీ పేర్కొంది. రాష్ట్రాలు చర్మ, ఎస్‌టిడి వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టి పెట్టాలని సూచించింది. వ్యాధి లక్షణాలు కనిపించిన పేషెంట్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఈ వ్యాధి, దాని వ్యాప్తిపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలిన తెలిపింది. ప్రజల్లో అనవసర భయాలు పోగొట్టేందుకు కృషి చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ వ్యాధిని 1958లో తొలిసారి గుర్తించారు. 1970లో మొదటిసారిగా ఓ మనిషికి ఇది సోకింది. ముఖ్యంగా ఉష్ణమండల ఆఫ్రికా దేశాల్లోని మారుమూల గ్రామాల్లో మాత్రమే ఎక్కువగా కనిపించేది. అయితే ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ఆరోగ్య విభాగాలు దీనిని నిర్లక్ష్యం చేశాయి. తొలిసారి 2022లో భారీ స్థాయిలో మంకీపాక్స్ వ్యాపించింది. దీంతో ఉలిక్కిపడిన ప్రపంచదేశాలు దీనిపై పరిశోధనలకు నిధులను పెంచాయి. మంకీపాక్స్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి. క్లాడ్ 1, క్లాడ్ 2గా వర్గీకరించారు. ప్రసుతం ప్రపంచవ్యాప్తంగా క్లాడ్ 1 ఐబి వేరియంట్ వేగంగా వ్యాపించడమే ఆందోళనకు కారణం. లైంగిక సంబంధాల కారణంగా ఈ వేరియంట్ వేగంగా వ్యాపిస్తుంది.

### భారత్‌లో తొలి ఎంపాక్స్ కేసు నిర్ధారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో మంకీపాక్స్ కేసు నిర్ధారణ అయింది. విదేశాలనుంచి వచ్చిన ఒక యువకుడి నమూనాలను పరీక్షించగా అది పశ్చి ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్–2రకంగా తేలింది. అత్యయక స్థితికి కారణమైన క్లేడ్‌వన్ కాదని, ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాధితుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని ఆ యువకుడిని ఐసొలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. సేకరించిన నమూ నాలను ప్రయోగశాలలకు పంపిస్తే మంకీపాక్స్ అని నిర్ధారణ అయింది. గతంలో భారత్‌లో వెలుగుచూసిన 30కేసుల తరహాలోనే ఈకేసు ఉందని కేంద్రం ప్రకటించింది. డబ్ల్యుహెచ్ఒ ఇటీవల ప్రకటించిన క్లేడ్‌వన్ ఆందోళనకర వైరస్ కాదని నిర్ధారించింది.



## రామమందిర ట్రస్టు అధ్యక్షుడు గోపాల్‌దాస్ ఆరోగ్యం విషమం


**లక్నో, సెప్టెంబరు 9:** శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రెసిడెంట్ మహంత్ నృత్యగోపాల్‌దాస్ ఆరోగ్యం క్షీణించింది. ప్రస్తుతం ఆయనను లక్నోలోని మేదాంత ఆసుపత్రిలో చేర్పించారు. ఐసియువార్డులో ఆయనచికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఓ డాక్టర్ల బృందం ప్రస్తుతం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నది. మూత్రాశయ, ఉదర సంబంధిత రుగ్మతలతో ఆయన బాధపడుతున్నారు. ఆదివారం సాయంత్రమే ఆయన్ను మేదాంత ఆసుపత్రిలో చేర్చారు. కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు మథు వెళ్లిన సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. తొలుత గ్వాలియర్‌లో ఆయనకు చికిత్స అందించారు. కోలుకోకపోవడంతో ఆయన్ను లక్నోకు తరలించారు.

## హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ కటీఫ్..

### అన్ని స్థానాల్లోను అభ్యర్థులు పోటీకి..

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీతో పొత్తులు లేనట్లేనని ఆప్ స్పష్టంచేస్తోంది. మొత్తం 90 స్థానాల్లోను తమ పార్టీ అభ్యర్థులను పోటీకి దించుతామని ప్రకటించింది. అంతేకాకుండా మొత్తం 20 మంది అభ్యర్థులతో మొదటి జాబి తాను విడుదలచేసింది. వీరిలో 11 స్థానాల కుగాను ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆప్ హర్యానా మాజీ బాస్ సుశీల్‌గుప్తా మాట్లాడుతూ రెండో జాబితాను కూడా సత్వరమే విడుదల చేస్తామని ప్రకటించింది. ఇప్పటివరకూ వేచి చూసేధోరణిలో ఉన్న ఆప్ కాంగ్రెస్‌తో ఇక వీలు కాదని తెగతెంపులుచేసుకున్నట్లు స్పష్టం అవుతోంది. రెండుపార్టీలు కలిసి పోటీచేసి బిజెపిని కట్టడిచేయాలని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని నిర్ణయించిన కొద్ది రోజులకే మళ్లీ బ్రేకులు పడ్డాయి. సీట్లపంపకాలవద్దనే క్లిష్టం అయింది. ఆప్ కనీసం పదిసీట్లు కావాలని కోరితే కాంగ్రెస్ పార్టీ ఏడుస్థానాలు మాత్రమే ఇవ్వగలమని చెపుతూ వచ్చింది. గత పార్లమెంటు ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం ఇస్తే పార్టీ తన అభ్యర్థిని గెలిపించుకోలేకపోయిందని ఆ తర్వాత ఈ స్థానం బిజెపికి చెందిన నవీన్‌జిందాల్ చేతిలో పెట్టిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా సొంతప్రాంతం అయిన స్థానాలు కూడా ఆప్ కోరింది. అయితే ఈస్థానాలన్నింటినీ హుడా తన విధేయులకు ఇవ్వాలని భావించారు. పొత్తులు రాష్ట్ర పరిధిలోకాదని జాతీయ స్థాయిలో అని అందువల్లనే వారితో మాట్లాడటం లేదని ఇపుడు యుద్ధం బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యనేనని తేల్చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దీపక్ బబారియా మాట్లాడుతూ తమ పార్టీ కేవలం స్వల్పసంఖ్యలో మాత్రమే సీట్లు ఇవ్వగలదని, ఆప్ రాఘవ్‌చద్దా ఈ విష యమై మాట్లాడరని చెప్పారు. అయితే చివరకు డీల్ వీలుకాదని తేలిపోయింది. అందువల్లనే ఇపుడు ఆప్ అన్నిస్థానాలకు తన అభ్యర్థులను పోటీకి దించుతోంది. బిజెపిని కట్టడిచేసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ మరోసారి సమైక్యం కావా లన్న భావనను రాహుల్ గాంధీ వ్యక్తంచేసారు. హిందీ బెల్ట్‌లో కాషాయ పార్టీని కట్టడిచేయా ల్సిందేనని, 2014 నుంచి పట్టుమీదున్న బిజెపిని ఈ సారి గద్దెదించాలన్న లక్ష్యంతో ఉన్నారు. అయితే ఆప్ లోక్‌సభ ఎన్నికల్లో విఫలం కావడంతో కాంగ్రెస్ పార్టీదే పైచేయి అయింది. ఇపుడు అదే అసెంబ్లీ ఎన్నికల పరంగా ప్రభావితంచేస్తోంది. కాంగ్రెస్ పార్టీపరిస్థితి ఇపుడు మరింత బలపడిందని, వినేశ్ ఫొగట్, బజ్‌రంగ్‌పూనియాలు పార్టీలో చేరడంతో మరింతగా మెరుగుపడినట్లు భావిస్తోంది.

వినేశ్‌ఫొగట్ జులానా స్థానంనుంచి పోటీ చేస్తుంటే పూనియా కాంగ్రెస్ పార్టీ రైతు విభాగాన్ని పర్యవేక్షిస్తారని తేలింది.





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై తప్పుడు ప్రచారాలు వద్దు

ముస్లింల భూములు, ఖబ్రస్తాన్‌లు

లాక్కుంటారన్నది అవాస్తవం

కొందరు కావాలనే తప్పుడు ప్రచారం

మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** వక్ఫ్ బోర్డులో సవరణలపై అభిప్రాయాలు తెలుసుకునేందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసిందని, కానీ కొందరు కావాలనే కేంద్రంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సభ్యురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కమిటీ అందరి అభిప్రాయాలు తీసుకుంటుందని, కానీ ముస్లింల భూములు, ఖబ్రస్తాన్‌లను లాక్కుంటారని అన్నది అవాస్తవమన్నారు. వక్ఫ్ బోర్డు లక్ష్యం నెరవేరేందుకే జెపిసి కమిటీ పనిచేస్తుందన్నారు. కొందరు మతంరంగు పులుముతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఈ విషయంలో ఎవరైనా జేపీసీ ముందు వాదనలు వినిపించవచ్చని తెలిపారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు పరిధిలో 80వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉండని, బాధితులు వచ్చి తమకు వినతులు అందజేస్తున్నారని వివరించారు. ఇది మతపరమైన అంశం కాదని, వక్ఫ్ బోర్డు వల్ల ఏ ముస్లిం లాభపడ్డారో చెప్పాలన్నారు. తాము పొజిషన్‌లో ఉన్నా ప్రభుత్వం తరఫున ఏ సాయం అందడంలేదని ముస్లింలే చెబుతున్నారని వెల్లడించారు. త్వరలోనే తేదీలు ప్రకటిస్తామని తెలంగాణలోని బాధితులందరు తమ వాదనలు వినిపించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, పార్టీ జిల్లాఅధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, సాహితిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లకు ముందే సిద్ధం కండి

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత వానాకాలం పత్తి సాగుకు సంబంధించి కొనుగోలు కేంద్రాలను సకాలంలో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఈ మేరకు పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను పంట దిగుబడికి సంబంధించి మార్కెటింగ్ సీజనుకు ముందే అవసరమైన చర్యలు తీసుకుని వాటిని సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధానంగా పత్తి కొనుగోళ్ల విషయంలో సంబంధిత కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కనిష్ట మద్దతు ధరకు మించి జరగాలని చెప్పారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పత్తి కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యలకు సంబంధించి పరిష్కారం తీసుకునే విధంగా తమ ప్రభుత్వం ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ సమా వేశంలో సిసిఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ డైరక్టర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పడిపోయిన విద్యుత్ డిమాండ్

ఐదు వేల మెగావాట్లకు తగ్గిన వినియోగం

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో విద్యుత్ వినియోగం భారీగా పడిపోయింది. గత నెలాఖరు వరకూ భారీగా విద్యుత్ డిమాండ్ ఉండగా, గత పది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోజుకు దాదాపు 5 వేల మెగావాట్ల వరకూ వినియోగం తగ్గిపోయింది. తెలంగాణ ట్రాన్స్‌కో అధికారిక సమాచారం ప్రకారం అగస్టు 29వ తేదీన రాష్ట్రంలో 15573 మెగావాట్ల (304.893 మిలియన్ యూనిట్లు) మేర విద్యుత్ వినియోగం జరిగింది. ఇప్పుడది 9543 మెగావాట్లు (190.589 మిలియన్ యూనిట్లు)కు పడిపోయింది. ఇక గత నెల 30వ తేదీన 13360 మెగావాట్లు (268.306 మిలియన్ యూనిట్లు), 31వ తేదీన 11267 మెగావాట్లు (223.178 మిలియన్ యూనిట్లు), ఈ నెల 1వ తేదీన 7401 మెగావాట్లు (158.276 మిలియన్ యూనిట్లు), 2న 8361 మెగావాట్లు (174.294 మిలియన్ యూనిట్లు), 3న 8848 మెగావాట్లు (182.212 మిలియన్ యూనిట్లు), 4న 9128 మెగావాట్లు (187.914 మిలియన్ యూనిట్లు), 5న 9645 మెగావాట్లు (197.595 మిలియన్ యూనిట్లు), 6న 10321 మెగావాట్లు (208.911 మిలియన్ యూనిట్లు), 7వ తేదీన 9902 మెగావాట్లు (196.874 మిలియన్ యూనిట్లు)కు, 8వ తేదీకి 9543 మెగావాట్లు (190.589 మిలియన్ యూనిట్లు)కు తగ్గిపోయింది. దీంతో విద్యుత్ పంపిణీ సంస్థలకు బయట మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గినట్లయింది.

## కార్పొరేషన్లుగా బిసి ఫెడరేషన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోని ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న బిసి సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న 16 ఫెడరేషన్లు ఉండగా, అవన్నీ ప్రభుత్వ నిర్ణయంతో కార్పొరేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. ఈ మేరు దీనికి సంబంధించి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటీవల కొత్తగా యాదవ కుర్మ, మున్నూరు కాపు, పద్మశాలి, ముదిరాజ్, పెరిక, లింగాయత్, మేర, గంగపుత్ర కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. అదే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, ఉప్పర, వాల్మికి బోయ, కృష్ణ బలిజ, భట్రాజు, కుమ్మరి ఫెడరేషన్లను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లతో పాటు, గత ప్రభుత్వం హయంలో ఏర్పడిన ఫెడరేషన్లను కూడా కలిపి అన్నింటినీ కార్పొరేషన్లుగా మార్చాలని అధికారులు ప్రతిపాదించినట్లు బిసి సంక్షేమ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

## దత్తత కోసం 34 వేల దరఖాస్తులు

రాష్ట్రంలో 1,500 అప్లికేషన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** పిల్లలు లేని వారు దత్తత తీసుకునేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నా వారికి ఎదురు చూపులే మిగులుతున్నాయి. పిల్లలను దత్తత తీసుకునేందుకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 34 వేల దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో తెలంగాణ నుండి సుమారు 1,500 వరకూ దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకుని మూడు, నాలుగేళ్లు అవుతుండగా, తమ సీరియల్ కోసం పలువురు జంటలు ఎదురు చూస్తున్నాయి. అయితే దేశంలోని శిశు గృహాల్లో 2,400 మంది చిన్నారులే అందుబాటులో ఉన్నట్లు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దత్తత కోసం దరఖాస్తుదారులు సంతానం కలగని దంపతులు సంతాన సాఫల్య కేంద్రాల వైపు వెళుతుంటే, మరికొందరు దత్తత కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి పిల్లల కోసం ఎదురు చూస్తున్నారు. కాగా గతంలో కేంద్ర శిశు సంక్షేమ మంత్రితన వశాఖ అక్రమ దత్తత తీసుకోవడాన్ని అరికట్టడంతో పాటు, ఈ ప్రక్రియను చట్ట బద్ధంగా చేసేందుకు కేంద్రం సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీని ఏర్పాటు చేసింది. పిల్లలను దత్తత చేసుకోవాలనుకే వారు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రిజిస్ట్రేషన్ సమయంలో తమకు సంబంధించిన ఆరోగ్య, ఆర్థిక అంశాల పూర్తి వివరాలను జత చేయాల్సి ఉంటుంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషాలిటీ వైద్యసేవలు

త్వరలో కసరత్తు పూర్తి, ప్రయోగాత్మకంగా కొన్ని పిహెచ్‌సిలలో..

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలో గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను బలోపేతం చేసే దిశగా వైద్య, ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సి)లలో స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోనికి తీసుకు రావాలని నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు స్పెషాలిటీ వైద్యం కావాలంటే ప్రజలు దగ్గరలోని పట్టణాలకు రావాల్సిందే. దీంతో ప్రజలు వైద్యం కోసం వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ముందుగా గైనకాలజీ, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆప్తమాలజీ, డెంటల్, ఆర్థోపెడిక్స్, పల్మనరీ, ఈఎన్‌టి సైకియాట్రీ సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని భావిస్తోంది. అయితే, పిహెచ్‌సిలలో అన్ని రోజు లు ఈసేవలు అందుబాటులో ఉండవని తెలుస్తోంది. వారంలో ఒక్కోరోజు ఒక్కోటి లేదా రెండు రకాల సర్వీసులు మాత్రమే అందుబాటులోకి తెస్తారు. ప్రతి సోమవారం గైనకాలజీ, పీడియాట్రిక్స్, మంగళవారం ఆర్థోపెడిక్స్, బుధవారం జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ వైద్యులు అందుబాటులో ఉండేలా వైద్యారోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. అలాగే, ఒక పిహెచ్‌సిలో సోమవారం గైనకాలజీ, పీడియాట్రిక్స్ డాక్టర్లు ఉంటే మరో పిహెచ్‌సిలో ఎవరిని అందుబాటులో ఉంచాలన్న అంశంపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. పిహెచ్‌సిలకు వైద్యసేవల కోసం బోధనా స్పత్రులు, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులనే రొటేషన్ పద్ధతిలో పంపిస్తారు. పిహెచ్‌సిలకు వచ్చిన రోగులను పరిశీలించి ప్రాథమిక పరీక్షలు చేసి మందులు రాస్తారు. ఒకవేళ పిహెచ్‌సిలలో అందుబాటులో లేని పరీక్షలు చేయాల్సి వస్తే ఆ రోగిని పై ఆస్పత్రికి రిఫర్ చేస్తారు. మరికొద్ది రోజుల్లో దీనికి సంబంధించిన కసరత్తు పూర్తి చేసి ప్రయోగాత్మకంగా కొన్ని పిహెచ్‌సిలలో అమలు చేయనున్నట్లు వైద్య,ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

## పొన్నం సత్తయ్యగౌడ్ స్మారక అవార్డులకు ప్రముఖుల ఎంపిక

13న రవీంద్రభారతిలో ప్రదానం

చేయనున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డులు 2024 కోసం ప్రముఖులను ఎంపిక చేశారు. ఈ అవార్డుల కోసం సోమవారం జ్యూరీ కమిటీ సమావేశమైంది. కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ పాత్రికేయులు, మాజీ కేంద్ర సమాచార శాఖ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి, రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, రచయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ప్రతీ ఏడాది పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డు ఇస్తున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా అవార్డు కోసం పలువురు రచయితలు, కళాకారుల పేర్లను పరిశీలించింది.

ఫైనల్‌గా రచయితల విభాగంలో సీనీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, కళాకారుల విభాగంలో బలగం ఫేం కొమురమ్మ మొగిలయ్యలను అవార్డు గ్రహీతలుగా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన పేర్లతో కూడిన పత్రాన్ని కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. అవార్డు గ్రహీతలను రూ.51 వేల నగదుతో పాటు మెమొంటోతో సత్కరిస్తామని కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర తెలిపారు. కాగా, ఈనెల 13న పొన్నం సత్తయ్య గౌడ్ 13వ వర్ధంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, విశిష్ట అతిధులుగా ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు.

## వీరమాత చిట్యాల ఐలమ్మకు సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ యోధురాలికి నివాళులు ప్రకటించారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. తన భూమి కోసం,ఆధిపత్య వర్గాల భూ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాలకు మద్దతుగా ఐలమ్మ నిలిచారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకుని మహిళలను ఐక్యం చేసిన స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి కీర్తించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ ప్రేరణతో అనేక మంది మహిళలు ఆనాటి భూ పోరాటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని సిఎం అన్నారు. ఐలమ్మ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి ప్రతీక అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు.

## సిఎం సహాయనిధికి సైయిూజెన్ గ్రూప్ కంపెనీ రూ.కోటి విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి సైయిూజెన్ గ్రూప్ కంపెనీ రూ.కోటీ విరాళం ప్రకటించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి గ్రూప్ కంపెనీ ప్రతినిధులు చెక్‌ను అందజేశారు.

## ప్రతిభావంతులు ఉన్నప్పుడే గౌరవించాలి

సినీనటుడు డా. తనికెళ్ల భరణి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ప్రతిభావంతులు వారు బతికుండగానే అనుకున్నంతగా గౌరవించాలి, పురస్కారాలు అందించాలి కానీ నడవలేని దుస్థితిలోనో లేకపోతే మరణానంతరం వారికి పద్మ పురస్కారా లిచ్చినా దండగ అని ప్రముఖ నటుడు, రచయిత దర్శకుడు డా. తనికెళ్ళభరణి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో లేకిని రచయిత్రుల వేదిక, సరసిజ థియేగర్ ఫర్ ఉమెన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో శ్రీసంజయ్ వ్యాఘ్ర సమర్పణలో అత్తలూరి విజయలక్ష్మి సభాధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. తనికెళ్ల భరణి, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, డా. ఓలేటి పార్వతీశం, సరస్వతి తదితరులతో కలిసి చెంగల్వ కామేశ్వరి రచించిన ఛాయ్ విత్ చెంగల్వల పుస్తకాన్ని ఆవిష్కరించి జీవిత భాగస్వామి దూరమైనా నైరా శ్యాన్ని విడనాడి రచనలు కావించి జనజీవన స్రవంతిలోకి రావడం అసాధారణ మన్నారు. అనంతరం సందరీ నాగమణి, గౌరీలక్ష్మి, ఉమా కల్వకోటలు పుస్తక సమీక్ష కావించారు.



ఛాయ్ విత్ చెంగల్వల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సినీనటుడు తనికెళ్ల భరణి, ఓలేటి, విజయలక్ష్మి, కామేశ్వరి సరస్వతి తదితరులు

## బిసి కమిషన్ చైర్మన్, కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** నూతనంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు బాలక్ష్మిగౌడ్, రాయపోలు జయప్రకాష్, సురేందర్ కార్య వర్గం సోమవారం పదవీభాధ్యతలను స్వీకరించిన సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, మణ మంజరి తదితరులు కమిటీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి కమిషన్ చట్టబద్ధత కలిగి రాష్ట్రంలో 2 కోట్ల బిసి జనాభా కలిగిన వారికి అన్నిరంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

## ఫ్యాన్‌కు ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్న ఓ బాలిక తాను ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు పోలీ సుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దేవరపాగ పద్మ భర్త చనిపోవడంతో బతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి కుమార్తె (17)తో కలిసి కొండాపూర్ మజీద్‌బండలో నివాసం ఉంటున్నది. పద్మ స్థానికంగా ఇళ్లలో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుండగా, కుమార్తె పటాన్ చెరు లోని ఎల్లంకి కాలేజీలో పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్నది. కాగా కుమార్తెకు కొన్నిరోజుల క్రితం కామెర్లు రావడంతో ఇంట్లోనే ఉంటుంది. కాగా సోమవారం ఉదయం ఆరు గంటలకు పద్మ ఇళ్లలో పనిచేసేందుకు వెళ్లి ఓ గంట తర్వాత ఇంటికి వచ్చేసరికి కుమార్తె సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. తమకు అందిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మ ృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ శాఖలో టిజి, ఏపి పంచాయితీ

కీలకమైన సిఇఐజి

పోస్టుకు ఆంధ్ర అధికారి!

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ శాఖలో టిజి, ఎపి అధికారుల మధ్య పంచాయితీ రాజుకుంది. రాష్ట్రం విభజన జరిగి ప్రత్యేక తెలంగాణ ఏర్పడినా ఆంధ్రా అధికారుల పెత్తనం మాత్రం తగ్గడం లేదు. ఈవిధంగానే రవాణా తదితర శాఖలతో పాటు, ప్రధానమైన విద్యుత్ శాఖలో ఇప్పటికీ ఎపి అధికారులకు కీలక పదవులు కట్టబెట్టడం వివాదాస్పదమవుతోంది. తెలంగాణ విద్యుత్ శాఖలో కీలకమైన విద్యుత్ ప్రధాన తనిఖీ అధికారి (సీఈఐజీ) పోస్టును ఇదే రాష్ట్రానికి చెందిన అధికారితో భర్తీ చేయాల్సి ఉండగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియమించే ప్రయత్నాలు జరుగుతుండడం వివాదాస్పదమైంది.

విద్యుత్ శాఖలో 10 కిలో వాట్ల విద్యుత్ సామర్థ్యానికి మించిన వినియోగానికి సీఈఐజీ అప్రూవల్ తప్పనిసరి. దానికి సంబంధించిన దరఖాస్తు, ధృవపత్రాల నుండి ఇన్‌స్పెక్షన్ వరకూ ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన, తనఖీ చేసిన తదుపరే సర్టిఫికెట్ ఇస్తారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన ఈ పదవిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియమిం చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణల వెల్లు వెత్తుతున్నాయి. వాస్తవానికి సీఈఐజీగా పనిచేసిన ఆంధ్ర అధికారి అగస్టు 31తో వదవీ విరమణ చేశారు. దీంతో ప్రాధాన్యత కలిగిన పోస్టు ఖాళీగా ఉంది.

అయితే ఈ పోస్టులో తెలంగాణకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఆంధ్రా వారికి ఇస్తున్నారనే స్థానిక అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ రాష్ట్రం వారికే ఈ పదవిలో నియమించాలని తెలంగాణ విద్యుత్ అధికారులు పట్టుపబడుతుండగా, తమకే ఇవ్వాలని రాష్ట్రంలో పనిచేస్తున్న ఆధికారులు రాష్ట్ర సర్కార్‌కు సిఫారసు చేయడం వివాదాస్పదమైంది.

## అధిష్ఠానం హామీ వల్లే కాంగ్రెస్ వైపు కదిలిన బిసిలు

42 శాతం రిజర్వేషన్ల సాధనకు సమష్టిగా కృషి చేద్దాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ బిసి, కులసంఘాల నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధినాయత్వం ఇచ్చిన హామీ వల్లే రాష్ట్రంలోని బిసి కాంగ్రెస్‌వైపు నడిచారని ఆ పార్టీ బిసిల నమ్మకాన్ని చొరగొనాలంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని వివిధ సంఘాల నాయకులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమ వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ రాష్ట్ర బిసి జనసమితి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, టిజెస్ ఉపాధ్యక్షులు పిఎల్ విశ్వేశ్వర్‌రావు, మేకపోతుల నరేందర్‌గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండ రాం మాట్లాడుతూ సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు సమష్టిగా కృషి చేద్దామని అన్నారు. బిసి రిజర్వే షన్లకు కట్టుబడి ఉన్నా మని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయత్వం హామీ ఇవ్వడంతోనే బిసి లంతా రాష్ట్రంలో కాంగ్రెస్ వెంట నడిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగ బోతున్న తరు ణంలో రిజర్వేషన్ల అం శంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగు తుందని.. ప్రభు త్వం ప్రజాస్వామిక విలు వలు అమలు చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని కోదండరాం పేర్కొన్నారు. ఎంపి. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ కులగణన అంశాన్ని ఎత్తుకోవడం సాంఘిక విప్లవానికి నాంది అన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కలగణన ప్రభావంతో 240 బిజెపి 240 సీట్లకు పడిపోయిందని తెలిపారు. బిసిలను విస్మరిస్తే గద్దె దిగే రోజులకు కూడా వస్తాయని అన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న నరేందర్‌గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, ఎంపి ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జ కృష్ణ తదితరులు



సర్టిఫికెట్లను అందుకున్న ఉద్యోగులతో దమరైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

## దెబ్బతిన్న ట్రాక్‌లను గుర్తించిన ఆరుగురు రైల్వే ఉద్యోగులకు సత్కారం

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో దెబ్బతిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించి దీని ద్వార పెద్ద ప్రమాదాన్ని నివారించడానికి కృషి చేసిన ఆరుగురు రైల్వే ఉద్యోగులను సోమవారం సికిందరాబాద్ రైల్ నిలయంలో జీఎం అరుణ్‌కుమార్ జైన్ వారికి సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డును అందజేశారు.

దెబ్బతిన్న ట్రాక్‌లను సకాలంలో గుర్తించడం ద్వారా రైలు కార్యకలాపాలతో భద్రతకు అనుగుణంగా తమ విధునలు నిర్వరిస్తున్నూ సంపూర్ణ అంకితభావం, అప్రమత్తతతో విధులను నిర్వర్తించిన ట్రాక్ మ్యాన్ నెక్కొండ జి. మోహన్,ట్రాక్ మ్యాన్ మహబూబ్‌నగర్ బి.జగదీష్,మరో ట్రాక్ మెన్ కె.కృష్ణ, బ్రిడ్జిమ్యాన్ మహబూ బాబాద్ జైల్ సింగ్, జెఈ,పీవే బహబూబాబాద్ వి.సైదానాయక్, బహబు బాబాద్ ఈపిడబ్ల్యూ పి.రాజమౌళి తధితరులకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్‌లను జీఎం ప్రధానం చేశారు. బుక్‌లెట్ విడుదల సందర్భంగా జీఎం ఉద్యో గులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసి అభినందించారు.

## ఆగివున్న లారీని ఢీకొని ఇద్దరు మృతి

**షాద్‌నగర్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రోడ్డుపక్క ఆగివున్న లారీని ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన సోమవారం ఫరూఖ్‌నగర్ మండలపరిధిలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొందుర్గు మండల పరిధిలోని పులుసు మామిడి గ్రామానికి చెందిన రెడ్డిశేఖర్ (26), రేగడి చిల్కమర్రికి చెందిన చాకలి కరుణాకర్ (20) ప్రైవేటు డ్రైవర్లు. రోజుమాదిరిగానే పని ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు ఆదివారం రాత్రి షాద్‌నగర్ బస్టాండ్‌కు చేరుకున్నారు. అప్పటికే చివరి బస్సు వెళ్లిపోవడంతో కరుణాకర్ తమ బంధువుల వద్ద ద్విచక్రవాహాన్ని తీసుకొని రెడ్డిశేఖర్‌తో పాటు గ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యంలో మద్యం తాగాక ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎలికట్ట శివారులో ఆగివున్న లారీని వెనక నుండి వేగంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కరుణాకర్ తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాంచందర్ తెలిపారు.

## లడఖ్ విద్యుత్ మౌలికవసతుల అభివృద్ధికి

# ఎస్ఎల్‌డిసి, ఆర్ఇఎంసి కీలకం

ఉత్తరాదితో లడఖ్ అనుసంధానం

ఆప్టికల్ గ్రౌండ్ వైర్ ఆధారంగా

అధునాతన కమ్యూనికేషన్

సిస్టమ్ అనుసంధానం

లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడ్ బిడి మిశ్రా




**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** లడక్‌లో విద్యుత్ మౌళిక వసతుల అభి వృద్ధికి స్టేట్ లోడ్ డెస్పాచ్ సెంటర్, సాంప్రదాయేతర ఇంధన మాటిటరింగ్ సెంటర్ కీలకంగా మారుతుందని లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడ్ బిడిమిశ్రా అన్నారు. సోమవారం లడక్ లెఫ్టినెంట్ గవర్నరర్ లేహ్‌లో స్టేట్ లోడ్ డెస్పాచ్ సెంటర్, రెన్యూవబుల్ ఎనర్జీ మానిటరింగ్ సెంటర్ కి శంకుస్థాపన చేశారు. పవర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో లడక్ కౌన్సిలర్ సిఇవో అద్వకేట్ తాషి గ్యాల్సన్, లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ సలహాదారు ఐఎఎస్ అధికారి డా.పవన్‌కోత్వాల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ సిఎండి ఆర్ఎ త్యాగి, నవీన్ శ్రీవాత్సవ, రామ్ నరేష్ తివారి, చేతన్ బన్సీలాల్ కంకారియా డైరెక్టర్లు, ఇడి జిల్లా పరిపాలన పవర్‌డెవలప్‌మెంట్ ప్రతినిధులు వినరకమర్‌సింగ్‌భాల్ ఎస్‌హెచ్ డామన్‌యాదవ్, రాజేవ్‌కుమరాన పాల్గొన్నారు. లడక్‌లో సాంప్రదాయ, సాంప్రదాయ విద్యుత్ ఉత్పాదనను పెంచడానికి కొత్త స్టేట్ లోడ్ డిస్పాచ్ కంటోల్ సెంటర్ ఒక మైలురాయిగా మారుతుందని ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ బిడిమిశ్రా అన్నారు.లడక్‌లో ప్రకృతి పరంగా ఎంతో సవాళ్ళు ఉన్నాయని అయినా ఇక్కడ ప్రజల జీవప్రమాణాలు మార్చి అభివృద్ధిని వారు అనుభవించడానికి మారుమూల ప్రాంతాల్లో సమర్థవంతమైన విద్యుత్ నిర్వహణ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం నిబద్ధతతో ఈ అడుగులు వేస్తున్నదని ఆయన తెలిపారు. ఎస్‌సిఎడిఏ ఇఎంఎస్ వ్యవస్థ పవర్ గ్రిడ్ యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణ నియంత్రతో అందిస్తుందని తెలిపారు, పునరుత్పాదన శక్తి నిర్వహణ కేంద్రం స్వచ్ఛమైన స్థిరమైన ఇంధన వనరులు ఏకీకరణకు మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. 532 కి.మి (28)లింగక్ పరిధిలో ఆప్టికల్ గ్రౌండ్ వైర్ ఆధారంగా అధునాతన కమ్యూనికేషన్ సిస్టమ్ అనుసంధానమై పటిష్టమైన సురక్షితతమైన కనెక్టివిటి నిర్ధారిస్తుందని ఆయన తెలిపారు. లడక్ పవర్ నెట్‌వర్క్ ఉత్తరాధితో అనుసంధానం చేస్తుందని రూ. 193.85 కోట్లతో ఈ ప్రాజెక్టును తీసుకొన్నారని తెలి పారు. పవర్ గ్రిడ్ 177790 సికెఎం ట్రాన్సిమిషన్ లైన్ 278 సబ్‌స్టేషన్ , 532,446 ఎంవిఏ ట్రాన్స్‌ఫార్మర్ కెపాటసి కలిగిఉందని ఆయన తెలిపారు.

# ప్రజల బాధలు,కష్టాలు తెలిసినవాడే ప్రజాకవి

## తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి




సోమవారం కాళోజీ జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లికృష్ణారావు చిత్రంలో మామిడిహరికృష్ణ, వాణీప్రసాద్, అందెశ్రీ, బాలాచారి తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మహాకవికి పాండిత్యం తెలిసుంటే చాలనీ, అదే ప్రజాకవి కావాలంటే ప్రజల బాధలు, కష్టాలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని, కాళోజీ నారాయణరావు ఇదే కోవకు చెం దినవాడని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాట కశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శ్రీశ్రీ ప్రజల గొడవ తన గొడవగా భావిస్తే కాళోజి నా గొడ వలో తెలంగాణ ప్రజల గొడవ చెప్పారన్నారు. మనవాడే అన్యాయం చేస్తే పాతిపెడతాం అన్న కాళోజీ చెప్పిన మాటను ఈరోజుల్లో పాటిస్తే చాలా శాతం మంది కనబడకుండా పోతారన్నారు. తెలంగాణ ప్రభు త్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మం దిరంలో జరిగిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకల సందర్భంగా జరిగిన ప్రత్యేక కవిసమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథులు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖల ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సం చాలకుడు డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, జిహెచ్ ఎంసి అదనపు కమిషనర్ డా. యాదగిరిరావు, రాష్ట్ర గీతకర్త అందెశ్రీ, సీనియర్ సంపాదకుడు బైసా దేవ దాసు తదితరులతో కలిసి కాళోజీ నారాయణరావు చిత్రప టానికి పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రకాసనం చేసి ప్రసంగించారు. కాళోజీ తెలంగాణ సాహిత్యానికి, సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనమని, తెలంగాణ యాస, భాషకు జీవంపోసి ప్రజా ఉద్యమాలకు ఊం రిలూదిన మహనీయుడనీ ప్రస్తుతించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడినా వాటి ఫలాలు ప్రజలకు ఇంకా అందనేలేదని, ప్రజల్లో నెలకొన్న సామాజిక రుగ్మతలు తొలగించేందుకు మరో ఉద్యమం రావాల్సిన అవసర ముందని, కవులు, కళాకారులే ఆ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అధ్యక్షోపన్యాసంలో డా. మామిడి హరికృష్ణ కాళోజీ అంటే సామాన్యప్రజల గొంతుక, ధిక్కార స్వరమన్నారు. అందెశ్రీ మాట్లాడుతూ కవులు, రచయిలు, కళాకారులు నిజాన్ని నిర్భయంగా, స్వేచ్ఛగా చెప్పాలని, పాలకులకు వత్తాసు పలకడం వల్లనే గత దశాబ్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసా కారమైనా ఆశయాలు, ఆశలు సాకారం కాలేదని చెప్పారు. తెలం గాణ ఉద్యమంలో కాళోజీ ఒక మైలురాయని చెబుతూ తాను స్వయంగా వ్రాసిన బొట్టు అనే కవితను చదివి వినిపించారు. బైస దేవదాసు కాళోజీ నా గొడవ, అందెశ్రీ నిప్పులవాగులను నేటితరం తప్పక చదివి స్ఫూర్తిని పొందాలన్నారు. సభకు బాలాచారి స్వాగతం పలుకగా వాణీప్రసాద్ ప్రారంభ ఉపన్యాసం కావించారు. అనంతరం ఇతర అతిథులు ప్రసంగించారు. సభానం తరం సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కవిత్వంలో మానవతా విలువలు అనే అంశంపై నిర్వహించిన కవిసమ్మేళనంలో 70మందికిపైగా కవులు పాల్గొని తమ తమ కవితలను వినిపించారు.



## కాళోజీ నారాయణకు నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్ 9:** ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయ ణరావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవం త్‌రెడ్డి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి సిఎం రేవంత్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ భాషా సాహిత్యా నికి ఆయన చేసిన సేవలను సిఎం స్మరించుకున్నారు.

# లోన్‌యాప్ వేధింపులతో వ్యక్తి బలవన్మరణం



వినోద్ కుమార్(ఫైల్)

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** లోన్‌యాప్ వేధింపులు తాళలేక వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన మరిగద్దె వినోద్ కుమార్ (35) గత కొన్నేండ్ల కిందట నగరానికి వలస వచ్చాడు. బోయిన్‌పల్లిలో ప్రైవేట్ సంస్థలో జాబ్ చేస్తున్నాడు. కాగా తన భార్య మంజుషదేవితో పాటు బాబు అఖిరనందన్ (4), పాప నందన (3)తో కలిసి చింతల్ పద్మానగర్ ఫేస్ 2 సమీపంలో శ్రీరామ్ నగర్‌లో ఓ ఇంట్లో కిరాయికి ఉంటున్నారు. కాగా ఇటీవల తన శంకర్‌రావు అనారోగ్యంతో ఉండడంతో ఆసుపత్రి ఖర్చు కోసం సుమారు 4లక్షలు వరకు అప్పు చేశారు. భార్య మంజుషదేవికి తెలియకుండానే భార్య సెల్‌ఫోన్ నుండి లోన్‌యాప్ ద్వారా నగదును తీసుకున్నాడు. ఈ నెల 8న తమ పెళ్లిరోజుతో పాటు వినాయ పండుగ ఉండడంతో యూసుఫ్‌గూడలో ఉంటున్న తన సోదరుడి ఇంటికి తాను తర్వాత వస్తానని చెప్పి భార్య ఇద్దరు పిల్లలను పంపించాడు. కాగా మధ్యాహ్నం తర్వాత లోన్‌యాప్ నుండి అనేకమార్లు ఫోన్లు వచ్చాయి. వాటికి సమాధానం ఇవ్వకపోవడంతో తన కుటుంబ సభ్యులకు లోన్‌యాప్ నిర్వాహకులు ఫోన్ చేసి లోన్ అమౌంట్ రూ.2300 చెల్లించాలని వేధింపులకు గురి చేశారు. దీంతో విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. అంతటితో ఆగకుండా భార్య ఫోటోను మార్ఫింగ్ చేసి స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపించారు. దీనిపై కుటుంబ సభ్యులు వినోద్‌ను ప్రశ్నించగా విషయం తెలిసి తన బామర్ధి ద్వారా లోన్‌యాప్‌ను చెల్లించాడు. అయినా మొత్తం చెల్లించాలని మరోసారి వేధిం పులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన వినోద్ సోమవారం తాను ఉంటున్న ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి తన తమ్ముడు వద్ద ఉన్న భార్యకు ఫోన్ చేసి తెలపడంతో హుటాహుటీన తన ఇంటికి చేరుకొని చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వ్రేలాడుతూ విగతజీవిలా దర్శనమిచ్చాడు. విషయం తెలు సుకున్న పేట్ బషీరాబాదన పోలీసులు సంఘటన స్థలాన్ని క్లూస్‌టీంతో సం దర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సోమవారం పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సేవాలాల్‌సేన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్

# 12శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి

## సేవాలాల్‌సేన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 9ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు 12శాతం రిజర్వేషన్‌లను వెంటనే అమలు చేయాలని సేవా లాల్‌సేన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని బాగ్‌లింగంపల్లిలోని సేవాలాల్ సేన కేంద్ర కార్యాలయంలో సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్‌నాయక్ జెం డాను ఆవిష్కరించి ప్రసంగించారు.10సంవత్సరాలుగా లంబాడాల సంక్షే మమే లక్ష్యంగాతామంతా ముందుకు సాగుతున్నామన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బానోత్ హుస్సేన్‌నాయక్, రాజేశ్‌నాయక్, కొర్ర శ్రీను నాయక్,భాస్కర్‌నాయక్, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాలోత్ సైదానాక్, రమేశ్ గిరిజ మహారాజ్, గ్రేటర్ అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, హోభానాయక్, నవీన్‌నాయక్, దౌరాద్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వట్‌పల్లి ఎస్‌ఐ లక్ష్మణ్‌పై బదిలీ వేటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్ 9:** కాంగ్రెస్ పార్టీ నాయకుడి జన్మదిన వేడుకలను పోలీస్ స్టేషన్‌లో నిర్వహించడంతో ఎస్‌ఐపై బదిలీ వేటు పడింది. ఆదివారం వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్ జ్యోషి జన్మదిన వేడుకలను వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ లక్ష్మణ్, సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు బయ టకు రావాడంతో సోషల్ మీడియా,పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. కథనాల ఆధారంగదా పోలీస్ శాఖ ఉన్నతాధికారి హైదరాబాద్ రెంజ్ ఐజీ సత్యనారాయణ స్పందించి ఎస్‌ఐని ఐటీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ గత నెల రోజుల క్రితమే వట్‌పల్లి ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి జన్మదిన వేడుకలను నిర్వహించినందుకు బదిలీ వేటు పడాల్సి వచ్చింది.

# మళ్లీ పెరిగిన ఉల్లి ధర

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** ఉల్లి ధరలు మళ్లీ పెరిగాయి. వారం రోజుల్లోనే కిలోకు 20 రూపాయలు పెరిగింది. 100 రూపాయలకు రెండు కిలోలు ఇస్తుండగా, గత రెండు రోజులుగా మార్కెట్‌లో క్వాలిటీను బట్టి కిలో ఉల్లి 70 రూపాయల నుండి 80 రూపాయల వరకూ రేటు పలుకుతోంది. ఉల్లి బాగా పండించే మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఉల్లి పంట దెబ్బతింది. దీంతో ఉల్లి సరఫరా తగ్గిపోయింది. ఇదే సమయంలో పొరుగు రాష్ట్రాల్లో ఈ భారీ వర్షాలు, వరదలతో మార్కెట్లలోకి ఉల్లి దిగుమతులు భారీగా తగ్గిపోయాయి. మరోపక్క త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉల్లి ధరల ప్రభావం పడకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులో భాగంగా పెరుగుతున్న ఉల్లి ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.



# నేను పార్టీ మారడం లేదు..

## ఎపి ప్రజలకోసం సిఎం చంద్రబాబు శ్రమిస్తున్నారు

### తిరుమలలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడం లేదు,సమయం వచ్చినపుడు నేనే చెబుతాను అంటూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ట్విస్ట్‌తో వ్యాఖ్యలు చేశారు. బిఆర్‌ఎస్‌లోనే కొనసాగుతారా?లేక పార్టీమారుతారా అనేది చర్చనీయాంశంగా మారింది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మల్లారెడ్డికూడా బిఆర్‌ఎస్‌ను వీడుతారని పలు రకాలుగా అపోహలు వచ్చినా ఆయన తాజాగా సోమవారం తిరుమల శ్రీవారి ఆలయం ముందు పార్టీ మార్పుపై స్పష్టత నిచ్చారు. తెలంగాణాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు,వరదల సమయంలో విజయవాడను అతలాకుతలంచేశాయన్నారు. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74ఏళ్ల వయసులో ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజ లకు ఇబ్బందులు,కష్టాలు కలగకుండా ప్రభుత్వయంత్రాంగం ప్రణాళికబద్ధంగా పనిచేస్తుందని తెలంగాణా ఎమ్మెల్యే మల్లారెడ్డి కితాబిచ్చారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలువురు బిఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలతో కలసి ఆలయంలోనికి చేరుకున్న మల్లారెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బిజెపి ఆఫీసు పేల్చివేయడమే ముష్కరుల కుట్ర

## రామేశ్వర్ కేఫ్ కేసులో ఎన్‌ఐఎ ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** బెంగళూరులోని రామేశ్వర్ కేఫ్‌లో బాంబు పేలుడు ఘటనపై ఎన్‌ఐఎ ఛార్జిషీటులో సంచలన విషయాలు వెల్లడి అయ్యాయి. నలుగురిని నిందితులుగాపేర్కొన్న ఎన్‌ఐఎ దర్యాప్తులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఉగ్రమూకల తొలి టార్గెట్ బెంగళూరు మల్లేశ్వ రంలో ఉన్న బిజెపి కార్యాలయాన్ని పేల్చివేయడమేనని తెలిపింది. అయో ధ్యలో రాముడి విగ్రహం ప్రాణప్రతిష్టకార్యక్రమం రోజే బిజెపి కార్యాలయంపై ఐఇడి దాడికి విఫల యత్నంచేసినట్లు తెలిపింది. ఆ తర్వాతనే రామేశ్వరం కేఫ్ పేలుడుకు ప్లాన్‌చేసారని తేల్చింది. బెంగళూరు ఎన్‌ఐఎ కోర్టుకు సమర్పించిన ఛార్జిషీట్‌లోఈ అంశాలనుప్రస్తావించింది. రామేశ్వర్ కేఫ్ పేలుడు కేసులో ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, అబ్దుల్ మథీన్ అహ్మద్ తాహా మాజ్ మునీర్ అహ్మద్‌ముజామ్మిల్ షరీఫ్‌లను నింది తులుగాచేర్చింది. వీరిలో షాజీబ్ తాహాలు ఐసిసి రాడికల్స్ అని వివరించింది. ఈ దాడులకోసం డార్క్‌వెబ్‌నుంచి డౌన్‌లోడ్‌చేసిన భారత్ బంగ్లాదేశ్ గుర్తింపుకార్డులను విని యోగించారు. ఇప్పటికే అరెస్టు అయిన ఈ నలుగురూ ప్రస్తుతం జ్యుడి షియల్ కస్టడీలోఉన్నట్లు తెలిపింది. మార్చి ఒకటిన బెంగళూరులోని ప్రఖ్యాత రామేశ్వరం కేఫ్‌లో బాంబు దాడిజరిగిన ఘటన తీవ్ర కలకలం




రేపింది.ఈ ఘటనలో తొమ్మిది మంది గాయపడ్డారు. మార్చి 3న ఈకేసు దర్యాప్తుప్రారంభించిన ఎన్‌ఐఎ వివిధ రాష్ట్రాల పోలీసు బలగాలు ఇతర ఏజెన్సీల సమన్వయంతో ముమ్మరంగా దర్యాప్తు కొనసాగించింది. ఇందు కోసం సలు సాంకేతిక క్షేత్రస్థాయి పరిశోధనలు సైతం నిర్వహించింది. షాజీబ్ అనే నిందితుడు బాంబును అమర్చాడని విచారణలో వెల్లడించింది. కర్ణాటకలో టార్గెట్ హత్యలు ఇతర జీహాదీ కార్యకలాపాలకు సంబంధించిన కుట్రలు 2020లో భగ్నం కావడంతో తాహాతోకలిసి షాజీబ్ పరారయ్యాడని తెలిపింది. రామేశ్వరం కేఫ్‌లో పేలుడు ఘటన జరిగి 42 రోజుల తర్వాత పశ్చిమబెంగాల్‌లో దాక్కున్న ఈ నిందితులను ఎన్‌ఐఎ అరెస్టుచేసింది.

## దిశ ఎన్‌కౌంటర్ కేసు..

# సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార ఘటన అనంతరం జరిగిన నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌పై జస్టిస్ సి ర్పూర్‌కర్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టు సోమవారం నాడు స్టే విధించింది. సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై ఎన్‌కౌంటర్ సందర్భంగా విధుల్లో వున్న పోలీసులతో పాటు దీనిపై విచారించిన రెవెన్యూ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ హైకోర్టులో అప్పీల్ చేయడం తెలిసిందే. దీనిపై విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృ త్వంలోని సింగిల్ బెంచ్ సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై స్టే విధించింది. 2019 నవంబర్ నెలలో దిశ అనే వెటర్నరీ వైద్యురాలిని నలుగురు కామాంధులు దారుణంగా అత్యాచారం చేసి, ఆనక ఆమె శవాన్ని దహనం చేయడం తెలిసిందే. శంషాబాద్ సమీ పంలో దిశ హత్యాచారం జరగగా ఆమె శవాన్ని కామాంధులు అక్కడికి 15 కిలో మీటర్ల దూరంలో గల చటాన్‌పల్లిలో రోడ్డు కింద కల్వర్టు వద్ద పెట్రోల్ పోసి కాల్చివేశారు. మరుసటి రోజు వెలుగు చూసిన ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపి ంది. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి నలుగురు కామాంధులను అరెస్టు చేశారు. కాగా వీరిని తదుపరి విచారణలో భాగంగా పదిహేను రోజుల తరువాత చటాన్‌పల్లికి తీసుకువెళ్లిన సమయంలో నలుగురు నిందితులు ఒక్కసారిగా పోలీసులపై తిరగబడి వారిపై దాడికి దిగారు. దీంతో పోలీసులు ఆత్మరక్షణార్థం వారిపై కాల్పులు జరపగా నలుగురు హతమయ్యారు. హతమైన నలుగురిలో ఇద్దరు మైనర్లు వున్నారని వార్తలు వచ్చినా పోలీసులు దీనిని ఖండించారు. దిశ హత్యాచార ఘటన ఎ ంత సంచలనం రేపిందో ఈ కేసులో నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ కూడా అంతే సంచలనం రేపింది. కాగా ఈ ఎన్‌కౌంటర్‌ను హతుల బంధువులతో పాటు హక్కుల సంఘాలు ఖండించడంతో పాటు విచారణకు డిమాండ్ చేయడంతో సర్కారు అంగీకరించింది. అనంతరం సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సిర్పూర్‌కర్ నేతృత్వంలో రెండున్నరేళ్లకు పైగా విచారించి ఈ ఎన్‌కౌంటర్ బూటకమని తేల్చింది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టులో సవాల్ చేయగా న్యాయస్థానం ఈ నివేదికను నిలుపుదల చేసింది. అయితే దీనిపై ఎన్‌కౌంటర్‌లో హతమైన నలుగురి తర పు బంధువులు, హక్కుల సంఘాల నేతలు సవాల్ చేశారు. ఇదే సమయంలో సిర్పూర్‌కర్ కమిషన్ నివేదిక చెల్లదని, దీనిని వెంటనే నిలుపుదల చేయాలని ఎన్‌కౌంటర్ లో పాల్గొన్న పోలీసులతో పాటు నాటి ఘటనపై విచారించిన షాద్‌నగర్ సిఐ. షాద్‌నగర్ తహసీల్దార్ కూడా హైకోర్టును ఆశ్రయించారు. సిర్పూర్‌కర్ కమిషన్ విచారణ ఏకపక్షంగా వుందని వారి తరపున వారు తెలిపారు. దీనిపై విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై స్టే ఇచ్చింది. దీనిపై తదుపరి విచారణ ఈ నెల 30వ తేదీకి వాయిదా పడింది.

# మహిళలు ఇంటికేపరిమితమని భావించే ఆర్‌ఎస్‌ఎస్

## టెక్సాస్ వర్సిటీ సదస్సులో రాహుల్ గాంధీ



**డల్లాస్(యుస్), సెప్టెంబరు 9:** బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ నిరంతరం మహిళలు ఇంట్లోనే ఉండాలని భావించే ఛాందసవాద సంస్థగా కొనసాగుతోందని, బిజెపికి కూడా అందుకు తీసిపోలేదని లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్ గాంధీ సంచలన వాఖ్యలుచేసారు. అమెరికా పర్యటనలోభాగంగా డల్లాస్‌లో జరిగిన బహిరంగ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌తోపాటు విభిన్న అంశాలన్నింటిపైనా రాహుల్ తనప్రసంగంలో ప్రస్తావించారు. టెక్సాస్ యూనివర్సిటీలో భారత సంతతికి చెందిన ప్రజానీకంనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తన ప్రసంగంలో రాహుల్ ఆర్‌ఎస్‌ఎస్‌పై ప్రత్యేకప్రస్తావన తెచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ భారత్ ఒక ఆలోచనగా భావిస్తుందని, కాంగ్రెస్ బహుళ ఆలోచనల సమాహారంగా ఉంటుందని అందువల్లనే రెండింటిమధ్య భావసారూప్యత వీలుపడదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత బిజెపి అంటే భయం తొలగిపోయిందని ఫలితాల మరునిమిషంలోనే బిజెపి అంటే ఎవ్వరూ భయపడిన స్థితికి వచ్చారని ఆయన అన్నారు. బిజెపి అన్నా ప్రధానిమోడీ అన్నా ఎవ్వరూ భయపడే పరిస్థితి లేదని అన్నారు.ఇండియా కూటమి భారీ విజయం సాధించిందని, కేవలం రాహుల్ గాంధీనో లేక కాంగ్రెస్ పార్టీఓసాధించలేదని,భారత ప్రజలు రాజ్యాంగంపై దాడిచేయడాన్ని అంగీకరించలేదని అన్నారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖీలో కూడా రాహుల్ తన అభిప్రాయాలు నిష్కర్షగా చెప్పారు. కార్మికశక్తిలో మహిళలభాగస్వామ్యం తక్కువగా ఉండటంపై మాట్లాడుతూ భారతీయ పురుషులకు మహిళలంటే చులకనభావమని భారతీయ పురుషుల్లో మహిళల పట్ల హేళనభావం పోవాలని అన్నారు. పురుషుల ఆలోచనాధృక్పథంలో మహిళలు కూడా సమానమే అన్న ధోరణి రావాల న్నారు. అలాగే బిజెపి విపక్షాలమధ్యలో ఈ సైద్ధాం తికపరమైన పోరాటం జరుగుతూనే ఉందని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు మహిళలు కేవలం ఒక నిర్దిష్టమైన పాత్రకు మాత్రమే పరిమితం కావాలని భావిస్తాయని అన్నారు. అంటే వారు ఇంట్లోనే ఉండాలని కోరు కుంటారని, వంటచేసి ఎక్కువగా మాట్లాడకూడదని భావిస్తారని అదే కాంగ్రెస్ పార్టీ అయితే పురుషులతో సమానంగా మహిళలు వృద్ధిలోకి రావాలని కోరుకుంటుందని రాహుల్ పేర్కొన్నారు. చైనాతోపోలిస్తే భారత్‌లో నిరుద్యోగం మరింతగా ఉందనిఅన్నారు. పశ్చిమ ప్రపంచం తోపాటు భారత్‌లోకూడా ఉద్యోగ సమస్య ఉందని, ప్రపంచంలో మెజార్టీ దేశాలకు ఉపాధి సమస్యలు లేవని ప్రత్యేకించి వియత్నాంలో అయితే అసలు ఉపాధి సమస్య అనేదే ఉండదని అన్నారు. అదే ఇపుడు చైనాను తీసుకుంటే ప్రపంచం ఉత్పత్తిరంగాన్నే శాసిస్తోందని గుర్తుచేసారు. అమెరికా, యూరోప్, భారత్‌లు కూడా ఉత్పత్తిరంగాన్ని పెంచుకోవాలన్న భావననే వదిలేసాయి. గంపగుత్తగా చైనా టేకోవర్‌చేసిందని అన్నారు. ఉత్పత్తిరంగం పెరిగితే ఉపాధి పెరుగుతుందని ఆయన అన్నారు. ఇపుడు మనం ఏంచేస్తున్నామో అదే పాశ్చాత్య ప్రపంచం కూడా చేస్తోందని అన్నారు. అమెరికన్లు కూడా అదేచేస్తారని, పవాశ్చాత్య ప్రపంచం ఏంచేస్తుందో మనం వినియోగరంగాన్ని ప్రోత్సహిస్తున్నామని అయితే ఉత్పత్తిరంగంపెరగనిదే ఉపాధికల్పన ఎలా సాధ్యం అవుతుందని రాహుల్ గాంధీ ప్రశ్నలువేసారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. భారత్‌ప్రతిష్ట మంటగలిపేందుకే రాహుల్ విదేశాలు పర్యటిస్తున్నారని మండిపడ్డారు. చైనా కమ్యూనిస్టుపార్టీతో రాహుల్ ఎం ఒయు చేసుకున్నారనిఎద్దేవాచేసింది. రాహుల్ విభజించు పాలించు సిద్ధాం తం అంటేనే ఎక్కువ మక్కువ చూపిస్తారని మండిపడ్డారు.



## ఇంటర్ కాంటినెంటల్ కప్ గెలిచిన సిరియా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్ 9:** గచ్చిబౌలి స్టేడియంలో ఇంటర్ కాంటినెంటల్ కప్(4వ ఎడిషన్) 2024 విజేతలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రాత్రి అభినందించారు. ఇంటర్ కాంటినెంటిల్ కప్‌ను సిరియా గెలుచుకుంది. విజేతలకు కప్‌ను సిఎం బహూకరించారు. ఈనెల 3న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. చివరి రోజున ఇండియా వర్సెస్ సిరియా మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది.

## తెలంగాణలో అభివృద్ధి పనులకు సహకరించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్9:** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. కేంద్రం చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సహకరించాలని అందులో కోరారు. తెలంగాణలో రైల్వేలు,మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు సహకారం ఉండాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్,చర్లపల్లి రైల్వే టెర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మౌలిక వసుతుల అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించి పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందని పేర్కొ న్నారు. కొత్త రైల్వే లైన్లు,డబ్లింగ్,ట్రిప్లింగ్,క్వాడ్రప్లింగ్‌తో పాటు లైన్ల ఎలెక్ట్రి ఫికేషన్ పనులు,40కిపైగా స్టేషన్ల అభివృద్ధి జరుగుతున్నాయన్నారు.

# యువకుడి ఆత్మహత్యాయత్నం

## స్పందించి కాపాడిన పోలీసులు



అఖిల్

**బేగంపేట సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో భార్యా భర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సమయంలో యువ కుడు హటాత్తుగా తన వెంట తెచ్చుకున్న పెట్రో లు బాటిల్‌ను మీద పోసుకుని అంటించుకుని ఆత్మ హత్యకు యత్నించిన ఘటన సోమవారం సాయంత్రం బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఈ సంఘటనతో అప్రమ త్తమైన మహిళా పోలీసుస్టేషన్ ఇన్స్‌పెక్టర్ వెం టనే యువకుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తర లించడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ సంఘటనపై మహిళా పోలీసుల ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.తుకారంగేట్ కు చెందిన అఖిల్ (28),సరితలు ప్రేమించుకుని 2019నవంబరు 10వ తేదీన ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకు న్నారు.వీరికి 5సంవత్సరాల వయసు ఉన్న కుమార్తె ఉంది.అయితే భార్యభర్తల మధ్య మనస్పర్ధలు తలెత్తడంతో తరచూ గొడవలు పడుతుండేవారు.ఈ క్రమంలో భర్త తనను వేధింపులకు గురిచేస్తున్నాడంటూ ఇటీవల భార్య సరిత తుకారంగేట్ పోలీసులు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.తుకారం గేట్ పోలీసులు కేసును బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్ కు బదిలీ చేసారు.ఈ క్రమంలో సోమవారం భార్యా భర్తలను మహిళా పోలీస్‌స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్‌కు పిలిచారు.అప్పటికే అఖిల్ తన వెంట సీసాలో పెట్రోలు తెచ్చుకుని తాను ధరించిన జర్కిన్ జేబులో దాచుకున్నాడు.కౌన్సిలింగ్‌లో భాగంగా పోలీసులు మందలించడంతో తన భార్య తనపై అకారణంగా ఫిర్యాదు చేసిందని ఆరోపిస్తూ తన వెంట తెచ్చుకున్న పెట్రోలును ఒక్కసారిగా బయటకు తీసి జర్కిన్ పై పోసు కుని నిప్పటించుకున్నాడు.జర్కిన్ ఉండటం,సకాలంలో పోలీసులు అడ్డుకోవడంతో మెడ భాగంలో 15శాతం మాత్రం స్వల్పంగా గాయాల య్యాయి. అప్రమత్తమైన మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ గాయపడిన అఖిల్‌ను వెంటనే ఆసుపత్రికి పంపించారు.గాంధీ ఆస్పత్రిలో అఖిల్ చికిత్స పొందుతున్నాడు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయచందర్ తెలియజేసారు.




జితేందర్‌తో భేటీ అయిన ఎసిబి కొత్త బాస్ విజయ్ కుమార్

# డిజిపి జితేందర్‌తో ఎసిబి బాస్ విజయ్ కుమార్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఎసిబి నూతన బాస్ విజయ్ కుమార్ డిజిపి జితేందర్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీసు క్రీడలు, సం క్షేమ విభాగం అదనపు డిజిగా వున్న విజయ్ కుమార్‌ను సర్కారు ఎసిబి బాస్‌గా నియమించడం తెలిసిందే. ఆయన ఆదివారం నాడు బాధ్యతలు కూడా చేబట్టారు. ఎ సిబి బాస్‌గా బాధ్యతలు చేబట్టిన తరువాత విజయ్ కుమార్ డిజిపి జితేందర్‌ను కలిశారు. కాగా ఎసిబి బాస్‌గా వున్న ఉన్నతాధికారి తొలిసారిగా పోలీసు శాఖకు బాస్‌గా వున్న డిజిపిని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పసుపు ప్యాకెట్లలో గంజాయి అమ్మకాలు

## పట్టుపబడిన నిందితురాలు

## అవాక్కైన ఎక్సైజ్ పోలీసులు

**అప్జల్‌గంజ్,సెప్టెంబర్ 9ప్రభాతవార్త:** గంజాయిన్ని పసుపు ప్యాకెట్లలో పెట్టి వీధి,వీధిన అమ్మకాలు చేస్తున్నారు. విశ్వసనీయన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి ఆవు,పసుపు ప్యాకెట్ల పేరుతో లోపల గంజాయి పెట్టి జోరుగా అమ్మకాలు చేస్తున్న వ్యాపారులను పట్టుకోవడంతో సిటి పోలీసులు,ఎక్సైజ్ పోలీసులను షాకు గురిచేసింది. ఈ సంఘటన హైద రాబాద్‌లోనే వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చిన విశ్వసనీయమైన సమాచారం మేరకు ప్రత్యేక నిఘా పెట్టి కిరాణా షాపులో పసుపు ప్యాకెట్లలో గంజాయి పెట్టి అమ్మకం చేస్తుండగా నేహాను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఎంటో తెలుసా అట్లాస్ టర్నరిక్ పౌడర్ అనే పేరుతో గంజాయి వ్యాపారం చేస్తు న్నట్లు పోలీసుల విచారణ తేలింది.ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులే ఇలాంటి దందా చూసి షాకు అయ్యారు. ఎవరైనా పసుపుప్యాకెట్ అంటే లైట్ తీసుకుంటారని పసుపు ప్యాకెట్లలో గంజాయిన్ని పెట్టి అమ్మకాలు చేస్తుందన్నారు.ప్రస్తుతం ఆమెకు పెద్ద వ్యాపారంగా మారింది. దాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి పి.తిరుపతి యాదవ్,ఎస్‌ఐ నాగరాజ్‌తోపాటు సిబ్బంది కలిసి గంజాయి పసుపు ప్యాకెట్‌లో 10గంజాయిప్యాకెట్లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 'కాంత' షూటింగ్ షురూ

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ కొలాబరేషన్లో మోస్ట్ ఎవైటెడ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్ 'కాంత' హైదరాబాద్‌లోని రామనాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. విక్టరీ వెంకటేష్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ కొలాబరేషన్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి రెండు క్రియేటివ్ పవర్‌హౌస్‌లను ఒకచోట చేర్చింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్‌కు జోడిగా భాగ్యశ్రీ నటిస్తున్నారు. సముద్రఖని కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణకు కూడా ప్రారంభమైంది.1950 మద్రాస్ డ్రాప్‌లో హ్యూమన్ రిలేషన్స్, సోషల్ ఛైంజెస్‌ని ఎక్స్‌ప్లోర్ చేసే గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా ఈ సినిమా వుండబోతోంది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ, కాంత కోసం వేఫేరర్ ఫిల్మ్‌తో భాగస్వామ్యం కావడం ఈ ప్రాజెక్ట్‌కి కొత్త డైమెన్షన్‌ని యాడ్ చేసింది. క్వాలిటీ సినిమా పట్ల మా విజన్ ఒకేలా వుంటుంది. సురేష్ ప్రొడక్షన్స్ 60వ యూనివర్సరీని పురస్కరించుకుని, స్పిరిట్ మీడియాతో కొత్తశకానికి నాంది పలికేందుకు పర్ఫెక్ట్ మూవీ 'కాంత'. అన్నారు. హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, 'స్పిరిట్ మీడియాతో 'కాంత'తో జర్నీ ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉన్నాను. ఇది మానవ భావోద్వేగాల లోతులను ఆవిష్కరించే అందమైన లేయర్డ్ కథ. ఒక నటుడికి పెర్ఫార్మెన్స్ చేయడానికి చాలా స్కోప్ ఇస్తుంది. ఈ సినిమాకి ప్రాణం పోసినందుకు నేను థ్రిల్ అయ్యాను' అన్నారు. డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ మాట్లాడుతూ, ఇటువంటి ప్రతిభావంతులైన నిర్మాతలు, క్రియేటివ్ టీంతో కలిసి పని చేయడం ఆనందంగా వుంది. కాంతతో, మేము ప్రేక్షకులను గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పని చేస్తున్నాం అన్నారు. ప్రశాంత్ పొట్లూరి, రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, జోమ్‌వర్గీస్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టెక్నికల్‌గా టాప్ లెవల్‌లో వుండబోతోంది. డాని శాంచెజ్ లోపెజ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జాను సంగీతం సమకూరుస్తున్నారు. రామలింగం ఆర్ట్ డైరెక్టర్, రైటర్ తమిళ్ ప్రభ. లెవెల్లిన్ ఆంథోనీ గొన్సాల్వేస్ ఎడిటర్. ఈ చిత్రం తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. త్వరలోనే ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియ జేయనున్నారు మేకర్స్. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్.



# మత్తువదలరా2" థియేట్రికల్ ట్రైలర్

బ్లాక్‌బస్టర్ మత్తువదలారాకు సీక్వెల్ 'మత్తువదలరా2' హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్, టీజర్, ప్రమోషనల్ సాంగ్ ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రానికి నిర్మించారు. ఈ రోజు రెబల్‌స్టార్ ప్రభాస్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హెచ్‌ఈ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్లుగా పనిచేస్తున్న శ్రీ సింహ, సత్య, వారు పట్టుకున్న కిడ్నాపర్ల నుండి డబ్బును గుంజుతుంటారు. అనుకోకుండా జరిగిన ఓ మర్డర్‌తో వారి జీవితం మలుపు తిరుగుతుంది. స్పెషల్‌టీం వారిని కోల్డ్ బ్లడెడ్ మర్డర్స్‌గా నమ్మి వెంటపడుతుంది. దర్శకుడు రితేష్ రానా సీక్వెల్‌కోసం మరొక అద్భుతమైన నేపథ్యాన్ని ఎంచుకున్నాడు. ప్రతి పాత్రకీ రోల్ ప్లే చేస్తుంది. నెరేటివ్ రేసీ అండ్ క్రేజీగా ఉంటుంది. స్లేవ్ డ్రగ్ కాన్సెప్ట్ యూనిక్ టర్న్‌ని యాడ్ చేస్తోంది. ముఖ్యంగా, టీవీ సీరియల్ ఎపిసోడ్‌లు హిలేరియస్‌గా అలరించింది. శ్రీ సింహ కోడూరి, సత్యపాత్రలు మోస్ట్ ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఫరియా అబ్దుల్లా, సునీల్, అజయ్ ప్రజెన్స్ నెరేటివ్‌కి అదనంగా ఉత్సాహాన్ని, క్రేజీని తెస్తుంది. రోహిణి, ఝాన్సీ సీరియస్ రోల్స్‌లో కనిపించారు. సినిమాటోగ్రాఫర్ సురేష్ సారంగం, సంగీత దర్శకుడు కాలభైరవ ఎడిటర్ కార్తీక శ్రీనివాస్ ఆర్ కలిసి వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అందించారు. ఓవరాల్‌గా సెప్టెంబర్ 13న విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ మరింతగా అంచనాలని పెంచింది.


తారాగణం: శ్రీ సింహకోడూరి, సత్య, ఫరియా అబ్దుల్లా, సునీల్, వెన్నెలకిషోర్, అజయ్, రోహిణి, రాజా చెంబోలు, ఝాన్సీ, శ్రీనివాస్‌రెడ్డి, గుండు సుదర్శన్.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రితేష్ రానా, బ్యానర్లు: క్లాప్ ఎంటర్‌టైన్మెంట్ అండ్ మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: చిరంజీవి (చెర్రీ) అండ్ హేమలత, సంగీతం: కాలభైరవ, డిఓపి: సురేష్ సారంగం, సహ రచయిత: తేజఆర్, అసిస్టెంట్ రైటర్: సాయి సోమయాజులు, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: నార్ని శ్రీనివాస్, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్‌చున్ అంజి, లిరిసిస్ట్: ఫరియా అబ్దుల్లా, వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: జూలూరి అనిల్‌కుమార్, మోషన్ గ్రాఫిక్స్/ విజువల్ ఎఫెక్ట్స్: ఎఆర్‌కె డబ్ల్యూ ఆర్ఎక్స్, స్టిల్స్: నిఖిల్ వైహెచ్‌ఎస్, పబ్లిసిటీ డిజైన్స్: శ్యామ్ పాలపర్తి, మేకప్ చీఫ్ కొండా రమేష్, మార్కెటింగ్: ఫస్ట్‌షో, పబ్లిసిటీ: బాబా సాయికుమార్ మామిడిపల్లి, పీఆర్వో: వంశీ -శేఖర్, కాస్ట్యూమ్ డిజైనర్: తేజ ఆర్.



# 'ప్రొడక్షన్ నం 58 పొల్లాచ్చి' షెడ్యూల్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి వెంకీఅనిల్03 ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై నిర్మిస్తున్న ఈ మూవీ పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తయింది. 30 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో, మేకర్స్ లీడ్ యాక్టర్స్‌పై, పాటలు, యాక్షన్ పార్ట్‌తో కూడిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా సెట్‌లోని ఛీర్ ఫుల్ ఎట్మాస్ఫియర్ చూపించే గ్లింప్స్ ద్వారా అందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియచేశారు. మేకింగ్ విడియోలో వెంకటేష్ సంప్రదాయ దుస్తులలో కళ్లద్దాలతో కనిపిస్తుండగా, ఐశ్వర్య రాజేష్, అతని భార్య పాత్రలో, క్లాసిక్ చీరను ధరించింది. మీనాక్షి చౌదరి, ఎక్స్ లవ్ మీనాక్షి పాత్రలో మోడరన్ అవాతర్‌లో కనిపించింది. మున్నార్ దగ్గర ఇంటర్వెల్ సీక్వెన్స్ చిత్రీకరించారు దర్శకుడు అనిల్ రావిపూడి. ఈ విడియో అనేక ఆనందమైన క్షణాలను కలిగిఉంది. ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా విడుదల కానుందని టీం చెప్ప డంతో వీడియో ఎండ్ అవు తుంది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ ట్రై యాంగిల్ క్రైమ్ డ్రామాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటింగ్ నిర్వహిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్ వి వెంకట్ యాక్షన్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్‌గౌడ్, పమ్మిసాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి.



# 'సారంగపాణి జాతకం' షూటింగ్ పూర్తి

జెంటిల్‌మన్, సమ్మోహనం వంటి విజయవంతమైన సినిమాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఇటీవల ప్రియదర్శి బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం'. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖ పరిసర ప్రాంతాల్లో 5 షెడ్యూళ్లలో సినిమా పూర్తి చేశాం. ఈ నెల 12 నుంచి డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. నాకు ఎప్పటి నుంచో పూర్తి స్థాయి వినోదాత్మక సినిమా తీయాలని ఉండేది. మా సంస్థలో జంధ్యాల డైరెక్షన్‌లో ఓ సినిమా చేయాలని అనుకున్నాను. కానీ కుదరలేదు. ఆయన మా సంస్థలో రెండు విజయవంతమైన చిత్రాలకు డైలాగ్స్ రాశారు అన్నారు. తారాగణం: ప్రియదర్శి, రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్.



# 'గేమ్ ఛేంజర్' మూవీ నుంచి సెకండ్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ మీదున్న అంచనాలు రో జురోజుకీ పెరుగుతున్నాయి. అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ జీ స్టూడియోస్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న విషయం విదితమే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. మూవీ నుం ఇప్పటికే వదిలిన పోస్టర్స్, జరగండి జరగండి సాంగ్ వస్తోన్న అప్ డేట్లతో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా ఈ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సెప్టెంబర్ నెలలో సినిమా నుంచి మరో సాంగ్‌కి సంబంధించిన అప్‌డేట్ ఇవ్వబోతున్నట్లు మేకర్స్ తెలియ చేశారు. ఇప్పటిగే గేమ్ ఛేంజర్ నుంచి తమన్ సంగీత సారథ్యంలో వచ్చిన జరగండి జరగండి సాట ఎంత సెన్సేషన్ అయ్యిందో అంద రికీ తెలిసిందే. తాజాగా వినాయక చవితికి ఇచ్చిన అప్‌డేట్ పోస్టర్, అందులోని న్యూస్ అభిమానులు సహా అందరిలోనూ మరింత ఉత్సాహాన్ని నింపేలా ఉంది. పోస్టర్‌ను గమనిస్తే, తలకు ఎర్రటి టవల్ చుట్టుకుని స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రామ్ చరణ్, ఆయన బ్యాగ్రౌండ్‌లను గమనిస్తే, ఉత్సవంలో వేషధారణ చేసుకున్నట్లు ఉండేలా కొందరు ఉన్నారు. అందరూ సంతోషంగా డాన్స్ చేస్తూ కనిపిస్తున్నారు.






# '35 - చిన్న కథ కాదు' సక్సెస్ హ్యాపీ

నివేదథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన ఫీల్ గుడ్, హోల్సమ్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు' .సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజి నల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి ఈమని రైటర్ డైరెక్టర్. సెప్టెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హల్సమ్ ఎంటర్‌టైన్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్యూటీఫుల్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈ సందర్భంగా మూవీ టీం థాంక్స్ మీట్‌ని నిర్వహించింది. ప్రెస్‌మీట్‌లో మూవీ ప్రజెంటర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, '35 -చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నిదేదథామస్ అద్భుతంగా నటించింది. పెర్ఫారెన్స్‌తో ఆశ్చర్యపరిచి తన భుజాలపై సినిమాని ముందుకు తీసుకెళ్లింది. తనతో వర్క్ చేయడం హానర్‌గా వుంది. సురేష్ ప్రొడక్షన్ పిట్ట గోడ ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. 35లో తన నటన సర్‌ప్రైజ్ చేసింది. మంచి కథలు చేయాలనే తపన ఇంకా ముందుకు తీసుకెళుతుంది. మీడియాకి థాంక్‌యూ అని అన్నారు. హీరోయిన్ నివేదథామస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాని అద్భుతంగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు, మీడియాకి, అందరికీ థాంక్‌యూ. మేము చాలా థియేటర్స్ విజిట్ చేశాం. అన్ని చోట్ల సినిమా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచుతోంది. అడియన్స్ అందిరికీ థాంక్. ఈ సక్సెస్ ఇక్కడినుంచి మొదలైంది. మేము పర్సనల్‌గా వచ్చి ఆడియెన్స్‌కిథాంక్స్ చెపుతాం. అందరికీ థాంక్‌యూ అని అన్నారు.విశ్వదేవ్ మాట్లాడుతూ, ఒక మంచి సినిమా వస్తే ఆడియన్స్, మీడియా ఎంతగొప్పగా సపోర్ట్ చేస్తారో '35 – చిన్న కథ కాదు'తో ప్రూఫ్ అయింది. థియేటర్స్ ఫుల్ అయిపోతున్నాయి. థియేటర్స్‌లో ఫెస్టివల్‌లా వుంది. యాక్టర్‌గా నాకు ఫస్ట్ సక్సెస్ వచ్చింది. నా ఫ్యామిలీ చాలా ఎమోషనల్ అయింది. నివేద, నందు, సృజన్, సిద్ధార్థ్ అందరికీ థాంక్ యూ మీ సపోర్ట్ ఇలానే ఉండాలని అన్నారు.



# 'సుబ్రహ్మణ్య' ఫస్ట్‌లుక్

పాపులర్ యాక్టర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి. రవిశంకర్ దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్య' సినిమాతో తన కుమారుదు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి ప్రవీణ కడియాల, శ్రీమతి రామలక్ష్మి సమర్పణలో ఇటీవల విడుదల చేసిన ప్రీ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది.వినాయక చతుర్థి సందర్భంగా సుబ్రహమణ్య నిర్మాతలు ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కన్నడ సూపర్‌స్టార్ డా. శివరాజ్‌కుమార్ లాంచ్ చేసిన పోస్టర్‌లో అద్వాయ్‌ని టైటిల్ రోల్‌లో సుబ్రహ్మణ్యగా పరిచ యం చేశారు. పొడవాటి జుట్టు, గడ్డం, స్పెషల్ డిజైన్ చేసిన అవుట్ ఫిట్స్‌లో అద్వయ్ అద్భుతంగా కనిపించారు. తన లుక్స్‌లో ఇంటన్సిటీ కనిపిస్తోంది. విజువల్ ట్రీట్‌లా వున్న ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే 60% నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ముంబయిలోని ప్రముఖ రెడ్ చిల్లీస్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నాయి. ముంబై, హైదరా బాద్, బెంగళూరు, చెన్నై నుంచి ప్రముఖ స్టూడియోలలో విఎఫ్ఎక్స్ అండ్ సిజిఐ పనులు జరుగుతున్నాయి. సుబ్రహ్మణ్య సినిమా టెక్నికల్‌గా ఉన్నతంగా ఉండబోతుంది. దీనికి టాప్ నాచ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కెజిఎఫ్, సాలర్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, విఘ్నేష్ రాజ్ సినిమాటో గ్రాఫర్. విజయ్‌కుమార్ ఎడిటర్. సప్తసాగరదాచే అండ్ చార్లీ 777 ఫేమ్ ఉల్లాస్ హైదూర్ ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. పాన్ ఇండియా మూవీ సుబ్రహ్మణ్య తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# 'ఎఆర్ఎమ్' అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా

స్టార్ హీరో టోవినో థామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా పాంటసీ ప్రాజెక్ట్ 'ఎఆర్ఎమ్'తో ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడానికి సిద్ధంగా వున్నారు. టోవినో థామస్ 50మైల్‌స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. డెబ్యుటెంట్ జితిన్ లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్‌ఫేమ్స్, యుజిఎమ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. 'ఎఆర్ఎమ్' సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో టోవినో థామస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఇది మీ 50 మైల్‌స్టోన్ మూవీ .. ఈ ప్రాజెక్ట్ ఎలా మొదలైంది?**
స్మాల్ యాక్టర్ కెరీర్ ప్రారంభించాను. సపోర్టింగ్, కామెడీ విలన్ రోల్స్ చేశాను. 2016 నుంచి లీడ్ రోల్స్ చేస్తున్నాను. యాక్టర్ కావాలనేది నా డ్రీం. ఇప్పుడా డ్రీంలో జీవిస్తున్నాను. ఇందులో మూడు పాత్రలు ఇష్టమై అయితే దొంగగా కనిపించే మణి పాత్ర కొంచెం ఎక్కువ ఇష్టం. చాలా పాషనేటింగ్ క్యారెక్టర్ అది తను చాలా కాన్ఫిడెన్స్‌గల దొంగ ఆడియన్స్ ఆ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు.

**మీరు ఆరు నెలల్లో కళరి ఫైట్ నేర్చుకున్నారా?**
ఆరునెలల్లో కళరి నేర్చుకోవడం అనేది పెద్ద మాట. ఆరు నెలలు కళరి ఫైట్ ప్రాక్టీస్ చేశాను. కొన్ని బేసిక్స్‌పై అవగాహన వచ్చింది.

**ఇంత పెద్ద స్కేల్‌వున్న సినిమాకి డెబ్యుటెంట్ డైరెక్టర్‌పై నమ్మకం వుంచడం గురించి?**
జితిన్ లాల్‌తో నాకు ఎనిమిదేళ్ళుగా జర్నీ వుంది. తను చెప్పిన స్క్రిప్ట్ అద్భుతంగా వుంది. నా కెరీర్‌లో 80 శాతం సినిమాలు కొత్తదర్శకులతోనే చేశాను. పరస్పర నమ్మకంతోనే ఇది సాధ్యపడుతుంది.

**ఎఆర్ఎమ్‌లో ఎదురుకున్న ఛాలెంజింగ్ ఏమిటి?**
సినిమా చూసినప్పుడు మీకు అర్థమౌతుంది. ఇందులో చాలా ఫైట్స్ సీక్వెన్స్‌లు వున్నాయి. క్యారెక్టర్ స్విచస్ వుంటాయి. మేకప్‌కే చాలా సమయం పట్టేసేది. చాలా లోకెషన్స్‌లో షూట్ చేశాం. క్యారెక్టర్‌కోసంచాలాప్రిపేర్ అయ్యాను. నోట్స్ రాసుకున్నాను. అవన్నీ హెల్ప్ అయ్యాయి.

**కృతిశెట్టి క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**
ట్రైలర్‌లో మూడు డిఫరెంట్ లవ్‌స్టోరీస్ కనిపించాయి. ఈ ప్రేమకథల్లో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి అద్భుతంగా నటించారు.

**త్రీడీ రిలీజ్ చేయడం గురించి?**
ఈ సినిమాకి ఇమాజినరీ ఫిక్షనల్ వరల్డ్‌ని క్రియేట్ చేశాం. అందరినీ కకథలో లీనం చేయడం కోసం త్రీడీ చాలా హెల్ప్ అవుతుంది. ఇంగ్లీష్ స్పానిస్ భాషల్లోనకూడా విడుదల చేస్తున్నాం. దాదాపు ముప్పై భాషల్లో సబ్ టైటిల్స్ వేస్తున్నాం.

**యూనివర్శల్‌గా కనెక్ట్ అయ్యే సినిమా. ఎఆర్ఎమ్ టైటిల్ గురించి?**




ఎఆర్ఎమ్ .. 'అజాయంతే రండం మోషణం'. అజయన్ రెండో దొంగతనం అని దీని అర్థం. మిగతాభాషల వారికి ఈ పేరు పలకడం కాస్తా కష్టం.

# ఇ-ఫాస్టింగ్ అవసరమే !



**డైటింగ్ కోసమో, భక్తి పేరుతోనో అప్పుడప్పుడూ ఓ పూట అయినా ఉపవాసం చేస్తుంటాం. అలానే మన మానసిక ఆరోగ్యం కోసం వారంలో ఓ రోజు ఈ-ఉపవాసమూ చేయమంటున్నారు నిపుణులు. అసలేమిటిది? ఎందుకో తెలుసుకుందామా!**

ఆ మధ్య మధ్యప్రదేశ్ బేగంగంజ్ ప్రాంతంలో కొందరు జైనులు.. పర్యూషణ్ పర్వ్ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజు డిజిటల్ ఫాస్టింగ్ చేశారు. ఆధ్మాత్మిక భావనలో గడిపేశారు. ఆత్మశుద్ధి చేసుకోగలగడం, ఆత్మ పరిశీలనకు అవకాశం కలగడంతోపాటు ఆధ్యాత్మికంగా తమను తాము మెరుగుపర్చుకోవడానికి అవకాశముంటుందని ఈ ప్రయోగం చేశారట.

**అసలేంటిది:** కొన్ని గంటలు లేదా ఓరోజు పూర్తిగా ఎలక్ట్రానిక్ వస్తువులు, గ్యాడ్జెట్లకు దూరంగా ఉండటమే ఈ-ఫాస్టింగ్! దీనివల్ల ఒత్తిడి అదుపులో ఉంటుంది. అశాంతి ఆమడ దూరం పారిపోతుంది. అందుకే, నెలలో కనీసం రెండు రోజులైనా దీన్నిపాటించాలంటున్నారు నిపుణులు.

**ఏం చేద్దాం ...** ఈ ఫాస్టింగ్‌కు అలవాటు పడటం అంత సులువేం కాదు. ముందు మీ రోజువారీ అవసరాలేంటి? ఎలక్టానిక్ వస్తువులైన ఫోన్, ల్యాప్‌టాప్, స్మార్ట్ వాచ్.. ఇలా ఏదీ లేకుండా ఉండగలమా లేదా? అన్నది గమనించుకోండి. దానికి కొన్ని రోజుల ముందు నుంచే చిన్నగా ఒక్కో అలవాటునీ తప్పించుకోండి. ఉదయం నిద్ర లేవడానికి గడియారంలోనే అలారం పెట్టండి. ఫోన్‌లో కాలక్షేపానికి వినియోగించే అనవసరమైన యాప్స్‌ను తొలగించండి. సామాజిక మాధ్యమ ఖాతాలను సైన్‌అవుట్ చేసేయండి.

**ప్రయోజనాలెన్నో..** నిద్రలేచిన వెంటనే ఫోన్ లేకుండా.. ఆరుబయట అందాలను ఆస్వాదించొచ్చు. నులివెచ్చని సూర్యోదయాన్ని చూస్తూ కాఫీ తాగుతూ ఉల్లాసంగా గడిపేయొచ్చు. చిన్న చిన్న స్ట్రెచ్‌లు, నడక, యోగాసనాలు ప్రయత్నిస్తూ శరీరాన్ని దృఢంగా ఉంచుకోవచ్చు.

- ఆపై రోజువారీ ప్రణాళిక చేసుకోవడం, సకాలంలో పనులు పూర్తిచేయడం వంటివన్నీ చకచకా పూర్తయిపోతాయి.
- పత్రికలు, మ్యాగజీన్‌లు చదవండి. చుట్టుపక్కల వారితో మాట్లాడండి. ఇవన్నీ మీకో కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి. అదీ లేదంటే ఆసక్తి ఉన్న మరో అంశంపై దృష్టిపెట్టండి.
- విరామమో, విశ్రాంతో అంటూ.. గ్యాడ్జెట్స్‌తో గడిపేసిన మీరు కుటుంబానికి తగిన సమయం కేటాయించి ఉండకపోవచ్చు. ఇందుకు ఈ టైమ్‌ని వాడండి. కలిసి భోజనం చేయండి. అంతా కలిసి ఆటలాడండి. ఇవన్నీ మీలో ఆందోళనల్ని దూరం చేస్తాయి. ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. నిద్రలేమి సమస్యను తగ్గించి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. □

# పూల అమ్మకంతో రూ.80 కోట్లు !



**మల్లెపూలు దుబాయిలో ఎవరు కొంటారు?... వ్యాపారం మొదలు పెట్టినప్పుడు ఆమెకు వచ్చిన విమర్శ ఇది. ఆ మాటలు పట్టించుకుని ఉంటే ఆవిడ కూడా ఓ సాధారణ పూల వ్యాపారిలా మిగిలి ఉండేవారేమో! కానీ, సవాళ్లనే మెట్లు ఎక్కుతూ, అనుభవాల్నే ఊహతంగా మలుచుకున్నారామె. కాబట్టే, పూలతో రూ.80 కోట్లు టర్నోవర్ అందుకుంటున్నారు 'శ్రీ వెన్‌గార్డ్ ఎక్స్‌పోర్ట్స్' కంపెనీ వ్యవస్థాపకురాలు ఉమాశంకరి. ఆ అనుభవాలు మనతో పంచుకున్నారిలా..**

మాది కేరళలోని పాలక్కాడ్. 1997 వివాహమయ్యాక నా భర్త సేతుమాధవన్ ఊరైన దిండుక్కల్‌కు వచ్చేశాను. ఆయన ఎలక్ట్రికల్ వస్తువులు విక్రయించేవారు. కానీ కొన్ని కారణాల వల్ల దాన్ని కొనసాగించలేకపోయారు. అప్పుడు కోయంబత్తూరులో పూలవ్యాపారం జోరుగా సాగుతుండేది. దాంతో మేమూ అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నాం. పూల వ్యాపారం గురించిన ఓనమాలు అక్కడే నేర్చుకున్నాను. 2000వ సంవత్సరంలో రూ.5 లక్షల పెట్టుబడితో దిండుక్కల్‌లో పూల ఎగుమతి వ్యాపారాన్ని ప్రారంభించాను. అప్పట్లో పూలను తమిళనాడు నుంచి ఎగుమతి చేసేవారెవరూ లేరు. దుబాయిలో తెలిసిన వ్యాపారులు ఉండడంతో అక్కడికే వీటిని ఎగుమతి చేయాలనుకున్నాం. మొదాట్లో 30 కిలోల మల్లెపూలను మాలకట్టి వెదురుబుట్టల్లో పేర్చి దుబాయికి పంపించేవాళ్లం. దుబాయిలో మల్లెపూలు ఎవరు కొంటా'రని చాలామంది ఎగతాళిగా మాట్లాడారు. అవేమీ పట్టించుకోలేదు. ఒక్కో సవాలు దాటుకుంటూ అనుభవం పెంచుకోవడానికి రెండేళ్లు పట్టింది.

**ఐదు ప్యాకింగ్ హౌస్‌లతో...** మల్లెపువ్వు జీవిత కాలం చాలా తక్కువ. దాంతో అవి త్వరగా వాడిపోయేవి. అప్పుడే ఎలాగైనా తాజా పూలను గమ్యస్థానానికి చేర్చాలనుకున్నాం. దీనికోసం ముందు మల్లె మొగ్గలను సాధారణ నీటిలో నానబెడతాం. ఆ తరవాత ఐస్‌క్యూబ్‌లు వేసిన చల్లటి నీటిలో ఒకసారి వేసి తీస్తాం. దీని వల్ల మొగ్గలు త్వరగా వికసించకుండా ఉంటాయి. అంతేకాదు, సూర్యోదయానికి ముందు తెంపిన, నాణ్యమైన మొగ్గలను మాత్రమే స్థానిక రైతుల నుంచి కొంటాం. వీటన్నింటివల్లా మల్లెపూలను తాజాగా గమ్యస్థానానికి చేర్చడంలో విజయవంతమయ్యాం. దాంతో మిగిలిన రకాల పువ్వులూ పంపాలని ఆర్డర్లు వచ్చాయి. మల్లె, చామంతి, బొండుమల్లి, సంపంగి, తామర, గులాబీ.. వంటి పూలను సింగపూర్, మలేషియా, అమెరికా వంటి దేశాలకూ ఎగుమతి చేయడం ప్రారంభించాం. హోసూర్, ఊసిలంబట్టి, నిలకోట్టై, సత్యమంగలం, కర్ణాటకల్లో ప్యాకేజింగ్ హౌస్‌లు ఏర్పాటుచేసుకున్నాం. ఇక్కడి నుంచే విడిపూలు, మాలలుగా కట్టిన వాటిని దగ్గర్లో ఉన్న విమానాశ్రయానికి తీసుకెళ్లి వెంటనే ఎగుమతి చేసేస్తాం. దుబాయికి సాయంత్రం వేళల్లోనే పూలు పంపిస్తాం. అక్కడ తనిఖీలు ముగిసి తెల్లవారు జామునకు షార్జాకు చేరుకుంటాయి. అదే అమెరికాకు పంపాలంటే మాత్రం రెండు రోజులు పడుతుంది. దానికి తగ్గట్టుగా థర్మాకోల్ బాక్స్‌ల్లో మధ్యన, అడుగున ఐస్‌క్యూబ్స్ పెట్టి పువ్వులను ప్యాక్ చేస్తాం. దుబాయి, అమెరికాకు కలిపి వారానికి



20-24 టన్నులు చొప్పున పంపిస్తున్నాం. ప్రస్తుతం 10 ఎకరాల్లో మల్లెపూలను సాగు చేస్తున్నాం. మనదేశంలో అయితే, పెళ్లిళ్లకూ, ఆలయ వేడుకలకూ, ఆర్డర్లు ఎక్కువగా వస్తుంటాయి. ఏడాది మొత్తం వ్యాపారం జరుగుతూనే ఉంటుంది. రూ.80 కోట్ల టర్నోవర్‌కి చేరుకున్నాం. ప్యాకింగ్, డెలివరీ పనులు నేను చూసుకుంటే, పూల కొనుగోలు మావారు చూసుకుంటారు. పార్ట్‌టైమ్‌గా వందమందికిపైగా, ఫుల్‌టైమ్‌గా 30మంది దాకా ఉపాధి కల్పించగలుగుతున్నందుకు ఆనందంగానూ, గర్వంగానూ ఉంది. □

# టైమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి..




మనం స్నేహితులను కలవడానికి వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ జామ్ అయిదనుకోండి. అప్పుడు మీకు ఏమనిపి స్తుంది? అబ్బా ఈ ట్రాఫిక్‌లో ఎంతసేపూ సమయం గడవదే అనే కదా! అదే మరి స్నేహితులతో సరదాగా ముచ్చట్లాడు తుంటే ఏమనిపిస్తుంది. అప్పుడు టైమ్ అయిపోయిందా! అని కదా. సమయం ఎప్పుడూ ఒకలానే ఉంటుంది. మరిమనికి ఎందుకు అలా అనిపిస్తుందో తెలుసా! 'సమయమే డబ్బు', 'సమయాన్ని ఆదా చేయడం, ఖర్చుచేయడం' లాంటి మాటలు ప్రస్తుత జీవనశైలిలో మనం సమయానికి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా ఇవి పట్టణ వాతావరణంలో నివసించే వారికి బాగాసరిపోతాయి.

ఎందుకంటే వీళ్ల ప్రకృతి సూచనల కంటే ఇంట్లో గడియారాన్ని అనుసరించే రోజువారీ పనులు చేసుకుంటారు కాబట్టి. నిజానికి సమయంపై ఇంతలాధారపడడం, మన ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపిస్తుందని టుర్కూ యూనివర్సిటీ చేసిన పరిశోదనల్లో వెల్లడైంది. సమయం సరిపోవట్లేదు అనే భావనా ఇందులో నుంచి వచ్చిందేనట. అందుకే నగారల్లో ఉండేవారు ఎక్కువగా ప్రకృతిలో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలి. అప్పుడే మనకు 'బ్యాలెన్స్‌డ్ సెన్స్ ఆఫ్ టైమ్ వస్తుంది. సహజసిద్ధ వాతావరణంలో ఉండేవారికీ, పట్టణ వాతావరణంలో ఉండేవారికీ సమయాన్ని గడపడంలో తేడా ఉంటుందట. అంతేకాదు కొంతమందిని గతంలో జరిగిన చేదు విషయాలూ, చెడు సంఘటనలూ వర్తమానంలో పదేపదే గుర్తుకు వస్తూ వేధిస్తుంటాయి. అటువంటి వారూ ప్రకృతిలో గడపడం వల్ల వాటినుంచి బయటపడ గలుగుతారట. □

# ఇంట్లోనే పాప్‌కార్న్ !

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన



పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి. □

# ఉలవలు తింటున్నారా ?

**ఉలవలు అనగానే.. వాటిని పశువులకు దాణాగా పెడతారనీ, కొన్ని ప్రాంతాల్లో ఉలవచారు తయారు చేస్తారనీ మాత్రమే అనుకుంటాం.** కానీ, పోషకాలు పుష్కలంగా ఉండే ఈ సూపర్‌ఫుడ్‌తో చాట్‌లు, వడలు.. వంటి మరెన్నో రకాల వంటకాలనూ చేసుకోవచ్చు. ఉలవల్లో సాల్యుబుల్ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఈ గింజల్ని డైట్‌లో చేర్చుకోవడం వల్ల మలబద్ధకం, గ్యాస్‌వంటి జీర్ణ సంబంధిత సమస్యలూ ఎదురు కావు. ఆకలినీ పెంచుతాయి. అధికబరువునీ నియంత్రిస్తాయి. పైగా వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తపోటు, చక్కెర వ్యాధి అదుపులో ఉంటాయి.



- ఉలవల్ని, కొత్త బియ్యాన్ని సమానంగా తీసుకుని జావ చేసుకుని తాగితే కాల్షియం లభిస్తుంది. ఎముకలకు కండరాలకు తక్షణ శక్తి లభిస్తుంది. అలానే, వీటికి యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉండటం వల్ల గాయాలు త్వరగా మానతాయి.
- ఈ గింజల్లోని ఫెనోలిక్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్‌ని కరిగిస్తే, ఇవి యాంటీ లిథోజెనిక్‌గా పనిచేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలానే ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటివాటితో పాటు బి1,బి2, బి6, సి విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీనివల్ల మాంసాహారానికి సమానంగా ప్రొటీన్ కూడా దొరుకుతుంది. ఇక, రక్తహీనతతో, ఎముకల బలహీనతతో బాధపడే మహిళలు, చిన్నారులు రోజూ సుప్‌లా తాగితే సరి. సమస్యలు తగ్గుముఖం పడతాయి. వ్యాధినిరోధకశక్తీ మెరుగ్గా పనిచేస్తుంది. □

# ఏ ఫేస్‌వాష్ వాడుతున్నారు?

స్కిన్‌కేర్ రొటీన్‌లో మొదట గుర్తొచ్చే ఉత్పత్తి ఏది? ఫేస్‌వాష్ కదూ! అత్యంత ప్రధాన మైనది కూడా.కానీ దాన్ని ఎంచుకోవడంలోనే సమస్య. ఎవరినో గుడ్డిగా అనుసరించక.. మీకు అనువైనదేదో మీరే ఎంచుకోండిలా.. ముఖం శుభ్రం చేసుకోవడానికేగా..ఏదైతేనేం చాలామంది ఇలాగే అనుకుని అశ్రద్ధ చేస్తారు. క్రీములపై పెట్టన శ్రద్ధ దీనిపై పెట్టరు. కానీ అదే తగదు. మీది జిడ్డుచర్మం, యాక్నే కూడా ఉంటే జెల్, క్లే రకాలను ఎంచుకోండి. ఇవి నూనెల విడుదలనుతగ్గించడమే కాదు..యాక్నేకి కారణ మయ్యే బ్యాక్టీ రియానూ దూరం చేస్తాయి.



పొడి, సెన్సిటివ్ చర్మాల వాళ్లకి క్రీమ్ తరహావి నప్పుతాయి. ఫోమ్ క్లెన్సర్లు కాంబి నేషన్ చర్మం ఉన్నవారికి సరిపోతాయి. అదే మిసెల్లర్ రకాలనుకోండి.. ఏచర్మరకమైనా ఎంచుకోవచ్చు. ఇక యాక్నే, బ్లాక్, వైట్ హెడ్స్ ఇబ్బంది పెడుతోంటే సాల్సిలిక్ యాసిడ్, బెంజైల్ పెరాక్సైడ్ ఉండేలా చూసుకోవాలి. టీట్రీ ఆయిల్ రకాల్లోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలూ యాక్నేకి చెక్ పెడతాయి. చర్మం పొడిబారి ముడతలు, గీతలు వస్తోంటే హైలురోనిక్ యాసిడ్, సెరమైడ్ రకాలు కావాలి. ఇవైతే కావాల్సిన తేమను అందించి, స్కిన్ నిగనిగలాడేలా చేస్తాయి. చరనమం నునుపుగా కనిపించాలి. పిగ్మెంటేషన్ పోవాలంటే నియాసినమైడ్ చక్కని పరిష్కారం.. మీ ఫేస్‌వాష్‌లో దీనికి చోటివ్వాల్సిందే. చర్మం తీరేదైనా.. ఎంచుకున్నా క్లెన్సర్‌లో సల్ఫేట్స్, కృత్రిమ, సింథటిక్ సువాసనలు, ఆల్కహాల్, థాలేట్స్, పారాబెన్స్ వంటివి ఉండకుండా చూసుకోండి. ఇవి చర్మానికి హాని కలిగించడమే కాదు.. అప్పటికే ఉన్న సమస్యలనీ తీవ్రతరం చేయగలవు. కాబట్టి.. ఎంచుకునేప్పుడే సరిచూసుకోండి. మీకు తగినదే వాడండి. □

# భగవంతుడి దగ్గరకు..



మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాల పాటు ఆలోచనా రహిత స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగమైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు.

సాధనాలు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏమైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషిని దిగజారుస్తాయి. ఉద్వేగస్థితిలో ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగు తుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధ నుడు వైరానికి దిగడంతో కురుక్షేత్ర సంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతం లోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొల కెత్తు తుంది. అదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది. □

ఆధ్యాత్మికం

# పిల్లలకు తాజా పాలు

పిల్లల పోషణ.. పాలతో పరిపూర్ణమవు తుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తాజా పాలు దొరకడం కొంచెం కష్టమే. దాంతో చాలా మంది.. ముఖ్యంగా పట్టణాలూ, నగరాల్లోని వాళ్లు ప్యాకెట్ పాలను వాడటానికే మొగ్గు చూపుతుంటారు. అయితే వీటి ఎంపికలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనారోగ్యాలు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దీని మీద కార్నెల్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలో ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెల్లడయ్యాయి. పేపర్‌బోర్డు లేదా టెట్రా ప్యాకింగుతో తయారైన పాల డబ్బాల్లో బ్యాక్టీరియా శాతం అధికంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కారణాలను అన్వేషిస్తే.. పాలను శుద్ధిచేసిన తరవాత వాటిని డబ్బాల్లో నింపడానికి వినియోగించే మెషిన్లే ఇందుకు కారణమని తేల్చిరు. ఇందులో భాగంగా మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్లలో పాల శాంపిళ్లను తీసుకుని పరీక్షించారు. వారం తరవాత వాటిల్లోని పాలు 30 శాతం పాడైతే, రెండు వారాలకల్లా 41 శాతం పాడైనట్లు గుర్తించారు. అంతే కాదు రుచిలోనూ తేడాను గమనించారట. మరో విషయం ఏంటంటే.. పెద్ద కంటైనర్లలోని పాలకంటే చిన్న కంటైనర్లలోని పాలు త్వరగా పాడవుతున్నాయనీ చెబుతున్నారు.యంత్రాల వాడకం పెరగడం, వాటిని శుభ్రం చేయడం క్లిష్టతరంగా ఉండటమే ఈ పరిస్థితికి దారితీస్తోంది. ఈ మెషిన్లను మరింతశ్రద్ధతో శుభ్రం చేయాలనీ, అవసరమైతే వాటి డిజైన్‌లోనూ మార్పులు చేయాలని ఆయా సంస్థకు సూచిస్తున్నారు పరిశోధకులు. వినియాఎగదారులు ఈ టెట్రా ప్యాకెట్లనూ, పేపర్‌బోర్డు కంటైనర్లునూ వినియోగించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ముఖ్యంగాగర్భిణులూ, పిల్లలూ వీటిని వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలట. □

# వర్షాల్లో కురులు పదిలమిలా !

**ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయారవడం.. వర్షాకాలంలో అధిక హ్యుమిడిటీ వల్ల తలెత్తే సమస్యలివి!** ఇలాంటి వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడమంటే సవాలనే చెప్పాలి. ముఖ్యంగా కుదుళ్ల జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం.. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు ఎక్కువగా ఎదురవు తుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే హ్యుమిడిటీలోనూ కేశాల పట్టులా మెరిపించచ్చని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం..



**వానలో తడిశారా? ...** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షానినన మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జుట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటు. కానీ అలా చేయకుండా చల్లటి నీటితో ఓసారి తలస్నానంన చేసి జుట్టు ఆరబెట్టుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే సాధారణంగానే వర్షపు నీటిలో కొన్ని ఆమ్ల గుణాలుంటాయట! అసలే ఈ కాలంలో హ్యుమిడిటీ వల్ల కుదుళ్ల జిడ్డుగా మారి వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటికి ఈఆమ్ల గుణాలుతోడవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని, అందుకే వర్షంలో తడిసిన తర్వాత శుభ్రంగా తలస్నానం .చేసి జుట్టును పొడిగా ఆరబెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా వర్షంలో తడిసినా జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.



**స్టైలింగా..?ఇ వద్దే వద్దు....** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలావాటే! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యందెబ్బతినడం ఖాయం. అసలే హ్యుమిడిలీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్ స్టైల్స్ ప్రయతిననంచడం, హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడడంకంటే.. చక్కగా పైకి ముడే సుకోవడం/బన్ వేసుకోవడం లేదంటే నీట్‌గా జడ వేసు కోవడం మంచిది.

**నూనె పెట్టుకోవద్దు !.....** జుట్టు, కుదుళ్ల ఆరోగ్యంగా ఉండానికి తరచే నూనె పెట్టుకోమని సూచిసుంటారు., నిపుణులు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యుమిడిటీ కూడా తోడవడంతో జుట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకడి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడవచ్చు. తద్వారా జిట్టుజిడుడ్డగా మారకుండా జాగ్రత్తపడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వర్షానిరాత్రి పడుకునే ముందు కుదుళ్ళుజిట్టుకు నూనె పట్టించి.. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.



**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే !..** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వకోవడం, ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటాయి నిజనాకి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుఎకుంటే ఫలితం ఉంటుందంట! అంతేకాదు.. ఈ కాలలలో జుట్టు, కుదుళ్లలో ఉన్న తేమ, జిడ్డును తొలిగించి జుట్టును మృదువుగా మార్చడంలోనూ ఇది సమాయపడుతుంది. □

# బంగ్లా తొలి టెస్టుకు భారత్ జట్టు ఖరారు



## రోహిత్ కెప్టెన్సీలో 16 మందిని ప్రకటించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్ కోసం భారత్ టీమ్ ఖరారైంది. భారత్ వేదికగా ఈ నెల 19న తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టులు, మూడు టీ20 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి రోహిత్ శర్మ కెప్టెన్సీలో 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇక రోడ్డు ప్రమాదం తర్వాత చాలా కాలం క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఈ సిరీస్‌తో దాదాపు 20 నెలల అనంతరం టీమిండియా టెస్టు టీమ్‌లో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఇండియా-ఎ జట్టుపై రెండో ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైన సమయంలో హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. 47 బంతుల్లోనే 61 పరుగులతో సత్తా చాటాడు. అందులో 9 ఫోర్లు, 2 సిక్స్‌లుఉన్నాయి. పంత్‌తో పాటు, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా ఈ జట్టులో చోటు దక్కింది. ఇక దులీప్ ట్రోఫీ-2024 తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన పేసర్ యశ్ దయాల్ తొలి సారి టీమ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఈ టోర్నీలో తన ప్రదర్శనలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించిన దయాల్ ఈ సిరీస్‌తోనే టెస్టు క్యాప్ అందుకునే ఛాన్స్ ఉంది. మరోవైపు ఆకాశ్ దీప్ కూడా జట్టులో తన స్థానం నిలిపుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఆకాశ్ తొలి మ్యాచ్‌లోనే వరుస ఇన్నింగ్స్‌ల్లో (4/60, 5/56) అదిరే ప్రదర్శన చేశాడు. కాగా బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్ ప్రకారం తొలి టెస్టు చెన్నైలో ఈ నెల 19 నుండి 23 వరకూ, రెండో టెస్టు కాన్పూర్‌లో 27 నుండి అక్టోబరు 1వ తేదీవ వరకూ జరగనుంది. ఇక తొలి టీ20 అక్టోబరు 6న గ్వాలియర్‌లోను, రెండో టీ 20 అక్టోబరు 9న ఢిల్లీలోనూ, మూడో టీ20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది.

భారత్ జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ ( వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రిత్ బుమ్రా, యశ్ దయాల్.



## ఇంగ్లండ్‌కు షాకిచ్చిన శ్రీలంక

### 8 వికెట్ల తేడాతో ఘన విజయం

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఆతిధ్య ఇంగ్లండ్‌కు పర్యాటక శ్రీలంక ఊహించని షాకిచ్చింది. కెన్నింగ్‌స్టన్ ఓవల్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2 తేడాతో ముగించింది. ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ గెలిచింది. 219 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక పథుమ్ నిసాంక సూపర్ సెంచరీతో 127 పరుగులు, 13 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగడంతో అద్భుత విజయం సాధించింది. నిసాంక 32 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా నిలిచిన ఏజెంలో మాథ్యూస్‌తో కలిసి శ్రీలంకు విజయతీరాలకు చేర్చాడు. లంక ఇన్నింగ్స్‌లో దిముల్ కరుణరత్నే 8 పరుగులు, కుసాల్ మెండీస్ 39 పరుగులకు ఔటయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, అట్కిన్సన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేసింది. ఓలీ పోప్ భారీ శతకంతో 154 పరుగులు చేసి కదం తొక్కాడు. బెన్ డకెట్ 86 పరుగులు చేసి సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. నిసాంక 64 పరుగులు, ధనంజయ డిసిల్వ 69 పరుగులు, కమిందు మెండీస్ 64 పరులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. ఆ తర్వాత లంక బౌలర్లు చెలరేగిపోవడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే కుప్పకూలింది. లహీరు కుమార 4 వికెట్లు, విశ్వ పెర్నాండో 3 వికెట్లు, అశిత ఫెర్నాండో 2 వికెట్లు, మిలన్ రత్నాయకే ఒక వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ జెమీ స్మిత్ 67 పరుగులతో ఒక్కడే అర్ధ సెంచరీ చేశాడు. 219 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది.

## ఒక్క బంతి పడకుండానే ముగిసిన మ్యాచ్

### వర్షంతో అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ క్లోజ్

**న్యూఢిల్లీ:** అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ మొదటి రోజే ఆటంకం కలిగింది. భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ వర్షం ప్రభావం కారణంగా ఒక్క బంతి కూడా పడకుముందే ఆట ముగిసిపోయింది. ఫలితంగా మ్యాచ్‌ను ఘనంగా ఆరంభించాలనుకున్న ఇరు జట్లుకు చేదు అనుభవమే మిగిలింది. కాగా తమ దేశంలో మ్యాచ్‌కు అనుకూల పరిస్థితులు లేని నేపథ్యంలో భారత్ వేదికగా కివీస్‌తో పోటీకి అన్ని రకాలుగా అఫ్ఘాన్ సిద్ధమైంది. భారత్‌లోని గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సోమవారం ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే గత రెండు వారాలుగా నోయిడాలో భారీ వర్షాలు కురుసున్నాయి. దీంతో అవుట్‌ఫీల్డ్ మొత్తం పూర్తిగా తడిచిపోయింది. సోమవారం కాస్త ఎండగానే ఉన్నా అవుట్ ఫీల్డ్ మాత్రం పూర్తిగా ఆరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ నిర్వహిస్తే ఫీల్డింగ్ సమయంలో ఆటగాళ్ల జారిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా తొలి రోజు ఆట రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మంగళవారం నుండి నాలుగు రోజుల పాటు మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అనూహ్య పరిస్థితుల్లో తొలి రోజు ఆట రద్దైన కారణంగా మిగిలిన నాలుగు రోజులు అరగంట ఎక్కువ సేపు ఆటను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో..

# హాకీ ఇండియా రెండో గ్రాండ్ విక్టరీ



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో పురుషుల హాకీ ఇండియా వరుసగా రెండో విజయం నమోదు చేసింది. సోమవారం జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 5-1తో గ్రాండ్ విక్టరీ కొట్టింది. అభిషేక్ 2వ నిముషంలోను, సంజయ్ 17వ నిముషంలో, ఉత్తమ్ సింగ్ 54వ నిముషంలో, సుఖ్‌జిత్ 60వ నిముషంలో గోల్స్ సాధించారు. జపాన్ నుండి కజుమస 41వ నిముషంలో ఒక్కడే ఒక గోల్ చేశాడు. మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్ భారీ విజయం ఓదు చేసింది. మ్యాచ్‌లో భారత్ తొలి నిముషంలోనే గోల్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి తెచ్చింది. సుఖ్‌జీత్ 1వ నిముషంలో ఫస్ట్ గోల్ సాధించాడు. తర్వాత రెండో నిముషంలో అభిషేక్ మరో గోల్ చేసి భారత్‌ను 2-0తో ముందంజలో ఉంచాడు. దీంతో జపాన్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఇక 17వ నిముషం వద్ద పెనాల్టీ కార్నర్‌లో సంజయ్ మరో గోల్ కొట్టడం వల్ల భారత్ ఫస్ట్ హాఫ్‌లో 3-0తో లీడ్‌లోకి వెళ్లింది. ఇక సెకండ్ హాఫ్‌లోనూ అదే ఊపుతో భారత్ మరో రెండు గోల్స్ సాధించి జపాన్‌ను చిత్తుగా ఓడించింది. ఇదే టోర్నమెంట్‌లో భారత్ ఆదివారం చైనాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 3-0 తేడాతో భారత్ విజయం సాధించింది. కాగా ఈ నెల 11వ తేదీన మలేషియాతో భారత్ ఢీ తలపడనుంది. ఈ మ్యాచ్‌తో రాబిన్ రౌండ్ ముగుస్తుంది. మొత్తం ఆరు జట్లలో టాప్-4లో ఉన్న టీమ్స్ సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. టోర్నీలో భాగంగా ఈ నెల 16వ తేదీన సెమీస్, 17వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ టోర్నీలో భాగంగా హై ఓల్టేజీ మ్యాచ్ ఈ నెల 14వ తేదీన భారత్‌కు, పాకిస్థాన్‌కు మధ్య జరగనుంది.

## యుఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా సిన్నర్



**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేతగా ప్రపంచ నంబర్ వన్, ఇటలీ టెన్నిస్ స్టార్ జానిక్ సిన్నర్ నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో జరిగిన ఫైనల్ పోరులో అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్‌పై 6-3, 6-4, 7-5 తేడాతో సిన్నర్ విజయం సాధించాడు. దాదాదాపు రెండు గంటల పాటు సాగిన తుది పోరులో ప్రత్యర్థిని సిన్నర్ చిత్తు చేశాడు. మూడు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఈ ఇటాలియన్ స్టార్ తొలి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 23 ఏళ్ల సిన్నర్‌కు ఈ ఏడాదిలో ఇది రెండవ గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోగా, తాజాగా ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌ను కూడా సిన్నర్ సొంతం చేసుకున్నాడు. అదే విధంగా యూఎస్ ఓపెన్ ట్రోఫీని సొంతం చేసుకున్న మొట్టమొదటి ఇటాలియన్‌గా సిన్నర్ చరిత్రకెక్కాడు. ఇప్పటి వరకూ ఏ ఇటలీ టెన్నిస్ క్రీడాకారుడు కూడా యూఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలువ లేదు. ఇక ఈ ట్రోఫీని టెన్నిస్ దిగ్గజం ఆండ్రీ అగస్సీ చేతుల మీదుగా సిన్నర్ అందుకున్నాడు.

# బంగ్లాదేశ్‌కు అదానీ గ్రూప్ వార్నింగ్




**ముంబై, సెప్టెంబర్ 9:** రాజకీయ అనిశ్చితితో సతమతమవుతోన్న పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది. ఇంధన కొరతను తీర్చుకునే క్రమంలో అప్పుల భారం తాత్కాలిక ప్రభుత్వం నెత్తిన నిప్పుల కుంపటిగా మారింది. భారత్‌కు చెందిన అదానీ గ్రూప్‌నకు ఆ దేశం దాదాపు 500 మిలియన్ డాలర్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీనిపై తాజాగా ఆ సంస్థ బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఝూర్ఖండ్‌లో అదానీ పవర్‌కు చెందిన గొడ్డా ప్లాంట్ నుంచి మొత్తం విద్యుత్ ఉత్పత్తిని బంగ్లాదేశ్‌కు సరఫరా చేసేందుకు ఒప్పందం జరిగింది. 2017లో అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో అదానీ గ్రూప్ 25యేళ్లకు అగ్రిమెంట్ చేసుకుంది. ఈ ఒప్పందం కింద ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే 1496 మెగావాట్ల విద్యుత్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నారు. బంగ్లాదేశ్ విద్యుత్ డిమాండ్‌లో ఇది 10శాతానికి సమానం. 2023 జూన్‌లో ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలవగా, అప్పటి నుంచి బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నాయి. ఖర్చులు, ఇతరత్రా కారణాలతో ఈ చెల్లింపులను బంగ్లాదేశ్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఈ బకాయిలు ఇప్పుడు దాదాపు 500 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో అదానీగ్రూప్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగించ లేమని పేర్కొంది. అయితే ప్రస్తుతానికి సరఫరాను నిలిపి వేయడం లేదని స్పష్టం చేసింది. తాజా రాజకీయ పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థ కుదేలైంది. దీంతో ప్రపంచ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల నుంచి యూనస్ ప్రభుత్వం సాయం కోరుతోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నాయి. ఐసిఐసిఐ, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల సూచీలకు దన్నుగా నిలిచాయి. మరోవైపు అమెరికాలో ఆగస్టు నెలకు సంబంధించి జాబ్ డేటా నిరుత్సాహంగా ఉండడం, చైనా వృద్ధిపై ఆందోళనలు ఆసియా మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,973.75 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపటి వరకు నష్టాల్లో కొనసాగింది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,895.05-81,653.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచి, చివరికి 375.61 పాయింట్ల లాభంతో 81,559.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.25 పాయిం ట్ల లాభంతో 24,936.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.95గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.74 డాలర్ల వద్ద కొనసాగింది.




# సెబీకి ఏథర్ ఎనర్జీ దరఖాస్తు..



**ముంబై, సెప్టెంబరు 9:** దేశీయంగా మరో ఎలక్ట్రిక్ వాహన సంస్థ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. హీరో మోటోకార్ప్ మద్దతు కలిగిన ఎలక్ట్రిక్ టూవీలర్ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపిఒకు సిద్ధమైంది. ఈ మేరకు సెబీకి ఐపిఒ పత్రాలను సోమవారం సమర్పించింది. ఐపిఒలో భాగంగా రూ.3,100 కోట్ల విలువైన తాజా షేర్లతో పాటు ప్రమోటర్లు 2.2 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా ప్రమోటర్లయిన తరుణ్ సంజయ్ మెహతా, స్వప్నిల్ బబన్‌లాల్ జైన్ 10 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ప్రమోటర్లతో పాటు కలాడియం ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ 2, 2 స్టేట్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఐటిఎం ఇంక్యుబేషన్ సెల్ అండ్ ఐఐటిఎంఎస్ రూరల్ టెక్నాలజీ అండ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సంస్థలూ వాటాలను విక్రయిస్తున్నాయి. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు వచ్చిన కొన్ని రోజులకే ఏథర్ కూడా ఐపిఒకు సిద్ధమవ్వడం విశేషం. ఇటీవల ఆ సంస్థ రూ.6415 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించిన విషయం విదితమే. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయాలకు, మహారాష్ట్రలో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు, ఆర్అండ్‌డికి వెచ్చించనున్నారు. యాక్సిస్‌కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.


# హుండాయ్ అల్కాజార్ నయా అవతార్..

**ముంబై, సెప్టెంబర్ 9:** కొత్త ఫీచర్లతో సరికొత్తగా అప్‌డేట్ చేసిన 7-సీటర్ ఎస్‌యువి హ్యుండాయ్ అల్కాజార్ నయా అవతార్‌ను హ్యుండాయ్ ఇండియా విడుదల చేసింది. 2024 హ్యుండాయ్ అల్కాజార్ ఫేస్‌లిఫ్ట్ పెట్రోల్ వేరియంట్‌ను రూ.14.99లక్షలు, డీజిల్ వేరియంట్‌ను రూ.15.99 లక్షల ప్రత్యేక ప్రారంభ ధరతో లాంచ్‌చేసింది. హ్యుండాయ్ అల్కాజార్ అమ్మకాలు గత కొనిన నెలలుగా నిస్తేజంగా ఉన్నాయి. ఇప్పుడొచ్చిన అప్‌డేట్‌తోనైనా ఈ ఎస్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి700, ఎంజీ హెక్టర్, సిట్రోయెన్ సి3 ఎయిర్‌క్రాస్, కియా కారెన్స్ వంటివి దీనికి పోటీగా ఉన్నాయి. 2024 హ్యుండాయ్ అల్కాజార్ లుక్స్‌పరంగా క్రెటాను సాగదీసినట్లుగా ఉంటుంది. హెచ్-ఆకారంలో కనెక్ట్ చేసిన ఎల్ఇడి డిఆర్ఎల్‌లు, పెద్ద రేడియేటర్ గ్రిల్, విశాలమైన స్కఫ్ ప్లేట్‌తో బచ్-లుకింగ్ ఫ్రంట్ ఫేస్‌తో కూడిన బోల్డ్-లుకింగ్ డిజైన్ థీమ్ ఇందులో ఇచ్చారు. ఇక వాహనం ఇరువైపులా చేసిన పెద్ద మార్పులు ఏంటంటే, కొత్త 18 అంగుళాల డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్, పెద్ద రియల్ క్వార్టర్ విండోస్, బ్లాక్-పెయింటెడ్ క్లాడింగ్, బ్రిడ్జ్-టైప్ రూఫ్ రెయిల్స్. అల్కాజర్ రియర్ ఫేస్ కూడా కొత్త స్పాయిలర్, రీవర్క్ చేసిన బంపర్, స్కిడ్ ప్లేట్ కోసం కొత్త డిజైన్‌తో భారీగా సర్దుబాట్లు చేశారు. సీక్వెన్షియల్ టర్న్ ఇండికేటర్‌లతో కనెక్ట్ చేసిన ఎల్ఇడి టెయిల్‌ల్యాంప్‌లను కూడా దీనికి ఇచ్చారు. కొలతల విషయానికి వస్తే, అల్కాజర్ అవుట్‌గోయింగ్ మోడల్‌తో పోలిస్తే 2024 అల్కాజర్ 60 మిమిపొడవు, 10 మిమి వెడల్పు, 35 మిమీపొడవు అధికంగా ఉంటాయి. 2,760 ఎంఎం వీల్‌బేస్‌లో మాత్రం ఎటువంటి మార్పులేదు.



# గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబర్ 9:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ షేర్లు అస్థిర మార్కెట్లలో కూడా 41.78 శాతం ప్రీమియం ధర రూ.750 వద్ద బిఎస్ఇలో బలమైన ప్రవేశాన్ని నమోదు చేశాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో స్టాక్ 36.31శాతం ప్రీమియంతో రూ.721.10 రేటు వద్ద లిస్ట్ అయ్యాయి. వాస్తవానికి మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.529 ధరకు విక్రయించిన విషయం విదితమే. అయితే ఐపిఒ మార్కెట్లు ఊహించిన విధంగానే గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లలో కంపెనీ షేర్లు రూ.2456250 ప్రీమియం పలికాయి. అంటే దాదాపు 50 శాతం లిస్టింగ్ గెయిన్స్ ఊహించబడింది. కంపెనీ తన ఇష్యూను రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 4 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.503-529 వద్ద ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 28 షేర్లుగా ప్రకటించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి మొత్తం రూ.169.93 కోట్లను విజయవంతంగా సేకరించింది. ఇందులో రూ.135.34 కోట్ల వరకు తాజా ఆఫర్ ఉండగా, మిగిలిన మొత్తాన్ని 6,16,000 ఈక్విటీ షేర్లను కంపెనీ ఆఫర్ ఫర్‌సేల్ రూపంలో ఉంచింది.




# వాణిజ్యం

## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు భారీ స్పందన

**ముంబై, సెప్టెంబర్ 9:** బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మెగా ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభిస్తోంది. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ ఐపిఒకు భారీ డిమాండ్ కొనసాగింది. ఐపిఒ ప్రారంభమైన నాలుగు గంటల్లోనే సబ్‌స్క్రిప్షన్ దాదాపు పూర్తయింది. రూ.6,560 కోట్లను మార్కెట్ నుంచి సమీకరించాలనే లక్ష్యంతో ఈ ఐపిఒ ప్రారంభమైంది. మధ్యాహ్నం ఎన్ఐఐ కోటా దాదాపు 1.95 రెట్లు ఓవర్‌సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ కోటా కూడా దాదాపు 85శాతం సబ్‌స్క్రైబ్ అయింది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒలో 68 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా ఇప్పటికీ దాదాపు 59 కోట్లకుపైగా బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఒక్కో షేరు ధరను రూ.66-70 శ్రేణి మధ్యలో కంపెనీ నిర్ణయించింది. ఈ ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్లు కనీసం 214 షేర్లతో కూడా ఒక లాట్‌కు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ సెప్టెంబర్ 11వ తేదీన ముగియబోతోంది. 12వ తేదీన ఇన్వెస్టర్లకు షేర్లను అలాట్ చేస్తారు. 13వ తేదీన డీమాట్ అకౌంట్‌లోకి షేర్లు ట్రాన్స్‌ఫర్ అవుతాయి. 16వ తేదీన స్టాక్ మార్కెట్లలో షేర్లు లిస్టింగ్ జరుగుతుంది. తాజాఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేశారు. అలాగే మాతృసంస్థ అయిన బజాజ్ ఫైనాన్స్ రూ.3వేల కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తోంది. కాగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1731 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.